Regd. No. H/NB 18

సంపుటి 52. సంచిక 18. విడిప్రతి 60 పైసలు 1-5-1981



జమీన్ రైతు



'జమీన్ రైతు' పసిడి పండుగ

మరపురాని మధురానుభూతి

యాభై సంవత్సరాల ఫలప్రద మైన సేవ- 'జమీ్ందారైతు'



స్వర్ణోత్సవసభ ముగిసినతర్వాత ఆవరణలోకి వచ్చిన మంత్రి కొండయ్యచౌదరి, ఆర్థిక మంత్రి వల్లభనేని వెంకట్రామయ్య, ఎడిటర్ శ్రీరామమూర్తి, ఆదర్శ రచయిత, చుండి జగన్నాథం, బొమ్మా శేషారెడ్డి, పాదిలేటి వెంకటస్వామిరెడ్డి, గ్రిద్దలూరు సుందరరామయ్య, ఉన్న సంపాదకుడు డోలేంద్రప్రసాద్.

'జమీ్ందారైతు' స్వర్ణోత్సవాలను ఘనంగా ఆహ్వానించినందుకు దన్యవాదాలు. స్వర్ణోత్సవాలను గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం ప్రారంభించడం హర్షదాయకం.

యాభై సంవత్సరాల పరంపరలోని సేవకు మారుపేరు "జమీ్ందారైతు". స్వతంత్ర భారతం, పత్రికా స్వాతంత్ర్యాల వార్తా పత్రికలకు, 'జమీ్ందారైతు' తెలుగు ప్రజల అభిమాన పాత్రం కాగలిగింది. మీకు, మీ సహోద్యోగులకు యీ సంతోష సమయాన నా అభినందనలు.

—టి. అంజయ్య,
ముఖ్యమంత్రి.

అద్వితీయమైన సేవ

'జమీ్ందారైతు' స్వర్ణోత్సవం తెలుగు పత్రికారంగంలో ఒక ప్రధాన మైలురాయి. 'జమీ్ందారైతు' యాభయ్యేళ్ళుగా రైతాంగానికి అద్వితీయంగా సేవచేసింది. ఈ పత్రిక యింకా ఎన్నో వసంతాలు, దీనికంటే పత్రికలు యింకా ఎన్నో వత్సరాలు వ్యవసాయాభివృద్ధికి కృషి కొనసాగించగలదని; స్థాపకులు శ్రీ వెల్లూరు వెంకట్రామానాయుడు గారి ఆశయాలు పరిపూర్ణంగా నెరవేరుతాయని ఆశిస్తున్నాను.

— పులి వెంకటరెడ్డి
కేంద్రమంత్రి.

శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో జమీ్ందారైతు ప్రముఖ పత్రిక అని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. ఈ యాభయ్యేళ్ళ సుదీర్ఘకాలంలో రాజకీయంగానే గాక, ప్రజాజీవితంలోనూ జమీ్ందారైతు పత్రిరాం అవరిమితం. ఈ స్వర్ణోత్సవ సందర్భంలో నా అభినందనలు.

—డాక్టర్ ఎం. చెన్నారెడ్డి
మాజీ ముఖ్యమంత్రి

'కృష్ణాపత్రిక' తర్వాతే...

శ్రీ రామానాయుడుగారు కృష్ణాపత్రిక తర్వాత జమీ్ందారీ వ్యతిరేక ఉద్యమం ప్రారంభించి, విజయంగా వదుపుటయే కాక, ఆనాటి యువకులలో, రాజకీయ ఉత్సాహం కలుగచేసినారు. ఆంధ్ర దేశంలో, కృష్ణాపత్రిక తరువాత చెప్పుకోతగిన పత్రిక "జమీ్ందారైతు"అని చెప్పకతప్పదు.

రామానాయుడుగారు ప్రారంభించి, పోషించి, పెద్దచేసినదానిని, మీరు యీనాటివరకు ఆ వరవడిలో, యెన్నో కష్టనష్టాలు యెదుర్కొని, ఈ పత్రికను వదుపుచున్నందుకు, మిమ్మలను హృదయపూర్వకంగా అభినందిస్తూ యున్నాను.

—జలగం వెంగళరావు
మాజీ ముఖ్యమంత్రి

రైతుసేవలో ముందడుగు

యాభై సంవత్సరాలు పూర్తిచేసుకున్న 'జమీ్ందారైతు' ను అభినందించడం నాకు కల్గిన గౌరవంగా భావిస్తున్నాను రైతులకు సేవచేయడంలో 'జమీ్ందారైతు' మరింత దృఢచిత్తంతో ముకరరుగు వేయు గలదని ఆశిస్తున్నాను

—ది రాజగోపాలరావు,
పార్లమెంటు సభ్యుడు.

—కొరవ 14 వ పేజీలో

ఈ బంగారు పండుగ సింగారాలకు ఏ తెలుగు ఎద పులకించదు!

నెల్లూరు మండలంలో నడుస్తూన్న చరిత్రకు సాటికార వ్యాఖ్యాతగా జమీ్ందారైతు స్థానం మచ్చనిద్దం.

జమీందారీ వ్యతిరేక పోరాటంలో, జాతీయోద్యమంలో సింహనాదంచేసిన పత్రిక యింతకాలం తన ప్రత్యేకతనిని నిలుపుకొని బంగారు పండుగ సింగారాలకు ముస్తాబవుతున్న దంటే ఏ తెలుగు ఎద పులకించదు.

పుత్తిరీక్యా.

ప్రవృత్తిరీత్యా తెలుగు పత్రికల్లో మన మాండలికాల అందాలకు కరవైకనుమరుగైపోతున్నస్థితిలో జమీ్ందారైతులాంటి పత్రికలు చదివితే కలిగే అనుభూతి అక్షరమైనదీ; అక్షయమైనదీ; అందుకే అనిర్వచనీయమైనదీనూ, మొలగొలకుల సిద్ధాన్నం గుదాకింపు, నెల్లూరి నుడికారపు వంపునొంపు విరుపుల మురిపాలు- అందుకే పాఠకులకు వారపత్రికే అయినా తెలుగులిందరి అభిమానాలకంతగా పాత్రమైంది. దినపత్రికలన్నీ జిల్లా ఎడిషన్ల ప్రమోగాలకు తలవంచిన ఈ యుగంలో జిల్లాకొక జమీ్ందారైతులాంటి పత్రికవుంటే సమగ్రాంధ్రస్వరూపం మరింత స్పుటంగా వ్యక్తం కావచ్చు. ఇది విషయాంతరమే అయినా జమీ్ందారైతు స్వర్ణోత్సవాల సందర్భంగా అందరి దృష్టి ఆపేక్షించే అంశం.

Newspapers were started by men in the early period because they had something to tell; they are being run by men today because they have everything to sell- అని ఒక అమెరికన్ సంపాదకుడు వాపోయాట్ట. ఈ వ్యాపారసూత్ర బంధనాల్లో చిక్కుకోకుండా తన అభిప్రాయాలతోబాటు యితరుల అభిప్రాయాలను సహృదయతతో అవగతం చేసుకొనే మీ సంస్కారం పై ఆంధ్రలోకాల్లో సమైక్యభావానికి కట్టుబడ్డ మీకు బాగా తెలుసు. అట్టి మీ పత్రిక స్వర్ణోత్సవాది అతి వైభవంగా జరగాలని మన సారా కాంక్షించే

—సి. రామచారి
సంపాదకుడు 'విశాలాంధ్ర'

జోహార్లు

చిల్లరమల్లర జమీందారీలను అంత మొందించడంలో "జమీ్ందారైతు" గొప్ప పాత్రను నిర్వహించింది.. ముఖ్యంగా మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు దానికి అదే సాటి. ఈవిషయంలో దాని కృషికి, అది సాధించిన విజయానికి మరొకసారి నాతోహార్దులు అర్పిస్తున్నాను.

అయితే ఇవ్వుడు మన మొత్తం దేశమే ఒక జమీందారీగా మారిపోగల ప్రమాదం స్పష్టంగా కానవస్తున్నది. ఈ ప్రమాద నివారణకు "జమీ్ందారైతు" ప్రత్యేకించి కృషి చేయగలదనే ఆశిస్తున్నాను. ఈ కొత్త కృషిలో "జమీ్ందారైతు" ఏమేరకు విజయాన్ని సాధించగలందో అమేరకే నా ప్రియమిత్రులు వెంకట్రామానాయుడుగారి జీవితాశయాలు ఫలించగలవు, అమేరకే "జమీ్ందారైతు" చరితార్థత పొందగలదు.

—నార్ల వెంకటేశ్వరరావు

అసాధారణ విజయం

జమీ్ందారైతు వారపత్రిక అర్ధశతాబ్ది పాటు పమాజానికి అవిరళ సేవలనేసింది. ఇది సాధారణ విజయంకాదు. ఈ భుర సమయంలో జమీ్ందారైతుకు నా హార్దిక శుభాకాంక్షలు.

—రామోజీరావు,
సంపాదకుడు, ఈనాడు.


మరొకటిలేదు!

జమీ్ందారైతు పత్రిక నావంటి వారెందరినో బర్మలింబండికి ఈడ్చుకవచ్చింది. అందువల్లనే ఇది నా హృదయానికి చాలదగ్గరైనది. ఆదీగాక, జమీ్ందారైతువంటి వత్రిక మొత్తం తెలుగుదేశంలో మరొకటి లేదు. ఈపద్ధతిలో ఇంత కట్టుదిట్టంగా నిరంతరాయంగా నడస్తున్న వారపత్రిక మరొకటి లేదు.

—బి. ఎస్. ఆర్. కృష్ణ
యునైటెడ్ స్టేట్స్ ఇన్ఫర్మేషన్ సర్వీస్.

—కొరవ 14వ పేజీలో

సందేశాలు



శ్రీ మల్లికార్జునస్వామి-కామాక్షితాయి దేవస్థానము

జన్నవాడ - నెల్లూరుజిల్లా

టెండరు నోటీసు

ఈ దిగువ తెలియపరచిన వనికిగాను శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి సీలువేయబడిన టెండర్లు 20-5-1981 తేదీన మధ్యాహ్నం ఒంటిగంటవరకు స్వీకరించబడును. మరియు అదేరోజు సాయంకాలము 4.30 గంటలకు శ్రీ అసిస్టెంటు కమీషనర్ యెండోమెంట్సు (నెల్లూరు) వారిచే వారి కార్యాలయములో హాజరైన టెండరుదార్ల సమక్షమున పరరు టెండర్లు తెరువబడును. ఇందు వనికి యెదురుగా చూపబడిన ధరావత్తు మొత్తమును సై దేవస్థానము కార్యాలయములో చెల్లించి పొందిన రశీదును తమ టెండరు షెడ్యూల్సునకు జతపరచవలెను. టెండరు షెడ్యూల్సు 10-6-1981 మొ॥ 19-6-1981 తేది వరకు సై దేవస్థానం కార్యాలయంలో విక్రయించబడును. మిగతా వివరాలు-దేవస్థానం కార్యాలయము పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	వని వివరము	టిఫ్లాయింపుగా పనిచేయుటకు కట్టవలసిన విలువ	కట్టవలసిన ధరావత్తు మొత్తం	టెండరు షెడ్యూలు ఖరీదు
1.	అన్నవాడలో మేపకూరువారి సత్రం పునర్నిర్మించుట.	రూ. 3,20,000/-	రూ. 8000/-	రూ. 10/-

కార్యనిర్వహణాధికారి
శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం అన్నవాడ



స్వర్ణోత్సవ వేదికమీద గవర్నర్ కె. సి. అబ్రహాం, కలెక్టరు మన్నెరత్నం, శ్రీరామమూర్తి, మంత్రి జనార్దనరెడ్డి, మంత్రిసముడు పెళ్లకూరు రామచంద్రారెడ్డి, మంత్రి గోగినేని నాగేశ్వరరావు

ఉన్నత విలువలకు ప్రతీక 'జమీన్‌రైతు'

["జమీన్‌రైతు" స్వర్ణోత్సవాన్ని ప్రారంభిస్తూ గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం చేసిన ఆంగ్ల ప్రసంగానికి తెలుగుసేత.]

"జమీన్‌రైతు" చరిత్రలో ఇదొక చిర స్మరణీయమైన రోజు. పైగా, మన జాతి మహోజ్వల చరిత్రలో అత్యంత ప్రాముఖ్యమైన గత అర్థశతాబ్ది కాలంలో, ఈపత్రిక పుట్టుక, పెరుగుదలలను గ్గా చూచిన పాఠకులకిదొక పర్వదినమే! జరుపుకొంటున్న ఈ శుభసమయంలో, మీ అందరి ఆనందాన్ని, ఘనవిజయాలు విలువలు సాధించిన సంస్కృతిని, నేను కూడా పంచుకుంటున్నాను. ఈ పత్రిక సంస్థాపకులైన స్వర్గీయ నెల్లూరు వెంకట్రామానాయుడుగారి స్మృతికి శ్రద్ధాంజలి

గవర్నరు ఆశీస్సులు

సమర్పిస్తూ, 'జమీన్‌రైతు' యాజమాన్యానికి, సంపాదకవర్గానికి, పాఠకులందరికీ నా శుభాకాంక్షలు అందజేస్తున్నాను.

వార్తనే చరిత్రగా ఎవరైనా నిర్వచించే పక్షంలో, క్రమపద్ధతిలో, శ్రద్ధాసక్తులతో, సరిగ్గా అందచేసే వార్తలకు ప్రత్యేక ప్రాముఖ్యం వుంది. అందుకోసం దశాబ్దాలుగా నిరంతరకృషి సాగిస్తూ, పాఠకులకు అనేక విషయాలు అందించడంలో ప్రముఖ వారపత్రిక 'జమీన్‌రైతు' చేస్తున్న సేవ నిస్సందేహంగా చరిత్రాత్మకమైంది

తెలుగుభాషలో నాకు ప్రవేశం లేకపోయినా, ఈ వారపత్రిక స్వర్ణోత్సవం

గతాన్ని పరికిస్తే, పత్రికావ్యాసంగంలో నెల్లూరుకొక విశిష్టస్థానం ఉందని స్పష్టమవుతుంది; ఎందరో ప్రముఖ పాత్రికేయులకు పుట్టినిల్లు ఈ నెల్లూరు. ఈ ప్రాంతంలో మొట్టమొదటి పత్రిక 1886లో వెలువడింది. జాతీయోద్యమానికి పూర్వమే ఇక్కడ ఎన్నో చిన్నపత్రికలు వెలిశాయి; వాటిలో కొన్ని దీర్ఘకాలం వర్ధిల్లి, పరిమళించి, రాలిపోయాయి. ఐతే 'జమీన్‌రైతు' గతానికి వర్తమానానికి వారధిగా నిలవగలిగిందంటే, అందుకు కారణం అది నిరంతరాయంగా ప్రచురింపబడటమే. చిన్నపత్రికల చరిత్రలో ఇది అపూర్వం. పైపెచ్చు కొన్నివిలువలకు పోరాడుతున్నపత్రిక 'జమీన్‌రైతు'. ఒక వార్తాపత్రిక కీర్తిప్రతిష్ఠలు దాని నిజాయితీ, ప్రయోజనశీలంమీద ఆధారపడి వుంటాయి. ఈ మౌలిక సూత్రాన్ని, దానితోపాటు ఒక్క శతాబ్దికాలంలో పత్రికారంగంలో నెల్లూరు స్థాపించినగొప్ప సంప్రదాయాలను దృష్టిలో వుంచుకుని, ఈనాడు 'జమీన్‌రైతు' పత్రికా వ్యాసంగంలో కొన్ని ఉన్నత విలువలకు ప్రతీక కావడమేకాక, స్థానికుల దూరదృష్టిని, ప్రజల ఆశలను ప్రతిఫలిస్తూ కొనసాగుతూంది. దీనికంతటికీ కారణం, ఈపత్రికా నిర్వాహకులలోని కార్యదీక్ష. వీటన్నిటి సమ్మేళనమే ఈనాటి ఈ స్వర్ణోత్సవం.

'జమీన్‌రైతు' ప్రభావం ప్రజలమీద ఎంత శక్తివంతంగా వుందో నేను వివరంగా వ్యాఖ్యానించ నవసరంలేదుగాని, స్థానిక అభిప్రాయాలు, ఆశయాలకు ప్రతిరూపంగా, ప్రజాభిప్రాయాన్ని నిర్భయంగా నిర్మొహమాటంగా, నిష్పాక్షికంగా ప్రతిధ్వనించి, దేశ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖపాత్ర నిర్వహించిందన్న వాస్తవాన్ని మాత్రం ప్రశంసించి తీరాలి. యావజ్జాతిలోనూ దేశభక్తి పరవళ్లు తొక్కుతున్న సమయంలో 'జమీన్‌రైతు' జన్మించింది. దేశ స్వాతంత్ర్య సమరం తారాస్థాయినందుకున్న ఆ తరుణంలో, దాస్యంలో మగ్గుతున్న సమాజానికి సత్యం ఒక పవిత్రాయుధం. ఈ వారపత్రిక విజయానికి కారణం అట్టి సత్యసాధనకు గట్టి పునాదులు కలిగివుండడమే. కేవలం ఆనుష్ఠానికంగా వెలువడడం, చిరకాలంగా వర్ధిల్లుతూండడమే ఈ పత్రిక సాధించిన ఆశయం, ఘనవిజయం కాజాలదు. సామాజిక రుగ్మతలతో పోరాడుతూ, తమచుట్టూ వున్న సమస్యలపట్ల వ్రజలలో అవగాహన కల్గిస్తూ, సాంఘిక స్పృహను మేల్కొల్పినప్పుడే ఒక జాతీయ పత్రిక ధ్యేయం పరిపూర్తి అవుతుంది. ఆ విధంగా వార్తాపత్రికలు సామాజిక సంఘటనలను సమీక్షించి వాటిలోతుపాతులను విమర్శించి, పాఠకుల మెదడుకు మేత అందివ్వగలవు. అది జాతీయ

—కొరవ 12వ పేజీలో

శ్రద్ధాంజలి

శ్రీమతి
గాలి ఆదెమ్మ
(గూడూరు)



తే 11-4-1981 దీ శనివారం మధ్యాహ్నం గం॥ 2 30 లకు తమ 90వ యేట, నెల్లూరులో స్వర్గస్థులైనారు.

వారి ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము

.... ఇట్లు ....

శ్రీమతి గాలి శ్రీదేవమ్మ - కోడలు
గాలి రామకృష్ణారెడ్డి, గాలి చంద్రశేఖర రెడ్డి
- మనుమళ్ళు

మరియు ఇతర కుటుంబ సభ్యులు.

— ఉత్తరక్రియలు —

10/1718, రామమూర్తినగర్ (నెల్లూరు) లోని, గాలి చంద్రశేఖర రెడ్డి నివాస గృహమున తే 9-5-81 దీ శనివారం ఉదయం జరుగును.



స్వర్ణోత్సవ సభలో సదస్యులు

ఆనాడే కాదు, ఈనాడు కూడా

'జమీన్ రైతు' ఒక ఉద్యమమే!

"జమీన్ రైతు" స్వర్ణోత్సవం ఎంతో ఉత్సాహంగా జరిగిందో, ఆనాటి ప్రసంగాలు కూడా అంత గంభీరంగా సాగాయి. గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాంగారి ఆలోచనా ప్రేరకమైన ప్రసంగంవిన్నారు కదా! ఇక మిగిలినవారి పునర్వ్యాపారాలు కూడా వినండి.

సభకు అధ్యక్షతవహించిన రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. జనార్దనరెడ్డి—

"జమీన్ రైతు" స్వర్ణోత్సవ సభకు ఇంతపెద్ద పండుగకు - అధ్యక్షత వహించే దానికి నాకు నేడు. ఐతే 'జమీన్ రైతు'కు నామీదవున్న అభిమానంవల్ల నాకీగౌరవం కల్గిందారు.

"ఇది 'జమీన్ రైతు' స్వర్ణోత్సవం మాత్రమేకాదు; నెల్లూరుజిల్లాయే జరుపుకొంటున్న స్వర్ణోత్సవం, నెల్లూరుజిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన పత్రిక జమీన్ రైతు. ఎన్నోపత్రికలువస్తున్నాయి, పోతున్నాయి. కానీ ఒక స్థానిక పత్రిక యాభయ్యేళ్ళపాటు నిరంతరాయంగా నడపడమన్నది చిన్నవిషయంకాదు. జమీన్ రైతు ఒక ఉద్యమంకోసం పుట్టినపత్రిక. ఇట్లా ఒక ప్రజాఉద్యమంకోసం ప్రారంభమైన పత్రిక ఆంధ్రదేశంలో మరొకటి లేదు. జమీన్ రైతు ఒక పత్రికకాదు; ఒక మహోద్యమం. ఆనాడేకాదు; ఈ నాడు కూడా అదొక ఉద్యమమే. దాన్ని కొనసా రామానాయుడు పత్రిక ద్వారా ఆనాడు ప్రారంభించిన ఉద్యమాన్ని ఆ వరవడిలోనే కొనసాగించవలసిందిగా 'జమీన్ రైతు'ను కోరుతున్నాను. పత్రికలు ప్రభు

ప్రసంగాలు

త్వాన్ని గుడ్డిగా సమర్థించాలని నేననడం లేదు. పత్రికలు ప్రభుత్వాన్ని పొగిడి ఆందలమెక్కిస్తే జరిగేది కీడేకానీ మేలు కాదు. విమర్శ నిర్మాణాత్మకంగావుండాలి.

"జమీన్ రైతు శాశ్వతంగా నడవాలని, ప్రజలకు మరింత ఎక్కువగా సేవచెయ్యాలని నేను ఆకాంక్షిస్తున్నాను. జమీన్ రైతు

"నెల్లూరివారు సామాన్యులుకారు, "జమీన్ రైతు" యాభై సంవత్సరాలు పూర్తిచేసుకొని కొనసాగుతున్నదంటే, అది సాధారణమైన విషయమా! మేము 'కృష్ణా పత్రిక'ను నిలుపుకోగల్గామా! ఇంకెన్ని పత్రికలురాలేదు, పోలేదు, అవన్నీ నిలిచాయా! ఒక్క జమీన్ రైతు మాత్రమే నిలవగల్గిందంటే, అది నెల్లూరి నెరజాణతనం.

"జమీన్ రైతు నెల్లూరువారి పత్రిక. నెల్లూరివార్ని గూర్చి తెలుసుకోవాలంటే జమీన్ రైతు చదవాలి. ఈ పత్రికద్వారానే నేను మిమ్మల్ని చూడగల్గుతున్నా.

"జమీన్ రైతుతో నా సంబంధం నిన్న దీయురానిది. నేను చదువుతున్న కాలేజిలో పనిచేస్తున్న రోజుల్లో రామానాయుడు నా



"జమీన్ రైతు"కు ప్రభుత్వ పక్షంగా స్థలదానంచేసి స్వర్ణోత్సవ భవనానికి శంకుస్థాపనచేశారు రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి ఎడమవైపు: జనార్దనరెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, శ్రీరామమూర్తి, మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, వేమారెడ్డి రామచంద్రారెడ్డి, కుడివైపు: కలెక్టరు మునిరత్నం, జాయింటు కలెక్టరు పాండురంగం, వనమాలి, గునుపాటి రామచంద్రారెడ్డి.

గించవలసిన బాధ్యత, అవసరం ప్రజలందరిమీదా వుంది.

"జమీన్ రైతుకు రామానాయుడు ఎటువంటి పునాదులు వేశాడో నాకు తెలియదు; కానీ ఆయన ఎంత దీక్షతో పనిచేశారా అనిపిస్తుంది. పాత్రికేయుల్లో కార్యనిర్వహణాదీక్ష కొరవడుతున్న ఈరోజుల్లో రామానాయుడు అందరికీ ఆదర్శప్రాయుడు, రామానాయుడు జీవితం ఒక మహోజ్జ్వలాధ్యాయం. ఆయన దూరదృష్టి ప్రశంసనీయం. అందువల్లనే ఆయన శ్రీరామమూర్తిని సంపాదకుడుగా పెంచి పెద్దచేశారు. శ్రీరామమూర్తిని శాసనమండలి సభ్యుడుగా నియమించామంటే, అది ఆయనకు వ్యక్తిగతంగా జరిగిన గౌరవంకాదు; యాభైసంవత్సరాలుగా జిల్లా ప్రజలకు 'జమీన్ రైతు' చేసిన సేవలకు గుర్తింపుగా ఆ నియామకం జరిగింది.

"సాధారణంగా పత్రికలు పట్టణవార్తలను పల్లెలకు అందజేస్తుంటాయి. కానీ 'జమీన్ రైతు' పల్లెవార్తలను పట్టణాలకు అందజేయడంలో యాభయ్యేళ్ల కృషి చేసింది. జమీందారీల రద్దుకోసం ప్రారంభమైన జమీన్ రైతు ఆ ఆశయం సిద్ధించిన తర్వాత, సమాజంలోని పేదలకు అంకితమైంది. బడుగుప్రజల బాగుకోసం ప్రజలకు యాభై సంవత్సరాలుగా చేసిన సేవకు గుర్తింపుగా, ఈ స్వర్ణోత్సవ సందర్భంలో ప్రభుత్వం కొంత స్థలాన్ని బహూకరించదలచింది."


నెల్లూరు నెరజాణతనం

జమీన్ రైతు స్థాపక సంపాదకుడు, తన సహచరుడూ అయిన రామానాయుడు గారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ ఆచార్య రంగాగారు-

వద్దకు వచ్చాడు. ఎర్రని తలపాగాతో. ఆయన రావటం నేనప్పుడే చెయను న్నా. జమీందారీలమీద ధ్వజమెత్తాడాయన. వెంకటగిరి జమీందారుతో జగడం అంత సులభమైన పనేనాఅన్నా, దేశంలోని జమీందారీలన్నిట్నీ వగలగొట్టాలన్నాడాయన.

"వేదం వెంకట్రాయశాస్త్రిగారి ప్రతాపరుద్రీయనాటకమంటే రామానాయుడికి

—కొరవ 14 వ పేజీలో



"జమీన్ రైతు" స్వర్ణోత్సవ సంచికను ఆవిష్కరించి మొదటి ప్రతిని గవర్నరుగారికి అందిస్తున్న బద్వేలు పి. సి. నారాయణరెడ్డి.

Roc. No. 17/81 Dt. 22-4-81

సంగం గ్రామపంచాయితి

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, సంగం గ్రామపంచాయితికి 1981-82 సంవత్సరము నకు ఈదిగువ సమూదువరచిన వస్తువుల సప్లయి చేయుటకు మరియు పంచాయతి పనుల నిర్వహణకు 13-5-81 తేది బుధవారం మధ్యాహ్నం 3గంటల వరకు సీలు వేయబడిన టెండర్లను పంచాయతి కార్యనిర్వహణాధికారిగారిచే గాని లేక వారి పత్రరపుల పొందిన వారిచేగాని పంచాయతి కార్యాలయము నందు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 3-30 గంటలకు హాజరయిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరుదారులు ఆయా అంశములకెదురుగా చూపబడిన ధరావత్తు ఆఫీసులో చెల్లించి రసీదు పొంది టెండరుకు జతపరచవలయును. ధరావత్తు చెల్లించని టెండర్లు పరిశీలింపబడవు ఇతర విషయములు ఆఫీసునందు పనివేళలందులో తెలుసుకొనవచ్చును.

నెం.	వివరం	ధరావత్తు
1	1981-82 సం॥నకు వీధి దీపములకు 40_W (ట్యూబ్ లైట్స్) 4' ట్యూబ్‌లైట్లు, చోకులు, స్టార్టర్లు, హోల్డర్లు దఫాలవారీగా సప్లయిచేయుట, ఫిలిప్స్, క్రాంప్టన్ మరియు మైసూరు కంపెనీల లేక వారి అధరైజుడు డీలర్లు మాత్రమే టెండర్లు దాఖలు చేయవలయును. (కంపెనీ ఆథరైజేషన్ ఆర్డరు నకలును టెండరుకు జతపరచవలయును)	50.00
2	1_x40_W 4' ట్యూబ్‌లైట్ ఫిక్చర్, కండెన్సర్, చోకు, ట్యూబ్ స్టాండ్ తోసహ సప్లయిచేయుట	50.00
3	పై ఫిక్చర్లు బిగించుటకు క్లాంపులు, పైపు బోల్టులు, పైపు, పైపులోసహా సప్లయిచేయుట (ఒక్కొక్క ఫిక్చరుకు రెండు క్లాంపులు)	20.00
4	క్రాంప్టన్ సీలింగ్ ఫ్యాన్ 48" సప్లయిచేయుట (దీనికి రెగ్యులేటరు బోర్డు, స్విచ్ పైపు క్లాంపులతో సహా)	20.00
5	సిమెంటు చెత్తకొట్టెల (Dust Bins) సప్లయి చేయుట (3' ఎత్తు 3 డ మీ)	50.00
6	2 టేకుకొయ్య టేబిల్స్ $4' \times 2\frac{1}{2}' \times 2\frac{1}{2}'$ 13 టేకు కుర్చీలు $1\frac{1}{2} \times 1\frac{1}{2} \times 1\frac{3}{4}$ 1 టేకు రికార్డు ర్యాక్ $8 \times 2 \times 8$ 2 టేకు స్టూల్స్ $1\frac{1}{2} \times 1\frac{1}{2} \times 2$ 2 టేకు బెంచీలు $6 \times 2 \times 1\frac{1}{2}$	50.00
7	చెత్తలాగు సైకలంరి (మనుష్యులు లాగునవి) (A. D. V. equipment) సప్లయి చేయుట	50.00
8	1981-82 సం॥నకు ఫినాయిల్ మరియు బ్లీచింగ్ పౌడరు సప్లయి చేయుట	20.00
9	సంగం గ్రామపంచాయితీ కార్యాలయము పేరు బోర్డు (8×2) మరియు ఆఫీసు నోటీసుబోర్డు (3×2) ఎనామిల్ పెయింటు వేసి, వ్రాసి సప్లయి చేయుట.	20.00

గమనిక :- అయిటమ్ నెంబరు 2, 3 లకు ఫిలిప్స్, క్రాంప్టన్ మైసూరు కంపెనీవారల అర్హత పొందినవారు మాత్రమే టెండర్లు వేయవలయును.

నెం.	పను లు	ఎస్టిమేటు	ధరావత్తు
1	శ్రీ పదానందం ఇంటిదగ్గరనుండి రోడ్డు క్రాసింగ్ వరకు సి.సి. రోడ్డువేయుట	5,000.00	250.00
2	శ్రీ పల్లపనేని మల్లునాయుడు ఇంటినుండి శ్రీ పాపిరెడ్డి రఘురెడ్డి ఇంటి వరకు సి. సి. రోడ్డు వేయుట	5,000.00	250.00
3	పోస్టాఫీసు వద్దనుండి శ్రీ నరసారెడ్డి దొడ్డి వరకు సి. సి. రోడ్డువేయుట	5,000.00	250.00

టి. ఎస్. కుప్పుస్వామి

కార్యనిర్వహణాధికారి, సంగం గ్రామపంచాయతీ, నెల్లూరుజిల్లా.

ప్రతిగ్రామం ఒక కురుక్షేత్రం కాబోతుంది!

మొనగాడనిపించుకొంటున్నాడు ముఖ్యమంత్రి!

పంచాయతీ ఎన్నికలు జరిపిన ఖ్యాతి అంజయ్యగారు కొట్టేస్తున్నారు. పంచాయతీలకు ఎన్నికలు జరపడం గతంలో ముగ్గురు ముఖ్యమంత్రులవల్ల కాలేదు. అంజయ్యగారు మాత్రం నెరవేర్చిన తన వాగ్దానాలలో దీన్నిగూడా అనుచేసుకొని గరిగేట్టున్నారు. అంజయ్యగారిని ఇవ్వాళే

పంచాయతీ ఎన్నికల సన్నాహ సంరంభాలు ప్రారంభమయ్యాయి!

అభినందించవచ్చుగాని, కోర్టోగిర్టో ఏదో ఒక కారణంతో ఎన్నికలు వాయిదాపడితే వ్యర్థ అవుతుందేమోనని పూర్తకుండిపో అనిపిస్తున్నది.

ఎన్నికల తేదులు ప్రకటించబడడమే కాదు, నిర్వహణ సన్నాహాలు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయి. పల్లెల, పట్టణాల వాతావరణం ఇప్పటినుండే వేడి అపురిస్తున్నారు; రంగంలో దిగబోతున్నారు. పోటీ ఎంతలా, పంచాయతీ ఎన్నికలు. ద్విగ్రహపోటమిపలె సెగలు పొగలు కక్కబోతున్నాయి.

అంజయ్యగారు పంచాయతీ ఎన్నికలను జరపడమేకాదు; కొన్ని ప్రధానమైన మార్పులు కూడా చేశారు. అందులో ముఖ్యమైంది. సమితి అధ్యక్షతకు ప్రత్యక్ష ఎన్నిక లేదు; పంచాయతీ అధ్యక్షులు, పంచాయతీ సభ్యులు కలసి సమితి అధ్యక్షుల్ని ఎన్నుకుంటారు. సమితి అధ్యక్షతకు పార్టీ టిక్కెట్లుండేదు. మరో ముఖ్యమైన మార్పు, చెన్నారెడ్డిగారు సృష్టించదలచుకున్న కౌన్సిలర్ల వ్యవస్థలేదు. సర్పంచ్‌లకు పోతుందనుకున్న అధికారం పునరుద్ధరించబడడమేకాక, పంచాయతీ సభ్యులకు కూడా గిరాకీ ఏర్పడింది. ఇదంతా తుగ్లక్ వ్యవహారంగా వుందని మీరనవచ్చు; కాని అధికారంలో వున్నవారి ఇష్టాయిష్టాలనుబట్టి ఇవి మారుతున్నాయనుకోవడం సమంజసంగా వుంటుంది. చెన్నారెడ్డిగారు తలపెట్టిన రిజర్వేషన్లు మాత్రం అట్లనే వున్నాయి.

చెన్నారెడ్డిగారు సృష్టించదలచుకున్న కౌన్సిలర్ పదవులవల్ల ఒక మేలు జరిగి వుండేది. సర్పంచ్‌లు సమితి సభ్యులు కాదుకాబట్టి, పంచాయతీ ఎన్నికల ప్రాధాన్యత తగ్గిపోయివుండేది; పల్లెల్లో ఎలక్షన్ మంటలు ఎగిసిపడకుండావుండేవి. అదీకాక, సమితి అధ్యక్షతకు ప్రత్యక్ష ఎన్నికవల్ల ఒత్తిడులు, బలవంతాలు, బలాత్కారాలు, ధనప్రభావం వుండేవికావు. ఇప్పుడు సర్పంచ్‌లు, పంచాయతీసభ్యులు సైతం సమితి అధ్యక్షుని ఎన్నుకొనే ఓటర్లుకాబట్టి ప్రతిపూరు, ప్రతివార్డు, ప్రతివాడా భగ్గుమని మండిపోబోతాయి; ప్రతి ఓటరుమీద ఒత్తిడి ఎక్కువకాబోతుంది; ప్రతి ఓటరు మట్టిదికి గురికాబోతాడు. కక్షలు కార్పణ్యాలు, పార్టీలు ప్రతీకారాలతో గ్రామాలు అట్టుడకబోతాయి. దాదాపు ప్రతిగ్రామంలో శాంతిభద్రతల పరిస్థితి ఏర్పడబోతుంది. పంచాయతీ ఎన్నికలు జరగలేదనుకున్నాము; జరపకుండా దాటవేస్తున్నదని ప్రభుత్వాన్ని నిందించాము. కాని ఎన్నికల అనంతరం పంచాయతీ ఎన్నికలను తొందరచేయడం ఎంతపొరపాటా అని చింతించవలసివస్తుందేమోననే భయసందేహాలు కలుగుతున్నాయి. కాని ఏనాడైనా ఇదేపరిస్థితి. ఏనాడైనా ఈ పరిస్థితిని ఎదుర్కొనక తప్పదు. అందువల్ల పంచాయతీ ఎన్నికలు వద్దు అనుకోవలసిన అవసరంలేదు; జరగడమే మంచిదనుకోవాలి; ప్రశాంత ఎన్నికలకు ప్రజలను అలవాటుచేయాలి.

ఎన్నికల విధానంలో వచ్చిన మార్పుకు శాసనసభ్యులు అఖాధంగా చేదిటికవారు. చెన్నారెడ్డి, అంజయ్యగారలు వారిలో ఆశలు కల్పించారు; అధికార దాహాన్ని పెంచారు; పురస్కరించారు. పాపం, వారు అంతే శాసనసభ్యులు, ఎన్నో కలలుగన్నారు. ఎన్నికలు జరిగేలోగా స్పెషల్ ఆఫీసర్లుగా తాము సమితి అధికారాన్ని చెలాయించవచ్చు ననుకున్నారు; సమితి అధ్యక్షులుగా తమ ఏజెంట్లను పెట్టుకోవచ్చుననుకున్నారు; ఏ అనామకుణ్ణి, అప్రాచ్యుణ్ణి అభ్యర్థిగా పెట్టుకున్నా 'అమ్మ' పేరుతో సునాయాసంగా విజయం పొందవచ్చుననుకున్నారు; సమితి ప్రాంతాన్నంతా తమ గుప్పిటిలో పెట్టుకోవచ్చుననుకున్నారు. ఎన్నెన్నో కలలుగన్నారు. ఆ కలలన్నిటిని అంజయ్యగారు పగటికలలు చేశారు పాపం! కొన్నిచోట్ల ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి. లు ఆధిక్యతకోసం పర్లాడుతు దిగారు. పెట్టిపోరు పెట్టిపోతు పెల్లిశిస్తున్నట్లు చేశారు అంజయ్య.

పంచాయతీ ఎన్నికల విధానంలో అంజయ్యగారు తెచ్చిన మార్పులు బహుళ సంఖ్యాకులకు సమ్మోదాన్ని కూడా కూర్చాయి. సర్పంచ్‌లకు ప్రతిపత్తి కలిగించడం, పంచాయతీ సభ్యులకు కూడా విలువివ్వడం, పక్షాలను పార్టీ ఉచ్చులలో బిగించకుండడం, స్వేచ్ఛగా తమకు ఇష్టమైనవారిని ఎన్నుకునే అవకాశం కల్పించడం.... ఇవన్నీ బహుళసంఖ్యాకులకు సంతోషాన్ని కలిగిస్తున్నాయి. మొత్తానికి పంచాయతీ ఎన్నికలు జరపగలిగితే మొనగాడైన ముఖ్యమంత్రి అనిపించుకుంటారు శ్రీ అంజయ్య! ★

---

199 పంచాయితీలు- మూడు సమితులు రిజర్వుడు అయ్యాయి!

పంచాయితీ ఎన్నికలకు ఎట్టకేలకు ముహూర్తం నిర్ణయించారు. ముహూర్తబలంలోనైనా ఈసారి ఎన్నికలు జరుగుతాయో, లేక ఏనాయుకుడిపెళ్ళి అవవాయిదాని పునశ్చరణ చేస్తాయో వేచి చూడాలి. ఎన్నికలు జరిగినా జరగకపోయినా, రంగం మాత్రం సిద్ధంచేసి పెట్టారు అధికారులు.

జిల్లాలో రిజర్వేషన్ల వివరం

జిల్లాలోని 15 సమితులలో మొత్తం 928 పంచాయితీలున్నాయి. వీటిలో 122

—కొరవ 11 వ పేజీలో

అమ్మకము

నెల్లూరుజిల్లా, కావలిలో జాతీయ రహదారిపై షుమారు 100 అంకణముల స్థలము అందలి భవనము అమ్మబడును. కావలసిన వారు ఈ క్రింది అడ్రసులో సంప్రదించండి.

భారత్ ప్లాస్టిక్స్

నెం. 2, లోన్సులేన్, బ్రాడ్వే.(వస్టు ఫ్లోర్) మద్రాసు - 600001

United Tailors

Up-stairs : Gupta Agencies
Trunk Road - NELLORE
GET THE RIGHT GUIDENCE!

Give the value test to our Garments and see how fashion makes value and fresh look. Your search for value in TAILORING ENDS AT UNITED... The Fashion Finders. You too, have an opportunity with us. "WE WELLCOME"

B· RAMMOHAN SINGH
Master Tailor.

నెల్లూరు మునిసిపాలిటివారి ప్రకటన

ఎరువుల వేలం

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా 1980-81 సం॥లో కృష్ణాపట్నం మరియు వరుకూరు రోడ్డు కంపోస్టు డిపోలలో తయారుకాబడిన ఎరువుగట్టలు వరుసదాతే 6-5-81 మరియు 7-5-81 దినములలో ఉదయం 8.00 గంటలకు ఆయాడిపోల ఆవరణంలో బహిరంగముగా వేలం వేయబడును. సదరు వేలంలో పాల్గొనదలచినవారు ఒక లాటుకు రూ. 100/-లు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనవలయును. మిగతా వివరములు మునిసిపల్ ఆఫీసు పనివేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

ఇ. రామచంద్రారెడ్డి
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

డాక్టర్ ఉషా అడ్రస్ మార్పు

నేను అమెరికన్ హాస్పిటల్‌నుండి ఉద్యోగం విరమించుకొని నెల్లూరు ఫోర్ టౌన్ పోలీసుస్టేషన్ ప్రక్కన ప్రాక్టీస్ పెట్టినాను స్నేహితులు, శ్రేయోభిలాషులు, పేషెంట్లు అందరు గమనించ ప్రార్థన.

డాక్టర్ ఉష వెస్లీ

16/348, జవహర్‌లాల్ రోడ్, 4వ టౌన్ పోలీసుస్టేషన్ ప్రక్కన,
వి. ఆర్. కాలేజి దగ్గర్లో, నెల్లూరు - 524 003

గొప్ప సదవకాశము

రు. 3116ల విలువకు 21 బహుమతులు

తేది 5-4-81 నుండి 15-8-81 వరకు

మావద్దకొన్న ప్రతి రు. 50/-కు ఒక కూపను ఇవ్వబడును

1వ బహుమతి యినుప బీరువా రు. 900 విలువగలది
2వ బహుమతి కుట్టుమిషను 500 ..
3వ బహుమతి హీరో సైకిల్ 450 ..
4వ బహుమతి లేడీస్ వాచ్-175 విలువ గలవి (2)
5వ బహుమతి స్టీలు బిందె రు. 100 విలువ గలది
6వ బహుమతి యినుప కుర్చీ రు. 60 విలువ గలవి (5)
7వ బహుమతి ఈగల్ ప్లాస్కు రు. 40 విలువ గలవి (8)

అన్ని ప్రయిజులకు కన్సోలేషన్ ప్రయిజులు కలవు; రు. 1000/-లు కొన్నవారికి ఒక ఎయిర్ బ్యాగ్ యివ్వబడును
ఫలితములు జమీన్‌రైతులో ప్రకటించబడును.

మఫత్‌లాల్ షోరూమ్

ట్రంకురోడ్డు - నెల్లూరు.

Phone Shop : 990 Resi : 606

మావద్ద విమల్ గ్వాలియర్ రేమాండ్సు బిన్నీ డైయింగు మొదెల్లా, బిన్నీ యల్ డి మిల్లుల సూటింగులు, షర్టింగులకు ప్రత్యేక కౌంటరు ఏర్పాటు చేసియున్నాము.

అన్ని స్కూళ్ళకు బిన్నీ మిల్లువారి యూనిఫారములు లభించును.

ఆరుగురి ఆత్మహత్యలు-అనుమానాలేమీ లేవా?

ఆ రోజు ఆ కుటుంబానికి అది కాళరాత్రి. ఒకవ్యక్తి మనః కార్చిచ్చులో రగిలే దావాగ్నిపొగలను, దావాగ్ని సెగలను ఒక కుటుంబం యావత్తూ ఆహుతైపోయింది; ఐదు నిండు ప్రాణాలు నిలువునా ఆహుతైపోయాయి.

మూలాపేటలో జరిగిన దారుణ మారణకాండం. ధనేపల్లి వెంకటేశ్వర్లు (35) అనే ఎలక్ట్రీషియన్ మొన్న 24 తేది రాత్రి విషంత్రాగి ఆత్మహత్య చేసుకున్నాడట. త్రాగేముందే రావుసుకోరి తెచ్చుకొన్నాడు; తన కుటుంబంలో ప్రాణి అన్నది మిగలకుండా, సంతస్నమైన్ని సమూలంగా పెకలించేశాడు. వాడిపోని లేసుంచా తుంచిపెట్టేశాడు. భార్య జ్యోతి (25), కుమారులు యుగంధర్ (8), రూపేష్ (2), కుమార్తె గోవర్ధనమ్మ (5)- వీరేగాదు. అతని అత్త రంగమ్మ (45) కూడా తెల్లవారేసరికి చల్లబడి పోయారు.

హృదయం ద్రవింపజేసే ఈ సామూహిక ఆత్మహత్యలకు ప్రేరణ ఏదో స్పష్టంగా తెలియడంలేదు. వెంకటేశ్వర్లుకు ఇటీవల బ్లడ్ క్యాన్సర్ వచ్చిందని, తాను బ్రతకడని తెలుసుకున్న తర్వాత, తన కుటుంబసభ్యులు అనాథలు కాకూడదనే ఉద్దేశ్యంతో ఈ ఘోరనిర్ణయం తీసుకొని వుంటాడని చెప్తున్నారు. ఆ కుటుంబానికి, ప్రాణాలు తీసుకోవలసినంత ఎక్కువ ఆర్థిక ఇబ్బందులు లేవనికూడా చెబుతున్నారు.

ఈ ఆత్మహత్యలు చాలా విచిత్రంగా జరిగాయి. 24 తేది రాత్రి 11 గంటల దాకా అందరూ మామూలుగానేవున్నారట. ఆత్మహత్యవంటి దారుణ నిర్ణయం తీసుకున్న ఛాయలు ఎవరిముఖంలో కనిపించలేదట. తాను రాత్రికి తిరుపతి పోవాలని, రెండు గంటలకువచ్చి నిద్ర లేపమని వెంకటేశ్వర్లు

తన స్నేహితుడి ఇంటికిపోయి చెప్పివచ్చాడట. ఆ స్నేహితుడు రెండుగంటలకు వచ్చి చూసేసరికి ఆరుగురూ చచ్చి పడి వున్నారట.

శవాలప్రక్కన, పళ్లెంమందు సీసా, గెమాక్సిన్ పొట్లం వున్నాయట. ఐదు జాబులుకూడా వరివున్నాయట. ప్రక్క[illegible] కన్పించేది వెంకటేశ్వర్లు మరణ శాసనం. ఆ జాబులో అక్షరాలు మాత్రం అతనివికావు; చేవ్రాలు స్వంతమేనట. ఈ జాబురాసినవాడెవరో, తెలిసి అతను ఎందుకు దాచిపెట్టాడో తేల్చగలిగితే, ఈ దారుణ సంఘటన రహస్యం బయటపడుతుంది. ఇంకొక మూడు జాబులుకూడా వున్నాయి. అవన్నీ అత్త రంగమ్మే రాసిందట. ఒకదానిమీద ఆమె సంతకం, రెండోదానిమీద జ్యోతి వేలుముద్ర, ఆఖరిది ఖాళీగావున్నాయి.

ఇదీ ఈ సామూహిక ఆత్మహత్యల వివరం.

ఈ దారుణ సంఘటనచుట్టూ అనుమానపు చీకట్లు చిక్కగా అల్లుకొని వున్నాయి. నిర్ధారణగా చెప్పగలిగింది ఒక్కటే. ఇవి ఆత్మహత్యలు. అందులో సందేహించాల్సిందేమీలేదు. ఐతే ఎందుకుజరిగాయీ ఆత్మహత్యలు? ఒకే సారి సకుటుంబంగా సమూలంగా ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడవలని వచ్చింది. క్యాన్సర్‌వ్యాధి అన్నది ఏమంత బలమైన కారణంగా కనిపించదు. ఐనా తనకు రోగమైతే తాను చావాలికానీ కుటుంబ సభ్యులందరూ ఎందుకుచావాలి? పోనీ భర్త చస్తున్నాడుకాబట్టి, భార్యకూడా సహగమనం చేసిందనుకొందాము. పాపం, ఆ పసిగుడ్డులేంచేశారు? అన్నెంపున్నెం ఎరుగని ఆ లేతప్రాణాలను ఎట్లాహరించారు? ఎందుకు హరించాల్సివచ్చింది? తామే వారి భవిష్యత్తుకు కర్తలమని, తాము లేకపోతే వారు దిక్కులేనివారైపోతారనే విపరీత మనస్తత్వంతో వారి చేత విషం మింగించారా? ఐతే అత్త చేసిన పాపమేమిటి? కూతురు కాపురం లేకపోతే ఆమె దిక్కులేని అనాధైపోతుందనే జాలితో విషం ఇచ్చారనుకోవాల్నా? పోనీ ఇచ్చారే అనుకుందాం, ఎంతైనా ప్రాణాలు తీపికదా, ఆమె ఎట్లా కిమ్మనకుండా మింగింది?


లేక వెంకటేశ్వర్లు తన భార్యకుగానీ, పిల్లలకుగానీ, అత్తకుగానీ తెలియకుండా, రహస్యంగా విషం ఇచ్చాడా అనుకోవడా

—కొరవ 11వ పేజీలో



హృదయవిదారక దృశ్యం. మూలాపేటలో ఆత్మహత్య చేసుకున్న భార్య, భర్త, అత్త, ముగ్గురు పిల్లలు.

వ్రాత ఒకరిది : సంతకం ఒకరిది


1981 ...
... రూ 200/- ...
... రూ 200/- ...
K వెంకటేశ్వర్లు

Newly Appointed Dynamic Dealer:


REDDY & REDDY

TRUNK ROAD — NELLORE

Off. : 666 — Phones — Res. : 1100

FOR:

85 Ltr.	165 Ltr.	300 Ltr. SD	300 Ltr. DD	380 Ltr. DD



Better living starts with HALLWYN

REFRIGERATORS WITH EXCELLENT SERVICE



అమోఘమైన
పనితనముతో
నాణ్యత మన్నికగల
రబ్బరు స్టాంపులు
రివర్సింగ్ దేబిళ్లు
సకాలంలో తయారుచేసి ఇవ్వబడును

అరుణా రబ్బరు స్టాంపు వర్క్సు
రాయాజీవీధి - నెల్లూరు.

నెల్లూరు 1 వ అడిషనల్
డి. ము. కోర్టులో
E. P. 416/74 O. S. 62/68
మెస్సర్సు రెడ్డి సుధాకర మది పెరుప్ల
దేవరా కంపెని ...డిక్రీహోల్డర్
Vs
1 మారిశెట్టి దత్తాత్రేయులు,
2 ఆ. శేషయ్య వగైరా ..జె. డి. లు

ఈ నెంబరున జె. డి ఆర్డి వాయిదా
పైరమ్కల్లుదాఖలా స్థి - స్తిని 4-5-81 తేది
పై కోర్టు సర్టు వద్దను 11 గంటలాపైన
వేలంవేయబడును.

నెల్లూరుజిల్లా, అవకట్టకోర్టు పద ఓరి
శ్రేడి, నెల్లూరు టిల్-1 ఇవాంపట్లా 88!
డి.క్రే 1676.67 ఈ 1.00 సెం ట్లు.
ఆర్ ఎస్. నెం. 676,69 ఈ 0.70
సెం ట్లు. ఆర్. ఎస్. నెం. 1676.70,
ఈ 1.00 ట్లు మొత్తం 3.30 లో దక్షిణపు
లట్లు 1 వ ప్లాటు 1.10 ట్లలో 33 1/4
అంకణములు ఖాళీ మునకు హద్దులు-
తూ: ...న కీడొల్ల వెంకటసుబ్బయ్య. ద:
రహదారి. ... ఆదినారాయణరెడ్డి ...
... ...
మూర్తి ...

—హద్దులు కొలతలు—
తూ: 92 అడుగులు, ...: 34 1/2 అడు
గులు, ప. 95 అడుగులు, ఉ: 6 1/2
అడుగులు, మొత్తం 33¼ అంకణములు.
యిందులోని కట్టడములు.

డిక్రీహోల్డరు విలువ : రు. 6000
అమీనా విలువ : రు. 8000
—చింతా శ్రీరామమూర్తి,
డి. హో. అడ్వకేటు

బలాడీ లేహ్యం

నరముల బలహీనత, గుండె దడ
ఆయాసము, ఉద్రేకము, మొ॥ రోగాల్ని
రక్తపుష్టి బలమును కలిగించును.
200 గ్రాముల సీసా రూ. 16.00
మా వద్ద అన్ని ఆయుర్వేద ఔషధములు
లభించును.

జనార్దన ఆయుర్వేద ఫార్మసి
4/807 ఉస్మాన్‌సాహెబ్ పేట
నెల్లూరు-2.

జనరల్ నోటీసు

యిందుమూలముగా యావన్మందికి
తెలియజేయునదేమనగా మా ... ... రైన
శ్రీ తిరుపతి మోహనరావు ... ...
ముకుందరైనట్లు మాకు ... ... గల
పి. ఆర్. తల్లిన W 15/107 1 (W 15/
204) డోరు నెంబరుగల ఇల్లు మరియు
ఇతర స్థిరాస్తులను అమ్ముటకు
చేయుటకు వీల్లు తెలిసినది. ఎవరైనను
ఆతనితోటి అప్పుగా, అరుమానముగా,
అమ్మకము వగైరా ఏవిధమైన వ్యవహార
ములు చేసినను, అవి చట్టరీత్యా చెల్లనేర
వని యిందుమూలముగా తెలియజేయడ
మైనది.

తిరుపతి చంద్రశేఖర్
బృందావనం - నెల్లూరు.



సంస్మరణ

జననం : 12-11-1912
మరణం : 26-4-1978

మా సంక్షేమానికి పాటుబడిన
సేవాతత్పరుడు, దయార్ద్రత మూర్తీభవించిన

శ్రీ పూడి వీరరాఘవయ్యగారి తృతీయ వర్ధంతి

సందర్భములో వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తూ
కుటుంబ సభ్యులు,
గ్లిమ్మర్ ఎక్స్‌పోర్ట్సు, గూడూరు.



శ్రీ రామకృష్ణ యాత్రా స్పెషల్ సర్వీస్

నెం. 7/17. గోపురంవీధి రంగనాయకులపేట-నెల్లూరు.

1. రైల్వే కాలేజీలో ఉత్తరదేశ యాత్ర 45 రోజులు
కాశీ, నేపాల్, బదరీనాథ్, బ్రహ్మకపాలము, సిమ్లా, కాశ్మీర్‌లతో
తేది 14-5-81 మరియు 5-6-81 తరుచుగా ... బయలుదేరును.
2 అమరనాథ్‌యాత్ర 27-7-81 తేది బయలుదేరును
3. సిలోన్ యాత్ర 12-9-81 తేది బయలుదేరును

- ఈ యాత్రలలో పాల్గొను ప్రముఖుల వివరములు -

1) పావర్తి ముత్యాలుశెట్టిగారు ఫ్యామిలి, 2) ... ... 3) ఉప్పలపల్లి గోవిందుశెట్టి, 4) దగ్గిశెట్టి వెంకటరమణయ్య 5) ఇన్నమూరి వెంకటసుబ్బయ్య నెల్లూరు, 6) ... రాములు, 7) గుర్రం సుబ్రహ్మణ్యం, 8) శివగిరి కృష్ణమూర్తి, 9) కోటూరు శ్రీనివాసులు, 10) మెంటా ఈశ్వరయ్య 11) గాధంశెట్టి సుబ్రహ్మణ్యం, చీరాల, 12) శింగంశెట్టి వెంకట్రామానుజులు ఆత్మకూరు 13) కొత్తరామకృష్ణయ్య చీరాల, 14) కరేటి జానకిరామిరెడ్డి ... రామన్నపాళెం, 16) కొండారెడ్డి బాలకోటారెడ్డి రామన్నపాళెం, 16) ఏలూరు చంద్రశేఖరరెడ్డి ఇందుపూరు, 17) ... కొల్లేగాల్, 18) ... యెరుకలయ్య ప్రొద్దుటూరు, 19) అకుల కృష్ణయ్యశెట్టి ... 20) దోర్నా వెంకటచలంశెట్టి ఆత్మకూరు.

ముఖ్యగమనిక :- కాలేజి, హైస్కూలు, ఎలిమెంటరీ స్కూలు విద్యార్థులు ఎక్స్‌కర్షన్ (Excurtion) వెళ్ళుటకు బస్సు, రైలు సౌకర్యములను కంపెనీవారు లాభము కోరకుండ ... సర్వీసుతో ఏర్పాటు చేయగలరు.
వివరములు : ప్రొ : కె. జి. కృష్ణమూర్తి ఫోన్: 822



ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి

ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభలు

1981, ఏప్రెల్ 14 నుండి 18 వరకు కౌలాలంపూర్ మలేషియాలో



డా॥ దతొసేరిమహతీర్ మహమెద్ తాత్కాలిక ప్రధానమంత్రి, మలేషియా.

మా తెలుగు తల్లికి మల్లెపూదండ

1981 ఏప్రెల్ 14 తెలుగుజాతి చరిత్రలో సువర్ణాక్షరాలతో వ్రాయదగిన రోజు. ప్రతి తెలుగువ్యక్తి గర్వించదగిన రోజు. ప్రాచీన వైభవంతో సుసంపన్నమైన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచం నలుదిశలా వెలుగులను విరజిమ్ముతూ తెలుగు ప్రజల కీర్తిపతాకను ఎగురవేస్తున్నాయి. దేశభాషలందు తెలుగు లెస్స అన్న సూక్తిని నిజంచేస్తున్నాయి.

ధైర్యసాహసాలను పుణికి పుచ్చుకొన్న తెలుగు ప్రజలు ఆలనాడు సాహసంతో సముద్రాలు దాటారు. విదేశాల్లో తమ ప్రజ్ఞాప్రాభవాలను విజ్ఞాన చంద్రికలను వెదజల్లారు. తెలుగుతల్లి యశస్సును ఇనుమడింపచేశారు. ఇది తెలుగుజాతికి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ గర్వకారణమే. అలనాటి శాతవాహన రాజుల, కాకతీయ చక్రవర్తుల, విజయనగర ప్రభువుల వైభవం స్మరణీయం. ... 1975లో ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాదు నగరంలో జరిగాయి. దేశ విదేశాల్లోని తెలుగు ప్రజల ప్రతినిధులు చాలామంది ఆ మహాసభల్లో పాల్గొన్నారు. మళ్ళీ ఆరేళ్ళ తర్వాత నేడు తెలుగు దుందుభి మరోసారి దిగంతాలవరకు మార్మోగుతున్నది. ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలతో స్ఫూర్తిని, ఉత్తేజాన్ని పొందిన విదేశాల్లోని తెలుగు ప్రజలు తమ సంస్కృతి పునరుజ్జీవానికి పాటుపడుతూ విదేశాల్లో సైతం ప్రపంచ తెలుగు మహాసభలు జరపడానికి ఎంతో ఉత్సాహంతో ముందుకు రావడం ప్రతితెలుగువానికి ఆనందం కలిగిస్తున్నది.

మన రాష్ట్రం నుంచి ఈ సభలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆశీస్సులు ఈ రెండవ ప్రపంచ తెలుగు మహాసభలకు లభించడం మన అదృష్టం. తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం.జి. రామచంద్రన్, పాండిచేరి ముఖ్యమంత్రి శ్రీ డి. రామచంద్రన్ ఈ తెలుగు మహాసభలలో పాల్గొనడం భారతదేశ ప్రజల సహోదర భావానికి, భారతజాతి సమైక్యతకు చిహ్నం. మలేషియా తాత్కాలిక ప్రధానమంత్రి డా॥ దతొసేరి మహతీర్ మొహమెద్ ఎంతో ఆసక్తితో ప్రత్యేక శ్రద్ధతో ఈ మహాసభకు హాజరు కావడం తెలుగు ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నది. విశ్వమంతా ఒకే కుటుంబం అనే సూక్తికి ఇది నిదర్శనం. కౌలాలంపూర్‌లో జరుగుతున్న రెండవ ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు ప్రజల హృదయాలు మరింత ప్రగాఢంగా పెనవేసుకుపోవడానికి దోహదం చేస్తాయి.



శ్రీ టి. అంజయ్య, ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్.

తెలుగు జాతికి జేజేలు

తెలుగు సంస్కృతికి జేజేలు



శ్రీ భట్టం శ్రీరామమూర్తి,
సాంస్కృతిక వ్యవహారాల శాఖ సమాచార పౌరసంబంధశాఖ ఆంధ్రప్రదేశ్.

ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌరసంబంధశాఖ డైరెక్టరుచే ప్రకటితం Lr. No. 14286 Advt./CI-3/81. Dated 16-4-1981



హామంతు రఘురామిరెడ్డి కుమార్తె గిరిజ. డాక్టర్ భాస్కర్ రెడ్డి వీరి వివాహం ఇటీవల నెల్లూరులో జరిగింది.

నెల్లూరు ముచ్చట్లు

(8 వ పేజీ తరువ)

...యువ అర్జుడు వారి కలుగాడికి మా ...మతులు,

తపాలా ఉత్సవాలు

నెల్లూరు డివిజన్ తపాలాశాఖ క్రీడా, ...సాంస్కృతిక కోత్సవాలు 11, 12 తేదు...లో జరిగాయి. 12 తేది టౌనుహాల్లో జరి...న ముగింపు సభను జిల్లా కలెక్టర్ శ్రీ ...ముదిరత్నం అధ్యక్షించారు. ఎం. వి. ...డి. కామాక్షయ్య, శ్రీ ఆర్. ఎల్. ...రెడ్డి, ఎస్ పి శ్రీ ఎ. హనుమంతరెడ్డి, ...కె. అదినారాయణమూర్తి తదితరులు ...ట్లాడారు, సీనియర్ పోస్టల్ సూపరిం...టెండెంట్ శ్రీ టి. ఎస్. రామచంద్ర ...మూర్తి స్వాగతం. అసిస్టెంట్ సూపరి...ంటెండెంట్ శ్రీ ఆర్. వి. ఎల్. కాంతా...రావు వందనాలు చెప్పారు.

నెల్లూరు బజారు

...ంగోలు	పుట్టి	1300.00
...172 74		1200.00
... ఆర్. 20		1050.00

★

జనార్దనరెడ్డి

(3వ పేజీ తరువ)

నిమ్మకాయలను దాలావరకు ఉపకరిస్తుంది. జిల్లామంచి ఎగుమతి అవుతున్న నిమ్మకాయల్లో కొంతభాగాన్ని ఈ ఫ్యాక్టరీ వినియోగించుకొంటుంది. ఇన్నాళ్ళకు నిమ్మకాయలతో పరిశ్రమ రావడం సంతోషదాయకం,

23 తేది, దుగరాజపట్నం మొక్కాడి పాళెం, వల్లాం, కొత్తగుంట, అరవపాళెం, ఎల్లసిరి, మన్నెమాల, తదితర గ్రామాలన్నీ పర్యటించి, రాత్రి వేళకి రిష్యస్లు కత్తిరించి సాయంత్రం గూడూరు చేరారు. అక్కడ జి. ప. హైస్కూలు స్వర్ణోత్సవ సభ ఘనంగా జరిగింది.

24 తేది గవర్నరు పర్యటనలో కలి శారు. మరునటిరోజు మద్రాసులో విమానం ఎక్కారు. ఇవీ జనార్దనరెడ్డిగారి పది రోజుల పర్యటన విశేషాలు. ★

జమీన్‌రైతు

ఈ వారంలో విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా లేనందున, మేడే శెలవు వచ్చిన 1-5-81 తేది పేపర్ ఆలస్యమైంది. స్వర్ణోత్సవసంచిక ఈ వారే డెస్పాచ్ చేశాము. చందాదారులు చేరజూచుకో ప్రార్థన.

-మేనేజరు, జమీన్‌రైతు



నివాళి

పొన్నలూరు కోటా రెడ్డిగారి

ద్వితీయ వర్ధంతి 23-4-81

కవినికాదు కవిత్వము రాయనాకు
కవులకు చెప్పేది కోటన్న
కోపమెన్నడు చూడలా నీలో
నిగర్వివి, మితభాష మేలెందరికో చేసినావు
గుప్తదానాలుయెన్నో యెందరికో నాకుతెలుసు
మరెందరికో ఉపాధికల్పించిన కాంటినెంటల్ అధినేతవీవు
మాలో చెరగనిమూర్తి మా శ్రేయోభిలాషి
ఇదే మా నివాళి

— బండి వేణుగోపాలరెడ్డి, మరియు వర్కర్స్, BVG Exports, Gudur.

విద్యానికేతన్

ఇంగ్లీషు మీడియం స్కూలు

ప్రైవేటు ... పాఠశాల ... నగర్, నెల్లూరు-4

వేసవి శలవుల సందర్భంగా 2-5-81 తేది నుండి స్కూలు మూసివేయబడినది తిరిగా జూను 12 వ ప్రారంభించబడును అడ్మిషన్లు 14-5-81 నుండి ప్రారంభం. హాస్టల్ వసతి కలదు

కె. హరినారాయణరెడ్డి

కరెస్పాండెంట్

ఫోన్ : 2634

LAWYER RAJAKUMARI ROHINI, B. Sc., B. L.,



An advocate from Nellore who has attended the Seminar at Hyderabad conducted from 30-3-81 to 1-4-81 by the Ministry of Social Welfare, Government of India, New Delhi on the subject of "Suppression of Immoral Traffic Act of 1956" and submitted her recommendations on the role to be played by the police and the public as well in eradicating the evil and got the appreciation for her points to ammend the Act and received the certificate at the function presided by Sri M. V. Narayana Rao. I. P. S., Director General of Police from Smt. Durga Bhaktavatsal Chairman A.P. State Social Welfare Advisory Board at Hyderabad and in the presence of highly qualified and distinguished guests including the Judges, Doctors and Professors.

నెల్లూరు టౌను పరిసర ప్రాంతము నందలి ఇండ్లు, ఖాళీస్థలములు, బిల్డింగులు, మరియు పొలములు మొదలగునవి అమ్మదలచిన వారు, కొనదలచినవారు ఈ క్రిందివారితో సంప్రదించండి. ఫోన్: 1792

CONTACTLINKS
D No. 17/605, Chakali St.
Near V. R. College, Nellore.

SUMATI

పిస్టన్ పంపులు సి పి సి ప్రీమియర్ మోనోబ్లాక్ ఉషా పార్ ఇంజన్లు

సుమతి సేల్స్ కార్పొరేషన్

నెల్లూరు ఫోన్ : 2460

Rod No. 53/81, Dated: 28-4-81

పడుగుపాడు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

పడుగుపాడు గ్రామపంచాయితీ 1981-82 సంవత్సరమునకు ఈ క్రింది పనులకు మరియు వస్తువులు సరఫరా చేయుటకు అయా వస్తువుల మరియు పనులకు ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించినవారినుండి తేది 12-5-81 మధ్యాహ్నము 3 గంటలకు లోపల క్రింది సంతకముచేసిన వారిచే సీలు వేయబడిన టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. ఇతర వివరములు పంచాయితీ ఆఫీసులో పనిచేయు సమయములో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	సరఫరా చేయవలసిన వస్తువుల వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	చెత్తబండికి 600-10 టైర్లు 2 ట్యూబులు 2 సప్లయిచేయుట	రు. 5.00
2	నీరు రానటువంటి చేతి బోరింగ్ పంపులు పెరికి సుమారు 50'-0 అడుగులు లోతువరకు దింపి నీరు వచ్చునట్లు చేయుట	రు. 25.00
3	మంచి మేలురకము ఎర్ర ఉలవలు 400 కిలోలు సప్లయిరు.	5.00
4.	6 వేల కిలోల మేలురకము ఎండు మొలగొలకులగడ్డి	రు. 5.00
5.	ప్రతినెలా తవుడు సరఫరా చేయుట	రు. 5.00
6	చెత్తబండికి ఇనుప ప్లేట్లు దీసి బాగు చేయించి రంగులు వేసి యిచ్చుట.	రు. 5.00
7.	నైట్ సాయిల్ బండికి నాన్ కండిషన్డు పీటు టింకు డ్రమ్ములు	రు. 5.00
8.	పబ్లిక్ హెల్తుసిబ్బందికి ఖాకి ఖాకి యూనిఫారందుస్తులు	రు. 25.00
9	వీధి విద్యుత్ దీపముల కు కావలసిన బల్బులు, ట్యూబ్ లైట్లు, చోకులు, స్టార్టర్లు, వైరు, హోల్డర్లు హెచ్. యం. టి., ఫిలిప్స్ క్రాంప్టన్, సిల్వానియా, అను లైజరు కంపెనీలనుండి దఫాలవారిగా కొనుగోలు చేయుటకు టెండర్లు	రు 25.00
10.	పబ్లిక్ హెల్తు మందులు దజియానాన్ గమాక్సిన్ 50% ఫినాయిలు డి. డి. టి. బ్లీచింగ్ పౌడరు మొదలగునవి	రు, 10.00
11.	జిమార్ పంపులు నెం 4 నెం. 6 సరిపోవు విడిభాగ భాగములు, ఫిల్టరు 1½" జి ఐ పైపులు, 1½ సాకెట్లు, కప్లింగ్సు దఫాలవారిగా సరఫరా చేయుట	రు. 25.00
12.	స్టేషనరీ సామానులు	రు. 25.00
13.	దఫాలవారిగా సున్నము	రు 10.00
14	పారలు, గెడ్డపారలు, బకెట్లు, మొదలగునవి	రు. 5.00
15	కాపులకు గిలకలు ఇనుప చేదికట్లు	రు 5.00
16	మంచినీటి సరఫరా పథకమునకు జి ఐ పైపులు సి. ఐ పైపులు స్పెషల్సు	రు. 25.00
17.	నీటి సరఫరా పథకమునకు ఏర్పడిన లీకులు బాగు చేయించి ఇచ్చుట	రు. 5.00
18.	పి. వి. సి. పైపులు మరియు స్పెషల్సు 1½" 0 3", 0-6"	

వ నెం.	వివరము	ఎస్టిమేటు	ధరావత్తు
19.	బి తచెట్లు దగరనుండి (వయా) ఇండారు మాన్యం ద్వారా ఆర్. ఎఫ్ రోడ్డువరకు కనెక్షన్ వేయుటకు పైపు లైను.	3200	1600
20.	ఎస్. కె గౌస్‌మొహిద్దీన్ ఇంటి నుండి D న రాము ఇంటివరకు పైపు లైను వేయుట	2000	100
21.	యం మురళి ఇంటినుండి ఆనందరావు హాస్టల్ హద్దు వరకు పైపు లైను వేయుట	2400	120
22	ఖాదర్ సాహెబ్ ఇంటినుండి వి రామయ్య ఇంటి వరకు పైపు లైనువేయుట	2400	120
23	ఎస్. కె. సాబ్‌జాన్ యింటినుండి అత్తంర్లి మల్లారెడ్డి కాంపౌండుగోడవరకు పైపులైను వేయుట	3000	150
24	శ్రీనగర్ రోడ్డులో ఎ వి రత్నమ్మ యింటి నుండి ఎస్. కె మహబూబ్‌బాష మరియు పడుగుపాడు రమణయ్య ఇంటినుండి ఎస్ కె బాషామొహిద్దీన్ ఇంటిమీదుగా గుండుబోయిన కృష్ణయ్య ఇంటివరకు పైపులైను వేయుట	6500	325
25	మసీదునుండి పదామిన్ ఇంటివరకు పైపు లైనువేయుట	1500	75
26	ఎస్ కె గౌస్‌బాష ఇంటినుండి ఎస్. కె ... ఇంటిమీదుగా ... ఇంటివరకు మరియు పడమర ... ఇంటివరకు పైపులైనువేయుట	5400	270
27.	పంచాయితీ ఆఫీసుదగ్గ నుండి గండవరపు ... రెడ్డి ఇంటివరకు పైపులైన్ వేయుట.	4000	200
28	పంచాయితీ ఆఫీసునుండి ఎండి మహబూబ్ బాష ఇంటివరకు పైపులయిన్ వేయుట	1800	90
29	ఆర్. ఎఫ్ రోడ్డునుండి ఏలూరు సుబ్బయ్య ఇంటివరకు పైపులయిను వేయుట	2600	130
30	ఆర్. ఎఫ్ రోడ్డునుండి బొనవట్లవారిపేటకి, పంచాయితీ కొళాయినుండి దపవం రమణయ్య ఇంటి వరకు పైపులయిను వేయుట	2600	130

షరా- P. V. C పైపులు డిపార్టుమెంటుద్వారా సప్లయి చేయబడును

పి. రామసుబ్బారెడ్డి కార్యనిర్వహణాధికారి,

ఎవరిదీ విద్రోహం?

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని హతమార్చే పెద్ద ప్రయత్నం విఫలమైంది. ఆమె ప్రాణాలకు ముప్పు లేనందుకు యావజ్జాతి ఒకవైపు సంతోషిస్తూనే, మరోవైపు ఇంతటి హీనకార్యానికి తలపెట్టిన ద్రోహం ఎవరిదీ ప్రభుత్వం యింతదాకా ఆచూకీ తెల్పలేకపోయినందుకు ఆందోళన చెందుతూంది. స్విట్జర్లాండ్, కువైట్ వగైరా దేశాలకు ఈ నెలలో ప్రధాని ప్రయాణం సాగించ తలచిన బోయింగ్ విమానాన్ని కూల్చివేయడానికి పెద్దకుట్ర జరిగింది. విమానంలోని కొన్ని కీలకమైన భాగాలలోని, తీగలను ఎవరో రహస్యంగా కత్తిరించివేశారట. అందువల్ల విమానం బయల్దేరిన కొద్ది క్షణాలకే కూలిపోవడం జరిగివుండేది. కానీ ముందుగానే ఈ విద్రోహచర్య బయటపడడంవల్ల ఘోరప్రమాదం తప్పిపోయింది.

విమానంలోని కీలక తీగలు తెగిన తీరు గమనిస్తే, అది యాంత్రికలోపం కాదని, ఎవరో కావాలని చేసినపని అని స్పష్టమౌతుందట. పైగా తీగల కత్తిరింపు సులువుగా కనుక్కోడానికి వీలు లేనివిధంగా జరిగిందట. అంటే, ఇది క్యాజువల్‌గా జరిగింది కాదన్నమాట. దీని వెనుక ఎవరిదో అదృశ్యహస్తం, పెద్దకుట్ర వుండితీరాలన్నమాట.

ఐతే ఆ కుట్ర, ఆ అదృశ్యహస్తం రాజకీయమైందా, లేక వ్యక్తిగత ద్వేషపూరితమైందా అన్నది తేలాల్సివుంది. ఏ కారణంతో ఈ విద్రోహాన్ని తలపెట్టినా, ఇది జాతి అంతటికీ చేయ బూనిన ద్రోహం అని చెప్పక తప్పదు. శ్రీమతి ఇందిరాగాంధీ ఈ దేశ ప్రజల అభిమానాన్ని అశేషంగా అద్వితీయంగా చూరగొన్న నాయకురాలు. ఈనాడు దేశంలో అధిక సంఖ్యాకులకు ఆమె ఆరాధ్యదైవం. ఆ దీపాన్ని ఆర్పివేసే ప్రయత్నం నిజంగా జాతికే తలపెట్టిన ద్రోహం.

ఇందిరాగాంధీ విషయంలోనే కాదు; ఏ రాజకీయ నాయకునిమీదనైనా ఇటువంటి హత్యాప్రయత్నం జరగడం సహించరానిది. ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా చెప్పుకుంటున్న అమెరికాలో అధ్యక్షులమీద హత్యాప్రయత్నం జరగడం సర్వసాధారణమైనట్టే, మన దేశంలోనూ రాజకీయ హత్యలు పెరిగిపోతున్నాయి. దీన్ని నివారించడం ప్రజలందరి కర్తవ్యం. నాగరికత వెర్రితలలు వేస్తున్న అమెరికాలో హత్యలు అనివార్యం. కానీ ఇప్పుడిప్పుడే అస్తిత్వాన్ని సంతరించుకుంటూ, ఒక ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు పొందుతున్న మన దేశంకూడా అదారిలోనే నడిస్తే చేరేది వల్లకాటికే!

ఈ విద్రోహ ప్రయత్నంలో గమనించతగిన అంశం ఒకటుంది. ఇదులో విద్రోహచర్య వివిధ దశలగా జరిగిపోయింది. విమానాన్ని కూల్చివెయ్యడానికి ఏ పనులైతే చెయ్యాలో అవి నిరాటంకంగా జరిగిపోయాయి. అంటే ఇది ఒక్కరివల్ల జరిగిందికాదు. విమానానికి సంబంధించిన సిబ్బంది కుమ్మక్కు కానిదే ఈ పని నెరవేరలేదు. ఇప్పటికిది జరిగి వారం కావస్తూంది. ఐనా ఇంతదాకా ఏ ఆచూకీ తేలలేదంటే, ఈకుట్ర ఎంత పకడ్బందీగా జరిగిందో ఊహించుకోవచ్చు. బయటి ద్రోహాలు ఎవరిదైందీ తెలుసుకోవడం అంత సులభం కాకపోవచ్చు. కానీ వారితో చేతులు కలిపిన విమానసిబ్బంది కూడా యింతదాకా పట్టుబడలేదంటే, ఇది ఘోరమైన వైఫల్యమని చెప్పక తప్పదు.

ఎవరో ఒకరిమీద నేరం త్రోసి చేతులు కడుక్కోవడం జరగకూడదు. ఎవరు ఈ విద్రోహచర్య వెనుక వున్నారో, దీనికి సహకరించి దేశ ద్రోహానికి పాల్పడిన ఉద్యోగులెవరు అన్నది సుస్పష్టంగా నిగ్గు తేలాలి. అది ఎంత త్వరగా వెల్లడి అయితే అంత మంచిది; ఈ రాక్షసకృత్యం పునాదులను ఎంత త్వరగా త్రవ్వి పెకిలించ గల్గితే, దేశానికి అంత మంచిది. ఇందులో ప్రభుత్వం విఫలమైతే క్షమించరు! ★

ప్రపంచ తెలుగు మహాసభల ప్రహసనం బ్రహ్మాండంగా ఉంది!

మలేషియాలో జరిగిన 'సెకండ్ వరల్డ్ తెలుగు మహాసభలు' గ్రాండ్‌గా విఫలమయ్యాయని, సర్వంపా ఠ్రాండుగా అయ్యాయని, ప్రహసన ప్రాయమయ్యాయని లోకంకోడై కూస్తున్నా, మనమినిస్టర్ సాబ్‌లుమాత్రం బ్రహ్మాండంగా జరిగాయని చంకలెగరేసుకోవడం చూస్తుంటే, 'మేమేంచేస్తే అది ఘనకార్యం' అన్న పాతసినిమాపాట గుర్తొస్తూంది. ఇక్కడ ప్రతినిధులనబడేవార్ని ఎగుమతిచేసేగ్గర్నుంచి, అక్కడ మహాసభల్లో మంత్రివరేణ్యుల మహోపన్యాసవిన్యాసాలదాకా, సర్వం పారుప్యకదా! ఒక ప్రహసనంగా అయితే ఈ దశాబ్దంలో తెలుగు ప్రపంచ మహాసభలనంటిది మరొకటిలేదు!

కావలికి రాలేను!

ప్రతినెల రెండవ ఆదివారం ఉదయం కావలికి వచ్చి, చికిత్స చేయడం ఆనవాయితీగా వుండేది. ఇకనుంచి అట్లారావడం సాధ్యం కాదు. కావలి మిత్రులు, పేషంట్లు గమనించి, మన్నించ ప్రార్థన.

డాక్టర్ పి. శ్రీనివాసులురెడ్డి, ఎం. డి.
చిల్డ్రన్స్ స్పెషలిస్టు.
రామమూర్తినగర్ - నెల్లూరు.
ఫోన్లు :- క్లినిక్ : 488, ఇల్లు : 1488

ఉత్తరక్రియలు



మా తండ్రి

దువ్వూరు బలరామరెడ్డిగారు

24-4-81 తేది శుక్రవారం పరమపదించిరి.

వారి కర్మక్రతువులు

6-5-81 తేది బుధవారం

కుడితిపాళెంలో మా స్వగృహమున

జరుగును.

—దువ్వూరు మురళీకృష్ణారెడ్డి

జనవాణి

తగుదునమ్మా అని ముస్తాబై బయల్దేరిన నటరాజుల్ని, కవితేజుల్ని మద్రాసు మహానగరవీధుల పాల్జేసిందిచాలక, ఈ అసమర్థ యాగానికి ఎవర్నో ఒకర్ని బలిపశువు చెయ్యడం ఎంత బాగుందండీ! ఏర్పాట్లలో జరిగిన 'లోపాల'కు ట్రావెల్ ఏజెంటట బాధ్యుడు. అడలేక పోతే మద్దెలోడు! అసలే మొత్తం తతంగం ఒక తప్పుల తడకకాగా, ఒక్క ట్రావెల్ ఏజెంటా నిందితుడు? అడుగడుగునా నిర్వాహకుల అసమర్థత, అవకతవకసాక్షాత్కరిస్తుంటే మహాసభలు మహాబాగాజరిగాయని తమకి తాము సర్టిఫికేట్లిచ్చుకోవడమేమిటి? తప్పులను ఎవరిమీదనో రుద్దడమేమిటి?

మహాసభలకు వెళ్ళిన 'తెలుగుబిడ్డలు' చీప్ రికార్డర్లు, చేతి గడియారాలతో తిరిగి వచ్చారంటే, పరిస్థితిం దేనిమీదనో అర్థమవుతూనేవుంది. 'ఈ పండితుల వుపన్యాసాలువినడానికా మేమునష్టపడి మలేషియాకు వెళ్ళింది!' అని ఒకయాత్రికుడన్న మాటలో నిజం లేకపోలేదు. వెళ్ళినవారు వెళ్ళినపని చూసుకునేవచ్చారు. వాళ్ళకూ తెలుగుమహాసభలకు ఏ సంబంధమూలేదు.

ఇంతకూ ఈ మహాసభలవల్ల తెలుగు సంస్కృతికి, లేదా తెలుగుజాతికి, లేదా తెలుగు భాషకు జరిగిన మేలేమిటో నిర్వాహకులు విస్పష్టంగా చెప్పాల్సివుందికానీ, ఇకమీదట తెలుగు మహాసభలు ఏడేళ్ళకోసారి జరపబోమని వాళ్ళే చెంపలు వేసుకున్నారు గనక అంతటితో వదిలెయ్యవచ్చు. ఐతే అమాట 'ఏడేళ్ళ'కి బదులు "ఏ దేశంలోనూ" అని సవరిస్తే మరింత బాగుంటుంది.

—'గోరా'

Roc. No. 76/81 Dt. 20-4-81

ఉదయగిరి గ్రామపంచాయితి

టెండరు నోటీసు

ఇందుమూలమున తెలియజేయునది ఏమనగా ఉదయగిరి గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన వస్తువులు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు తే 6—5—81 ది మధ్యాహ్నం 3 గంటలకు పంచాయితి కార్యనిర్వహణాధికారిచేగాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని స్వీకరించబడును. టెండర్లు అదే రోజు మధ్యాహ్నము 3-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరుదార్లు వాటి కెదురుగాచూపిన ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలయును. మిగిలిన విషయములు పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరము	ధరావత్తు
1.	ఉదయగిరి గ్రామపంచాయితీకి 1981-82 సంవత్సరమునకు కావలసిన 40 W స్ట్రీట్‌లైటు బల్బులు సప్లయిచేయుట (క్రాంప్టన్. లేక మైసూరు)	రు 50 లు
2.	ఉదయగిరి గ్రామపంచాయితీకి చెత్తలాగు బండి సప్లయిచేయుట	రు 50 లు
3.	ఉదయగిరి గ్రామపంచాయితీకి ఆర్. సి. సి. దస్తు బిన్నులు సప్లయిచేయుట (3'-0×3'-0×0-3")	రు 100 లు

N. B.:- చెత్త బండికి వివరము:. కొయ్యచక్రములు, బండి 2½ అ. వె., 6 అ. పొడవు, ఇంకురేకు తొట్టి 2½ అ. ఎత్తుగలది తయారుచేసి యివ్వుట.

యం. డి. ఇస్మాయిల్,

కార్యనిర్వాహణాధికారి ఉదయగిరి గ్రామపంచాయితి.

Roc No 35/81 Dated 29-4-81

ఇనమడుగు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

కోవూరు తాలూకా ఇనమడుగు గ్రామపంచాయితీయందు ఈ క్రింద కనబరచిన పనులు చేయుటకు తే 1-5-81 దిన సాయంత్రం 4 గంటలకు ఇనమడుగు గ్రామపంచాయితీ కార్యనిర్వహణ అధికారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును అదేరోజు సాయంత్రం 4-30 గం కు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు అర్జీతోటి పనికి ఎదురుగా చూపబడిన ధరావతు మొత్తమును చెల్లించి రశీదు జతపరచవలెను మిగతా విషయములు పంచాయితీ ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావతు మొత్తం
1)	అమ్మపాలెం గ్రామంలో తండివారి వీధిలో బోర్ పాయింట్ వేయుట	రు. 4200/-	రు. 210/-
2)	పంచాయితీకి 1981-1982 సం॥నకు కావలసిన 40 [W] బల్బులు మరియు 4 అడుగుల ట్యూబులైట్లు సప్లయి చేయుట	—	రు. 25/-
3)	1981-82వ సం॥నకు పంచాయితీకి అవసరమగు బ్లీచింగు పౌడరు సప్లయిచేయుట	—	రు. 25/-

కె. లక్ష్మీనారాయణ

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇనమడుగు గ్రామపంచాయితీ.

నెల్లూరు నలుచెఱగుల్లో

విమర్శకుడు

మంత్రులు : మేడే

విద్యామంత్రి శ్రీ జనార్దనరెడ్డి, న్యాయశాఖమంత్రి శ్రీ జి. అయ్యపరెడ్డి, శాసనసభ డెప్యూటీ స్పీకర్ శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి 1 తేది పాతుంగాలంవచ్చి, రాత్రివెళ్ళారు.

టౌను హాలు జి. వి. హాల్లో 'ఉపాధి హామీ పథకం' ప్రారంభోత్సవం. శ్రీ అయ్యపరెడ్డి అధ్యక్షతవహించిన ఆసభలో శ్రీ జనార్దనరెడ్డి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. తర్వాత కో. సెం. ప్రాంగణ ఆవరణలో ఐ. ఎన్. టి.యు సి. ఆధ్వర్యాన మేడేసభ. దీనికిముందు ఐ. ఎన్. టి.యు సి. కార్మికులు పెద్ద ఊరేగింపు జరిపారు. ఊరేగింపు, సభ బాగా జనసమ్మర్దంగా జరిగాయి. సభకు శ్రీ జనార్దనరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ అయ్యపరెడ్డి, శ్రీ ఈశ్వరరెడ్డి తదితరులు ప్రసంగించారు.

ఈసారి టౌన్లో మేడే ఉత్సవాలు ఉత్సాహతరంగా జరిగాయి. మంత్రులతో మేడేమీద గురిపెట్టి, పనిగట్టుకొని హైదరాబాదునుంచివచ్చి పాల్గొన్నారంటే గొప్పవిశేషమేకదా. లోగడ ఉదయం ఐ. ఎన్. టి. యు. సి., సి. ఐ. టి. యు. సి. పెద్దఊరేగింపులు జరిపాయి.

సి. పి. ఐ వారు మాత్రం ఈ 'గొడవ'ంతా పెట్టుకోకుండా లక్షణంగా ఒకయింటివాళ్ళయ్యారు. తమపార్టీ కార్యాలయానికి రైల్వేస్టేషన్ రోడ్డులో ఇంతకాలం బాడుగకున్న భవనాన్ని కొనుక్కొని మేడేనాడు ప్రవేశోత్సవం జరుపుకొన్నారు. సి. పి. ఐ కి జనబలం దూరమవున్నాఅయినా, ధనబలంమాత్రం బాగావున్నట్లుంది.

బారు విందు–కోర్టు సెలవులు

న్యాయవాదుల సంఘ వార్షిక విందు వినోదాదులు 25 తేదీన యథావిధిగా జరిగాయి, ఈసారి ముఖ్యఅతిథి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. పి. జీవన్‌రెడ్డి గారు. రాజ్యాంగంలో న్యాయవ్యవస్థస్థానం గూర్చి ప్రసంగించారు.

ఇటీవల మరణించిన నల్గురు న్యాయవాదుల చిత్రపటాలను నల్గురు న్యాయవాదులు ఆవిష్కరించారు. స్వర్గీయ బి. వంటీపరావు ఫోటోను శ్రీ ఎ. ఎల్. నారాయణరావు. స్వర్గీయ పి. రాజగోపాలరావు పటాన్ని శ్రీ పి. వి. రమణారెడ్డి. స్వర్గీయ కె. శంకరరెడ్డి చిత్రపటాన్ని శ్రీ ఎం. గోపాలాచారి. స్వర్గీయ కె. శ్రీనివాస మూర్తి రూపపటాన్ని శ్రీ మోచర్ల రామకృష్ణయ్య ఆవిష్కరించారు.

లాయరు కె. ఎ. సుబ్బారావుగారి షడ్రసోపేత విందు తర్వాత, యువ లాయర్లు హాగవేశారు– నాటకంలెండి.

o o o

జస్టిస్ జీవన్‌రెడ్డిగారు 'జమీన్‌రైతు' స్వర్ణోత్సవంగూర్చి విని, 26 తేది మా కార్యాలయానికివచ్చి సాదరంగా పలకరించి వెళ్ళారు.

o o o

జిల్లాకోర్టు, సబ్‌కోర్టులకు ఏప్రిల్ 28 తేది నుంచి వేసవి సెలవులు ప్రారంభమయ్యాయి. మున్సిఫ్‌కోర్టుకు 7 తేదినుంచి సెలవులు.

తిరిగి తెరిచేది జూన్ 8 తేది. ఆ నెల రోజులూ అడిషనల్ జిల్లాకోర్టు మాత్రం పనిచేస్తుంది.

విప్లవకారుని మరణం

ఒకనాటి విప్లవకారుడు శ్రీ దువ్వూరు బలరామరెడ్డి 24 తేది కుటీరపాకెంలో కన్నుమూశాడు. ఆయన వయస్సు 72.

చల్లారిన అగ్నిపర్వతంవంటివాడు బలరామరెడ్డి. స్వాతంత్ర్యోద్యమంతో ప్రారంభమైంది ఆయన రాజకీయజీవితం. 1930 ఉప్పుసత్యాగ్రహంలో మైపాడులో అరెస్టైన తొలిజట్టులో బలరామరెడ్డిగారు ఒకరు. తర్వాత 1932 ఉద్యమంలోకూడా జైలుశిక్ష అనుభవించాడు, అప్పట్లో ఆయనకు జైల్లో బెంగాలీ విప్లవకారులతో చెలిమికల్గింది. భగత్‌సింగ్ ప్రభావంతో ఆయన విప్లవకారుడయ్యాడు. భగత్‌సింగ్ స్థాపించిన హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీలో చేరాడు. అండమాన్ దీవుల్లో విప్లవకారుల్ని హింసించిన జైలు అధికారిని మద్రాసు సెంట్రల్‌స్టేషన్‌లో చంపడానికి ప్రయత్నించినవారిలో ఈయనకూడా వున్నారు. మద్రాసుబాంబు కేసుగా చరిత్రలో ప్రసిద్ధికెక్కిన ఆ సంఘటనలో బలరామరెడ్డితోపాటు దుంపి జగన్నాథం, రావి అప్పిశేషయ్య, గాదిరాజు కాశయ్య వింజమూరి బాలకృష్ణారెడ్డి, పట్నం బాలిరెడ్డికూడా వున్నారు. కేసు విచారణ తొమ్మిదినెలలు జరిగి, బలరామరెడ్డికి మూడేళ్ళు శిక్ష పడింది.

తర్వాత బలరామరెడ్డిగారు కమ్యూనిస్టుపార్టీలో చాలా కాలం పనిచేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ఎ. సి. మైత్రి, తర్వాత సంధుత్వంతో కాంగ్రెసుకు సన్నిహితులై, కొన్నాళ్ళు ఇందుకూరుపేట సమితి అధ్యక్షుడుగా కూడా వున్నారు, తర్వాత రాజకీయాలనుండి విరమించుకొని ప్రశాంతంగా జీవితం గడుపుతుండేవారు.



బలరామరెడ్డి మితభాషి. గంభీరుడు. ఆయన్నుచూస్తే ఒకనాటి విప్లవకారుడనిపించేది. అంత శాంతమూర్తి. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. శ్రీ ఆనం భక్తవత్సలంరెడ్డి ఆయనకు బావ.

—కొవర 8 ఎ సీలో



శ్రీ రంగనాథ పరబ్రహ్మణేనమః
శ్రీమతే రామానుజాయనమః

శ్రీ తల్పగిరి రంగనాథస్వామివారి పుష్పపల్లకి మహోత్సవము

ఆహ్వానము

8-5-81 శుక్రవారము ఉదయం 4 గంటల మొదలు 8 గంటల వరకు శ్రీ ఉదయవర్లకు శ్వేతచ్ఛత్రముతో జరుగుమల్లి వెంకయ్య అండ్ పార్టీ బ్యాండు వాయిద్యముతో సేవ ఉత్సవము

ఉభయకర్త : శ్రీ మాగుంట గోపాలరెడ్డిగారు

ఉదయం 8.30 గం. మొదలు మధ్యాహ్నం 12.00 గం. వరకు శ్రీ రంగనాథస్వామివారికి, శ్రీ ఉదయవర్లకు అష్టోత్తర శత (108) కలశాభిషేకము.

ఉభయకర్త : కొండేటి పార్థసారధిగారు

మధ్యాహ్నం 12.00 గం. నుండి 1.00 గం. వరకు తీర్థప్రసాదవినియోగములు. సాయంత్రం 6.00 గం. మొదలు 8.00 గం. వరకు దేవరాజులు అండ్ పార్టీ వారిచే నాదస్వర కచ్చేరి జరుగును.

8 గం. మొదలు 10.30 వరకు గాత్రకచేరి

శ్రీమతి టి. పద్మావతి. శ్రీమతి డి. శకుంతలమ్మ గార్లచే జరగును. పక్కవాయిద్యములు మద్రాసు వాస్తవ్యులు మృదంగం గణేశన్. వయొలిన్ చంద్రశేఖరంగార్లు.

రాత్రి 10.30 గం. శ్రీ రంగనాథస్వామివారికి పుష్పపల్లకి శ్రీ ఉదయవర్లకు సేవ ఉత్సవము వైభవముగా ప్రారంభమగును.

ఉభయకర్తలు : శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి, సుధాకరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి గారలు

తే 11-5-81 ది శ్రీ రంగనాథస్వామివారికి ఏకాంతసేవ; శ్రీ ఉదయవర్లకు చందనాలంకార సేవ జరుగును.

సాయంత్రము 7 గం. నుండి 12 గం. వరకు తంజావూరు వాస్తవ్యులు శ్రీ టి. కె. యస్. స్వామినాథన్, టి. కె. యస్. మీనాక్షి సుందరం గార్లచే గొప్ప నాదస్వర కచ్చేరి జరుగును. స్పెషల్ విద్వాన్ శ్రీ టి. ఆర్. గోవిందరాజపిళ్ళె మరియు శ్రీ టి. ఆర్. సుబ్రహ్మణ్యంపిళ్ళె గార్లు పాల్గొందురు.

కచ్చేరి అనంతరము 1.00 గం. నుండి 3.00 గం. వరకు శ్రీ స్వామివారికి రాజగోపురములో ఊంజల్ సేవ జరుగును.

ఉభయకర్తలు : శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి, సుధాకరరెడ్డి, శ్రీనివాసులురెడ్డిగారలు,

పాలకవర్గం
శ్రీ తల్పగిరి రంగనాథస్వామివారి
దేవస్థానము

కార్యనిర్వహణాధికారి.

మెఛేటి - "Machete"

(కలుపునాశని) (HERBICIDE)

వరిపంటలో కలుపును నిరోధించుటకు వాడండి - మెఛేటి

మెఛేటి :- వరి పైరునకు హానికలుగకుండ, ఊదర, గుడిపూరి, ఆకు, గడ్డి, వెడల్పాటి ఆకులకలుపు మొక్కలను, సమర్థవంతముగా నివారించును.

మెఛేటి :- కలుపు మొక్కలు భూమినుండిపైకి వచ్చేరాకముందే నశింపచేయును.

మెఛేటి :- వాడుటవలన కలుపు మొక్కలు పైరుకు కలిగించే 30 నుండి 50 శాతం నష్టమును అరికట్టి పైరు బాగా పెరుగుటకును అధిక దిగుబడులు పొందుటకు తోడ్పడును.


మెఛేటి :- వరినాటు నాటిన 4 రోజుల లోపల చల్లవలెను.

మెఛేటి :- 1లీటరు ద్రవమును 100-150 లిటర్ల నీటిలో కలిపి స్ప్రేయరుతో గాని, లేక 30 కిలోల తడిలేని పొడియిసుకలోగాని కలిపి చల్లవలెను,

తయారుచేయువారు :- మాన్‌శాంటో కెమికల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

పంపిణీదారు :- **రైతు డిపో** (రిజిస్టర్డు)

హెడ్ ఆఫీస్ : బారకాసు ఫోన్ : 556
బ్రాంచి : ట్రంకురోడ్డు ఫోన్ : 1556
నెల్లూరు - 524 001



మంత్రులకు ఎండకూడా వెన్నెలే!

రాష్ట్రమంత్రి శ్రీ ఎస్. జనార్దనరెడ్డి 16 తేదీనుంచి పదిరోజులపాటు జిల్లాలో తీరికగా మండుటెండల్లో ఊరూరూ తిరిగి వెళ్ళారు. విపరీతమైన ఈ మిడిమేళపు ఎండలలో ఆయన సమస్త కార్యక్రమాలు చూస్తే, జనార్దనరెడ్డిగారి దృష్టిలో ఎండే వెన్నెలగా కన్పిస్తుందేమోననిపిస్తుంది.

జనార్దనరెడ్డిగారి ఈ పదిరోజుల పర్యటన 16 తేది కౌలపల్లెలో అంబేద్కర్

మంత్రి జనార్దనరెడ్డి పదిరోజుల పర్యటన

జయంతితో ప్రారంభమై, 24 తేది జమీన్ రైతు వజ్రోత్సవంతో ముగిసింది. వివరంగా ముచ్చటించుకోవడం అలవయ్యేపనికాదు కాబట్టి, కట్టె, కొట్టె, తెచ్చెఅన్నట్లు పరిచెట్లు కోక తప్పలేదు.

16 తేది సభలు గతవారమే ఇచ్చాము. 16 తేది ఉదయం టి. వి. పల్లెలో కరవు సమీక్ష. జిల్లాలో కరవు పరిస్థితి అధ్యయనం చేయడానికి త్వరలో కేంద్ర బృందం రానున్నదని మంత్రి చెప్పారు. తర్వాత పాటూరు టి.వి. హైస్కూలు ప్రారంభోత్సవం. ఈ కార్యక్రమం తనకు చెప్పకుండా ఏర్పాటు చేశారని అలిగిన పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారుకూడా సభకు వచ్చారు. తర్వాత రాజుపాళెం మంచినీళ్ళకు కొళాయిలు. అన్నారెడ్డిపాళెం లైబ్రరీకి రిబ్బను కత్తిరించి జన్నవాడ వెళ్ళారు. అక్కడ టి.టి.డి. కట్టిన 20 గదుల ధర్మసత్రానికి రిబ్బను కత్తిరింపు.

ఎప్పుడో రెండేళ్ళ క్రితం కట్టినసత్రం ఇది. మంత్రివర్యుల సుహస్తాల ప్రారంభ దౌర్భాగ్యం లభించక తెరువు తెరవలేదు.

ఇన్నాళ్ళకు ఆ వరం ఫలించింది. ఈ సభలో దేవాదాయ మంత్రి శ్రీ పి. వి. చౌదరికూడా పాల్గొన్నారు. అక్కడున్న ఒక కళ్యాణమండపానికి చౌదరిగారు రిబ్బను కత్తిరించారు. దేవాలయం ట్రస్టుబోర్డు అధ్యక్షుడు శ్రీ సామంతు సుబ్బారెడ్డి మంత్రులను స్వాగతించారు. జన్నవాడ, పెనుబల్లి-కొండ మధ్య పెన్నలో రోడ్డు వేయించాల్సిందిగా శ్రీ జనార్దనరెడ్డి పి. వి. చౌదరిగార్ని కోరారు. జన్నవాడనుంచి ముల్లాయపాళెం గ్రంథాలయ ప్రారంభోత్సవం. అటునుంచి కోవూరులో విహారంగనర. ఈ సభలన్నింటిలో పెళ్ళకూరుకూడా వున్నారు.

17 తేది తూపిలిపాళెం గెస్ట్ హౌస్ ప్రారంభోత్సవం. ఇది రెండేళ్ళ క్రితమే కట్టింది; ఇన్నాళ్ళకు ప్రారంభించవలసింది. అక్కడినుంచి గంగపాళెం, సిద్ధగుంటపాళెం, కోడివాక, తిరుమూరు. రాత్రికి వాకాడు. 18 తేది పూర్తిగా వాకాడులోనే మకాం. 19 తేది ఉదయం వింజూరు, రామలింగపురం, వగదాల పల్లెలలో స్కూళ్ళు, రోడ్లు, హౌసింగ్ కాలనీలకు ప్రారంభోత్సవాలు. మధ్యాహ్నం నెల్లూరు. డాక్టర్ సి. ఆర్. రెడ్డి వార్షికోత్సవం. ఈ సభలో కీర్తిశేషులు మరుపూరు కోదండరామరెడ్డి సి. ఆర్. రెడ్డి గూర్చి ప్రసంగించారు, ఆయన్ను పంచాయతీరాజ్ కమీషనర్ శ్రీ ఎల్. మాలకొండయ్య సన్మానించారు.

20 సాయంత్రం వెంకటగిరి తాలూకా- బట్లకనుపూరు. అరిమేనపాడు వగైరా గ్రామాల్లో కార్యక్రమాలు చూసుకొని రాత్రికి వాకాడు చేరారు.

21 తేది, నేలపట్టుపక్షి కేంద్రం సందర్శించి, సూళ్ళూరుపేట సమితి సమావేశంలో పాల్గొన్నారు. మంటపీటి సభా నికి రిబ్బను కత్తిరించారు. సాయంత్రం నాయుడుపేట- నాలుగు లక్షలతో నిర్మించనున్న తాలూకాఫీసు భవన సముదాయానికి శంకుస్థాపించారు. జి.వ. బాలికలహైస్కూలుకు రిబ్బను కత్తిరించారు. తర్వాత బిరదవోలు, మనసూరు రాజుపాళెం తదితర గ్రామాలు వెళ్ళారు.

22 తేది మధ్యాహ్నంనుంచి గూడూరు తాలూకా. 4 గంటలకు గూడూరులో 'పట్టాభిషేకం', ఐదుకు చెన్నూరులో స్కూలు ప్రారంభోత్సవం; ఈ సభలో మంత్రిని ఏనుగెక్కించి, ఊరేగించారు. 7 గంటలకు గూడూరులో సదరన్ సిల్క్స్ ప్రొడక్ట్స్‌కు రిబ్బను కత్తిరింపు. పురికాట్ లేక్ విషయంలో చెలరేగిన ఆందోళనను ప్రస్తావించి జనార్దనరెడ్డిగారు ఇది చాల పెద్ద పరిశ్రమ, దీన్ని రాజకీయాలకు ముడిపెట్టకండి అన్నారు.

సదరన్ సిల్క్స్ (ప్రాంక్స్) శ్రీ ఎస్. వి. కృష్ణారెడ్డి కుమారుడు స్థాపించిన వ్యాపసాయిక పరిశ్రమ ఇది. జిల్లాలో

—కొరవ 8వ పేజీలో



కామాక్షితాయి దేవస్థానం ధర్మకర్త శ్రీమతి గుండ్రా రాజమ్మ 70 వేల విరాళంతో జన్నవాడలో నిర్మింపబడిన కళ్యాణ మండపానికి గత 18 తేది దేవాదాయశాఖమంత్రి పి. వి. చౌదరి ప్రవేశోత్సవం జరిపారు. చిత్రంలో దాత రాజమ్మ, మంత్రి జనార్దనరెడ్డి, పి. వి. చౌదరి, దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షుడు సామంతు సుబ్బారెడ్డి ప్రభృతులను చూడవచ్చు.

శ్రీ పెనుశిల నరసింహ స్వామి దేవస్థానము

పెంచలకోన

రాపూరు తాలూకా - నెల్లూరు జిల్లా

తలనీలాల విక్రయ వేలం ప్రకటన

పై దేవస్థానము తాలూకు కత్తిలు సమర్పించిన షుమారు పేయికిలోగ్రాముల తైలాల వారిగ ఏర్పరచబడిన కేశపీలాలు తేది 6-5-81 బుధవారం సాయంకాలం 4-00 గంటల నుండి నెల్లూరు రంగనాయకులపేటలో యున్న ఎండోమెంట్సు డిపార్టుమెంటు అసిస్టెంట్ కమీషనరుగారి కార్యాలయము వద్ద సైజువారిగ బహిరంగ వేలములో విక్రయించబడును.

సదరు వేలములో పాల్గొనదలచినవారు రు 1000/-లు ప్రథమ ధరావత్తు చెల్లించవలయును.

సదరు వేలములో గెలుపొందిన పాటదారులు వేలము పిలుపు పూర్తి అయిన వెంటనే ఖాయపరిచిన పాట మొత్తములో ఎరిశమ ధరావత్తుతోసహా ¼ వంతు మొత్తములో చెల్లించవలయును. ఇతర షరతులు వేలము సమయమున తెలియ పరచబడును.

సి. చంద్రహాస్

కార్యనిర్వహణాధికారి పెంచలకోన

ఆంధ్రప్రదేశ్ లో చేనేతకు చేయూత

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేనేతపనివారలకు అన్నివిధాలా సహాయం అందజేస్తోంది



ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి



ముఖ్యమంత్రి శ్రీ. టి అంజయ్య

సహాయ కార్యక్రమాల ప్రధాన అంశాలు :

- 1975-76 సంవత్సరంలో 1024 ప్రాథమిక చేనేత పనివారల సహకార సంఘాలు ఉండగా, అవి 1833 కు పెరిగాయి. ఈ సంఘాలలోని సభ్యుల సంఖ్య 2.25 లక్షల నుంచి 3.40 లక్షలకు పెరిగింది.
- చెల్లించబడిన వాటా ధనం రూ. 1 28 కోట్లనుంచి రూ. 5 58 కోట్లకు పెరిగింది. కార్య నిర్వాహక పెట్టుబడి ధనం రూ. 1.50 కోట్ల నుంచి రూ. 7.86 కోట్లకు పెరిగింది.
- వస్త్రాల ఉత్పత్తి విలువ రూ. 11.30 కోట్ల నుంచి రూ. 36 కోట్లకు 300 శాతం పెరిగింది.
- కొత్తగా చేపట్టిన జనతా వస్త్రాల ఉత్పత్తి 3.00 కోట్ల మీటర్ల స్థాయికి చేరుకుంది.
- ఎపెక్స్ నేత పనివారల సంఘాల వాటా ధనం రూ. 105 లక్షల నుంచి రూ. 606 లక్షలకు, కార్యనిర్వాహక పెట్టుబడి రూ. 1.95 కోట్ల నుంచి రూ. 12 50 కోట్లకు పెరిగింది.
- వస్త్రాల విక్రయాల విలువ 1975-76లో రూ 7.15 కోట్లు ఉండగా 1980-81లో రూ. 30 00 కోట్లకు పెరిగింది.
- 129 కొత్త విక్రయ కేంద్రాలు 3 కొత్త చేనేత విక్రయ శాలలు, 2 ఎగుమతి కేంద్రాలతోసహా మొత్తం 437 విక్రయ కేంద్రాలు పని చేస్తున్నాయి. వాటిలో చాలావాటికి ప్రభుత్వ సహాయం లభిస్తోంది.
- నేతకు ముందు, ఆ తర్వాత కావలసిన ప్రాథమిక సౌకర్యాలనుకూడా కల్పించారు.
- రాష్ట్రప్రభుత్వం రూ. 21.00 లక్షల పెట్టుబడితో 5 అదనపు అద్దకం యూనిట్లు, రు. 345 లక్షల ఖర్చుతో 60,000 నుంచి 80,000 మీటర్ల నూలుదారం, దాదాపు 20,000 మిశ్రమ లేదా కృత్రిమ దారం ప్రాసెస్ చేసే శక్తిగల మూడు పవర్‌లూమ్ యూనిట్లు నెలకొల్పారు.
- 4 స్థలాలు చిలువల మెర్సిరైజ్ యూనిట్లు, 8 స్క్రీన్ ప్రింటింగ్ యూనిట్లు, 2 మిని పవర్‌లూమ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పే కొత్త పథకాలను రూపొందించారు.
- రాష్ట్రంలో జనపనార పరిశ్రమలోని ప్రభుత్వ రంగ సంస్థ, సహకార సంస్థలు విదేశాలకు రూ 257 లక్షల విలువచేసే దుస్తులు, వస్త్రాలు ఎగుమతి చేశాయి.
- సహకార నూలు మిల్లుల దారం ఉత్పత్తి వార్షికంగా 25 000 బేళ్ళ నుంచి 45,000 బేళ్ల పెంచాయి. కొత్తగా మరో 6 సహకార నూలు మిల్లుల ఏర్పాటు చేయడంద్వారా ప్రస్తుత ఉత్పత్తి స్థాయిని రెండు రెట్లు పెంచాలని ప్రతిపాదించారు.
- రాష్ట్రంలో ప్రప్రథమంగా చిత్తూరు జిల్లాలోని సత్యవేడులో సహకార రంగంలో పాలిస్టర్ దారం తయారీ యూనిట్టును ఏర్పాటు చేస్తున్నారు.
- ఉత్పత్తిని విస్తరింపజేసి, నేతపనివారలకు మరింత లాభసాటి అయిన వేతనాలను లభింపజేసే లక్ష్యంతో ప్రభుత్వ సహాయంతో రు. 102.00 లక్షలపెట్టుబడితో మగ్గాల ఆధునీకరణ కార్యక్రమాన్ని అమలుజరిపారు.
- గత 5 నుంచి 6 సంవత్సరాల కాలంలో ఈ పరిశ్రమకు ప్రభుత్వ సహాయం 12 రెట్లు పెరిగింది. 1975-76లో చేనేత పరిశ్రమ అభివృద్ధికి ఒక కోటి రూపాయలకు తక్కువగా పెట్టుబడి ఉండగా 1980-81 సంవత్సరంలో ఈ మొత్తం 12 కోట్ల రూపాయలకు పెరిగింది.

ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత పనివారలకు ప్రభుత్వం సర్వవిధాలా గరిష్ట స్థాయిలో తోడ్పాటు, సహాయం అందజేస్తోంది.

ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌరసంబంధశాఖ డైరెక్టరు Lr. No. 17420/Advt/C1-3/81 Date 22-4-1981



మరణం : 23-4-79

శ్రీ పొన్నలూరు కోటారెడ్డి
దివ్యస్మృతికి

శ్రద్ధాంజలి

రెండు సంవత్సరములుఖింద నీవు
స్వర్గధామమునేరి నిస్వార్థశీల
కానుపించును నీ రూపు కనులకెప్పుడు
మరువజాలము కోటయ్య
కరుణ హృదయము

—అనపల్లి సుబ్బరామిరెడ్డి

మనవి

30-4-81 తేది ఉదయం నెల్లూరు జిల్లా పెద్ద్యాద్రి కులాల ఉద్యోగి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన జరుగవలసిన రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి శ్రీ గోకా రామస్వామి గారి అభినందన సభ అనివార్య కారణాల వలన రద్దయినది. ఆహ్వానితులు సహృదయంతో మన్నించ ప్రార్థన.

టి. తిరిపాలు
సంఘాధ్యక్షుడు

వసతి కావలెను

నెల్లూరు ఆంధ్రకేసరి నగర్ పోస్టు ఆఫీసును నెలకొల్పుటకు షుమారు 816 చ. అడుగుల విస్తీర్ణము గలిగి ఆఫీసుకు, క్వార్టర్సుకు వసతిగల భవనం కేంద్ర స్థానములో కావలెను. వివరములకు శ్రీ టి. ఎస్. రామచంద్రమూర్తి సీనియరు సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, నెల్లూరు-524001 ఫోను నెం. 81 వారిని సంప్రదించగలరు.

ఇల్లు అమ్మబడును

డోర్ నంబర్ 17/92 తిప్పరాజువారి వీధి (ఫారెస్టు ఆఫీసు ప్రక్కన)లో గల 40 అంకణముల స్థలములో 18 అంకణముల మిద్దె కట్టబడి అమ్మబడును. టౌను సెంటరులో అన్నిటికి దగ్గరగా యున్నది. వివరములకు :

ఆర్. రమేష్
17/92 తిప్పరాజువారివీధి - నెల్లూరు.

వేలంప్రకటన

నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకునకు చెందిన స్టాండర్డు 20 వాను LMV Omni Bus) A. P. N. 8969 తేది 11-6-1981 ఉదయం 11 గం. లకు బ్యాంకు ఆవరణమునందు వేలం వేయబడును. కొనదలచినవారు దరావత్తు క్రింద రూ. 6250/-లు బ్యాంకు యందు చెల్లించి వేలములో పాల్గొనవచ్చును. వేలము షరతులు బ్యాంకి కార్యదర్శిగారినుండి తెలుసుకొనవచ్చును. బ్యాంకు పనిచేయుకాలములో సదరు వ్యానును తనిఖీ చేసుకొనవచ్చును.

మ. వెం. కృష్ణారెడ్డి
కార్యదర్శి
నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు
నెల్లూరు.

స్వర్ణోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

అలంకరించారు చిత్రకారుడు ముని కుమార్. వాకిళ్ళనుండి ముంగిటిదాకా మామిడితోరణాల్లారు 'జమీన్ రైతు' కార్మికసోదరులు. ముంగిట విద్యుద్దీపాలతో ముఖ్యం ముగ్గులు పెట్టారు మా రామాఎలక్ట్రికల్స్ రామయ్య.

ఐదుగంటలంటే ఐదుగంటలే - గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం వచ్చారు. అంతకుముందే ఆచార్య రంగాగారు వచ్చారు; రెవెన్యూమంత్రి జనార్దనరెడ్డిగారు, చేనేతమంత్రి గోగినేని నాగేశ్వరరావుగారు, మంత్రితుల్యులు పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారు తదితరులు వచ్చారు. అప్పటికే మా ఆహూతులూ విచ్చేశారు. కళ్యాణ మంటపం కళకళలాడింది. అంత విశాలమైన సభాస్థలి కిటకిటలాడింది. ఊహకు మించినంత సంఖ్యలో వచ్చారు; అందరికి ఆసనాలు చాలకపోయెనే అని బాధపడవలసివచ్చింది.

పూర్ణకుంభంతో, మంగళతూర్యాలతో, పన్నీటి జల్లులతో, సుగంధపరిమళాలతో గవర్నర్ ప్రభృతులను సగౌరవంగా సాదరంగా స్వాగతంపలికి, వేదికమీదికి తీసుకువచ్చాము. వేదికపైన ఒకపైపు రామానాయుడుగారి చిత్రపటం, వెనుక యార్లయ్యేళ్ళ 'జమీన్ రైతు' సంపుటాల దొంతరలు. అలంకరణలు అంతే.

తొలుత 'జమీన్ రైతు' సంపాదకుడు శ్రీరామమూర్తి స్వాగతం. యాభయ్యేళ్ళ క్రితం ఏ పరిస్థితుల్లో రామానాయుడుగారు 'జమీన్ రైతు'ను ప్రారంభించిందీ వివరించారు. జమీందారీపాలనలో దుండగాలు, దురంతాలను ప్రతిఘటించటానికి, రైతాంగాన్ని మేల్కొల్పి సంఘటితపర్చడానికి పత్రిక అవసరమైంది. అప్పట్లో అన్ని పత్రికలూ జమీందార్లకు అనుకూలంగా వుండడంవల్ల జమీందారీ రైతు ఉద్యమ వార్తలను వెల్లడిచేయడంకోసమే 'జమీన్ రైతు'ను ప్రారంభించారు. అప్పట్లో జమీందారీ రైతు ఉద్యమం ఒక్కటే కాదు; దేశ స్వాతంత్ర్యోద్యమంకూడా 'జమీన్ రైతు'కు ప్రధాన విషయమైంది. అట్లా ఏకకాలంలో రెండు రంగాలలో "జమీన్ రైతు" పోరాటం సాగించాల్సివచ్చింది. అవిధంగా యాభయ్యేళ్ళనాడు, ఆనాటి ప్రజా సమస్యలకు అంకితమై "జమీన్ రైతు" బయల్దేరింది. ఆనాటినుండి జిల్లాలోని ప్రతి సమస్యకూ "జమీన్ రైతు" స్పందించింది; ప్రజాభిప్రాయాన్ని ప్రతిధ్వనించింది ఈ యాభయ్యేళ్ళలో లెక్కకుమించినన్ని విఘ్నాలెదురైనా, పత్రిక మొక్కవోకుండా నిలవగలిగిందంటే అది రామానాయుడుగారి సంకల్పబలమే ననుకోవాలి. పత్రికను సకాలంలో సక్రమంగా వెలువరించాలన్న దృష్టేతప్ప, మా సౌకర్యాలు, మా వసతులనేవాడూ మేము పట్టించుకోలేదు: 1946 లో జమీన్ రైతు భవనం కొన్నప్పుడు తగిలించినబోర్డే యీనాటికీ వుందంటే, కొత్తబోర్డు అలంకరించుకోవాలన్న ధ్యానం, ధ్యాసే మాకు కల్గలేదంటే అది పత్రికానిర్వహణమీద వున్న శ్రద్ధ. పత్రిక క్రమంగా వెలువడడం ఒక్కటే కాదు; పత్రికను ప్రజలకు సన్నిహితం చేయడం, ప్రజాభిమానాన్ని చూరగొనడానికి శాయశక్తులా కృషిచేయడం, వీటికి తోడు మా పాఠకుల ఆదరం- ఇవన్నీ కలసి ఈనాటి స్వర్ణోత్సవమవుతున్నాయి- అన్నాడు శ్రీరామమూర్తి.

తర్వాత "జమీన్ రైతు" పెద్దదిక్కు-ఆచార్య రంగాగారు రామానాయుడుగారి తైలవర్ణ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. చిత్రకారుడు శ్రీ దాశరథి వేశారు; చాలా చక్కగా చిత్రించారు. తర్వాత రంగాగారి ప్రసంగం. రంగాగారి వయసుల్లో తేనె ఊరుతుంది. ఆప్యాయంగా ఆదరంగా మాట్లాడారాయన. వేదికమీద కూడా 'జమీన్ రైతు జయంతి నా సొంతజయంతి' అని అనుకున్నారంటే. ఎంత ప్రేమ నిండి వుందాలి ఆయనగుండెల్లో! 'జమీన్ రైతులో నెల్లూరువారిని చూస్తున్నా' నన్నారంటే, ఎంత అభిమానం ఆ మాటల్లో! భారతీదేవి గారితోపాటు రామానాయుడుగార్నికూడా తనకు 'తోడునీడ'గా భావించారంటే, ఎంతటి అనుబంధం అది! దేశంలోని అన్ని జమీందారీల రద్దుకూ రామానాయుడే మూలకారకుడన్నాడంటే, ఎంత గౌరవం తన సహచరుడిమీద! "నాకు చాలామంది కుమారులున్నారు; వారిలో శ్రీ రామమూర్తి ఒకడు"ని అన్నాడంటే ఎంతటి ఆదరణ ఆయనలో!

తర్వాత "జమీన్ రైతు" స్వర్ణోత్సవ సంచికను బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు ఆవిష్కరించారు. వెంకటనారాయణరెడ్డిగారు "జమీన్ రైతు"తో ఓంప్రథమం నుండి గాఢమైన అనుబంధంకల్గివున్నవారు. 1930 లో పత్రిక ప్రారంభించినప్పుడు "వెంకటనారాయణరెడ్డిగారు, వేనాటి మునుస్వామిరెడ్డిగారు యిరవయ్యేనిమిది చందాదారులనుచేర్చి మొదలయ్యేని రూపాయలు తెచ్చి "నాచేతిలో పోశారు"ని; వారికార్యదీక్ష తనను ఉత్సాహపరచిందని రామానాయుడుగారే రాశారు. వెంకటనారాయణరెడ్డిగారు వెనుకటి తరానికి చెందిన రాజకీయనాయకుడు; జిల్లాలో జమీందారీరైతు ఉద్యమానికి ఆద్యులలో ఒకరు. 1937 ఎన్నికల్లో వెంకటగిరి జమీందార్లతోనే ఢీకొని శాసనసభకు ఎన్నికైన జిల్లా రైతునాయకుడు. తిరిగి 1946 లో శాసనసభకు పోటీలేకుండా ఎన్నికై, జమీందారీ రద్దుశాసనం కోసం అద్వితీయంగా పనిచేసినవారు. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ రాజకీయాలలో ఇమడలేక, రాజకీయాలనుండి విరమించుకొని, కోటబోలూరులో విశ్రాంత జీవితం గడుపుతున్నారు. 1946 లో 'జమీన్ రైతు' ట్రస్టు ఏర్పడ్డప్పుడు, దానికి తొలి అధ్యక్షుడు వెంకటనారాయణరెడ్డిగారే. 'జమీన్ రైతు' తొలిసంచికనుండి ఈనాటివరకు శ్రద్ధగా ఆసక్తిగా చదివే పాఠకుడాయన. అందుకే ఆయనచేత స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరింపచేశాము.

తర్వాత సందేశాలు, ఇదొలాంఛనం. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రులు, మంత్రులు, పాత్రికేయులు తదితరుల నుంచి వచ్చిన సందేశాల్లో ముఖ్యరాగాలను సహాయ సంపాదకుడు గోపాలకృష్ణ చదివాడు

అనంతరం చేనేతమంత్రి శ్రీ గోగినేని నాగేశ్వరరావు, కోస్తాంధ్ర అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి మాట్లాడారు. చాలాక్లుప్తంగా, సందర్భోచిత్యంతో శ్రీ నాగేశ్వరరావు రంగాగారి అన్నకుమారుడు కావడంవల్లనే కాదు, 'జమీన్ రైతు'కు సన్నిహితుడు; ఆయన రాజకీయ జీవితంమీద రామానాయుడు ప్రభావం, 'జమీన్ రైతు' సాహిత్యంతొలితనుంచి ఉన్నాయి,

తర్వాత జనార్దనరెడ్డి ప్రసంగం మెచ్చదలకు అనడంకాదుగాని, ఇటీవల జనార్దనరెడ్డి ప్రసంగాలన్నిటిలోనూ ఆదీ, 10 తేది జి. వ. హాల్లో సి. ఆర్. రెడ్డి జయంతి సభలో చేసిన ఉపన్యాసం చాలా చక్కగానున్నాయి; మనస్సుతో మాట్లాడినట్లున్నాయి. "అన్నిపత్రికలూ పట్టణాల వార్తలను పల్లెలకు చేరవేస్తుంటే, "జమీన్ రైతు" పల్లెవార్తలను పట్టణాలకు వరవరాచేస్తూంద"ని జనార్దనరెడ్డి అన్నది ప్రాంతీయపత్రికలన్నీ గమనించదగినమాట పల్లెలకు వార్తాగౌరవం కల్గించినప్పుడే ప్రాంతీయపత్రికలు సార్థకమవుతాయి; ప్రయోజనకరమవుతాయి.

యాభయ్యేళ్ళ సేవకు గుర్తింపుగా "జమీన్ రైతు"కు ప్రభుత్వం కాంస్యఫలకం యివ్వదలచిందన్నారు శ్రీ జనార్దనరెడ్డి ఇవ్వదలచడమేమిటి! ఇచ్చివేయించింది. స్వర్ణోత్సవ సభారంభానికిముందు - 4 గంటలకు-అస్థలంలో "స్వర్ణోత్సవ భవనా"నికి జనార్దనరెడ్డిగారు శంకుస్థాపన చేయడంకూడా జరిగిపోయింది దర్గామిట్టలో ఏ. సి. స్టేడియం ప్రాంతంలో అరఎకరా స్థలంయిచ్చారు. యాభయ్యేళ్ళుగా కాంగ్రెసును దుయ్యబడుతూ వచ్చినందుకు ప్రతిఫలంగా, ప్రతిఎన్నికల్లోనూ కాంగ్రెసును అండదండగా నిల్చినందుకు పారితోషికంగాను ఈనాటికి కాంగ్రెసుప్రభుత్వం 'జమీన్ రైతు'కు ఈ స్థలం యిచ్చింది.

నిమ్మగడ్డ లక్ష్మీకాంతరావు రుపపుడుడు, ఒకనాటి జ. రై. ఉపసంపాదకుడూ, ఈనాటికీ జ. రై. రచయిత శ్రీ చుండి జగన్నాథ గారికి శ్రీరామమూర్తి పూలమాలవేసి సన్మానించి కృతజ్ఞతాంజలి ఘటించారు

గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం ఆంగ్లోపన్యాసం చదివారు ఆయన పరిసంగం గంభీరంగావుంది; ఆయనకు తెలుగు తెలియదు; తెలుగు పత్రికలు తెలియదు. ఐనా తెలుగు జర్నలిజంగూర్చి చక్కనిప్రసంగం చదివారు. పాత్రికేయులందరూ శ్రద్ధతో అధ్యయనం చేయదగిన ప్రసంగం అది. "If one prefers to define news as history, facts thre are recorded with orderliness andc are exactness and power, attain a special significance అన్నారాయన. గమనించదగిన మాట ఇది.

ఇంకొకమాట వినండి. The real mission of a truly patriotic news paper is to fight the evils of the society; to ereate awareness of the problems around and to arouse public consciousnes towards achieving a better society. పత్రికలన్నీ ఆత్మవిమర్శ చేసుకోవలసిన వలుకు ఇది. ఈనాటి సామాజికావసరం స్థానిక వార్తాపత్రికలంటారాయన. స్థానిక సంఘటనలు సమస్యలను ప్రతిబింబించి, ప్రజలను చైతన్యవంతుల్నిచేసే బాధ్యత స్థానిక పత్రికలమీద వుందంటారు. "జమీన్ రైతు" స్వర్ణోత్సవం చేసుకోగల్గిందంటే అందుకు కారణం యాభయ్యేళ్ళవయస్సు మాత్రమేకాదనీ, కొన్ని ఉన్నతవిలువలు, ప్రజల అంశలకు విలువనివ్వడం కావడం, స్థాపకుల దీక్షాదక్షతలు ముఖ్యకారణాలని అన్నారు.

చివర్న ఉపసంపాదకుడు దేవేంద్ర ప్రసాద్ వందనాలు చెల్లించిన తర్వాత, శ్రీమతి విద్యుల్లత 'జనగణమన' తో సభ సమాప్తమైంది.

సభముగిసి గవర్నరు తదితరుల నట్లా సాగనంపి ఇట్లా తిరిగిచూసేసరికి మంత్రి శ్రీ చెవి కొండయ్యచౌదరి, ఆయనవెనకనే ఆర్డీసి ఛేర్మన్ శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదరాబాదరా వచ్చారు. ఇద్దరూ సభలో పాల్గొనవలసినవారు; సకాలంలో రావడానికి ప్రయత్నించారట. కాపీ కొండయ్యచౌదరిగారికి దారిపొడవునా అవాంతరాలేనట. దారిలో ఎక్కడా మంచి నీళ్ళనైనా కారుఆపకుండా హుటాహుటిని వస్తేనే అప్పటికి చేరామన్నారు. శ్రీనివాసులురెడ్డిగారు జిల్లాలోనే ఇంకేవే పోసభల్లో చిక్కుకుని, అన్నీ ఎంతత్వరగా పూర్తిచేసుకునివచ్చినాలిసా, ఆవేళయింపట. అదీ సంగతి.

మొత్తమ్మీద చాలాతృప్తిగావుంది. స్వర్ణోత్సవం ఇంత హుందాగా, ఇంత ఆహ్లాదకరంగా, ఇంత హార్దికంగాజరగడం చాలా ఆనందదాయకంగా వుంది. మొత్తం కార్యక్రమం ఒకటిన్నర గంటలో ముగిసిపోయింది; అప్పుడే అయిపోయిందా అనిపించింది. సిజంగానే జమీన్ రైతు'కు అదొక మరపురాని మధురానుభూతి. ★

పంచాంగం

భరణికార్తె

మే 10 తేది వరకు భరణికార్తె యుండును.

మే తిథులు

2 శని త్రయోదశి మ. 3-20 గం. వ
3 ఆది చతుర్దశి మ. 12-56 గం. వ.
4 సోమ అమావాస్య ఉ. 10-32 గం వ.
5 మంగళ వైశాఖశుద్ధ పాడ్యమి ఉ. 8-02 గం.వ, విదియ తె. 5-33
6 బుధ తదియ రా. 3-33 గం. వ.
7 గురు చవితి రా. 1-24 గం. వ.
8 శుక్ర పంచమి రా. 1-31 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి ★

ప్రకటన

నా భార్య యిడమకంటి లక్ష్మమ్మ తేది 17-4-81 జమీన్ రైతులో ప్రకటన యిచ్చినది. ఆ ప్రకటనలోని అన్నివిషయములు అబద్ధము. మా కుటుంబములో నేను తోటులకు సహకారసంఘమునకు బాకీయున్నాము. నేను మాకుటుంబమునకు ఉంచుకున్న య. 5-00 ట్లు ఐదు ఎకరాల మాగాణి భూమిలో కొంతపొలము అమ్మి పై బాకీలు తీర్చవలయునను ఉద్దేశ్యంతో ప్రయత్నము చేయుచుండగా నా భార్య కుమారుడు కలిసి పై బాకీలు ఎగవేయవలయునని షుమారు ఒక సంవత్సరము నుండి నామీద ఒత్తిడి చేయుచున్నారు. అందుకు నేను ఒప్పుకొనవందున మా కుటుంబములోని వారందరూ ఏకమై నన్ను సరిగాచూడక యిబ్బందుల పెట్టుచున్నారు నాకు త్రాగుడు జూదము వగైరా ఏలాంటి చెడ్డ అలవాట్లులేవు. నేను నాకు వున్న పొలమును అమ్మిగాని లేక కవులకిచ్చిగాని కుటుంబముమీద లోకులకు యివ్వవలసిన బాకీలు తీర్చవలయునని ఉద్దేశ్యముతో వున్నాను, నా భార్య కుమారుడు కలిసి అప్పులుఎగవేయవలయునను తలంపుతో నాపై అబద్ధపు ప్రకటన ఇచ్చినది నేను బాకీలు తీర్చుటకు పొలము అమ్మినను కవులకు యిచ్చినను నన్ను ఐద్దగించుటకు ఎవ్వరికి హక్కులేదు. నాకు తెలియకుండా మా కుటుంబములో ఏలాటి దాకీ చేసినను అడుమానముగాంచినను కవులకిచ్చినను అవి నన్ను బద్ధగించవు. వారే వాటికి బాధ్యులు నేను చేకబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు ఆటువంటివారు లోనగుదురు.

-యిడమకంటి నారాయణరెడ్డి

ఆర్గురి ఆత్మహత్యలు (6 పేజీ తరువాయి)

మంచే, అరటిపండ్లలో విషం అద్ది తిన్నట్లు స్పష్టంగా కనబడుతోంది. పైగా ఉత్తరానికి జాబు ఒకటుంది. దీన్నిబట్టి ఇది అందరూ కూడబలుక్కొని చేసినపనిగానే తేల్తోంది. ఐతే ఎందుకు చేశారన్నదిమాత్రం తెలి యడంలేదు. కనీసం ఈ మాట కూడా అందడంలేదు.

ఇన్నీ సమాధానాలు దొరకని ప్రశ్నలు. ఆత్మహత్యలని ఒక్క మాటలో కొట్టిపారెయ్యడం సులభమే. కానీ ఆ ఘోర సంఘటన వెనుక ఏ పరిస్థితుల ప్రోద్బలం వుందన్నది తేల్చాల్సిన బాధ్యతపోలీసులమీదవుంది. జాబు రాసినవా రెవరో తేలితే ఈ మిస్టరీ కొంతవరకు విడిపోవచ్చు.

ఏమైనా ఇంతటి దారుణ సంఘటన నెల్లూరు చరిత్రలో ఎప్పుడూ జరగలేదు.

నాలుగు హత్యలు— రెండు ప్రమాదపు చావులు— ఒక దోపిడి!

ఒకేరోజులో రెండుహత్యలు.21 తేది మధ్యాహ్నం చింతారెడ్డిపాలెంలో ఒకటి, సరిగా ఆదేసమయంలో సౌత్ రాజుపాలెంలో ఇంకొకటి. మరుసటిరోజే, 22 తేది టి. బి. ఆస్పత్రి ప్రాంతంలో ఒక హత్యజరిగిందట. ఇవిగాక, 23 తేది పెద్దచెరుకూరులో పెద్దఘర్షణజరిగి, ఒకరు చచ్చారట. ఈహత్యలవెనుక కక్షలు లేవు, కార్పణ్యాలులేవు; బలమైన కారణమేదీలేదు. స్వల్పవిషయాలమీద ఆవేశాలకులోనై తాత్కాలిక ఆవేశంలో జరిపిన దారుణాలుకావడమే విచిత్రం.

చింతారెడ్డిపాలెంలో 21 తేది మధ్యాహ్నం ఒంటిగంటప్రాంతంలో కాంతయ్య (22) అనేయువకుడు కన్నయ్య (20) అనే ఇంకొక యువకుడ్ని పొడిచి చంపాడట. వీరిద్దరూ బంధువులేనట; ఎదురెదురిళ్ళవాళ్లేనట. కాంతయ్య బంధువులకు చెందిన ఒకటిన్నర సంవత్సరం పసికందును కన్నయ్య ముద్దాడబోయాడట; ఆపాప ఏడ్చిందట అంతే కాంతయ్య గారిలో పౌరుషం ఎగదన్ని కన్నయ్య మీదకు ఎగబడ్డాడు. ఈలోగా ఇద్దరి తండ్రులూ రంగంలోకి దూకారట. ఆ ఘర్షణలో కన్నయ్యకు బలంగా దెబ్బతగిలిందట-అక్కడికక్కడే చచ్చాడట. ఇంకొక ఇద్దరికి దెబ్బలు - ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.

o o o

నెల్లూరుతాలూకా సౌత్ రాజుపాలెంలో గుమ్మడి రంగయ్య(23) అనే యువకుడ్ని గుమ్మడి మస్తాన్ (40) అనేబంధువు గొడ్డలితో నరికిచంపాడట. ఇదీ 21 తేది మధ్యాహ్నమే జరిగింది.

ఇక్కడా బలమైన కారణమేదీలేదు. యిద్దరూ పూటుగా తాటికల్లు బిగించారట. ఆ నిషాలో ఒకర్నొకరు తిట్టుకోవడం మొదలుపెట్టారట. చుట్టూ జనంకూడాచేరి వినోదంచూడడం ప్రారంభించారట. ఇంతలోకే ఏమైందోగాని, మస్తాన్ ప్రక్కనే వున్న ఇంటిలోకిపోయి గొడ్డలి తెచ్చి రంగయ్య తలమీద బాదాడట. అంతే, అతను అక్కడే గుటుక్కుమన్నాడట.

• • •

దర్గామిట్ట టి.బి. ఆస్పత్రి ప్రాంతంలో 22 తేది రాత్రి ఒక గుర్తుతెలియని యువకుడ్ని ఎవరో హత్యచేసి శవం ఆస్పత్రి ఆవరణలో పారేసిపోయారట. హతుడు మన జిల్లావాడుమాదిరిగా కన్పించడంలేదని, ఎవరో యాత్రికుడై వుండవచ్చునని పోలీసుల అనుమానం. చచ్చినవాడి గుర్తు తెలియలేదు;చంపినవారిఆచూకీ అసలేలేదు.

o o o

పీటన్నింటికంటే పెద్దచెరుకూరుహత్య ఘోరమైనది. గ్రామంలో కొందరు అరుంధతీయులు ఒక దున్నపోతును బలి పశువుగా వదలిపెట్టారట. అది తరచు పైర్లమీద పడడం, మనుష్యులను పొడుస్తూండడంతో ఆపూటికిచెందిన గవళ్ళ కులస్తులు దున్నపోతునుపట్టి ముక్కు తాడు పొడిచారట. అంతే బలికి వదిలినదానికిలా చేశారన్నమాట.

దాంతో ఇరువర్గాలకుమధ్య విద్వేషాలు రగుల్కొన్నాయట. మొన్న 23 తేది ఆ రగడ మరింత రాజుకొని ఇరువర్గాలవారు కొట్లాటకు తలపడ్డాయట. ఆ ఘర్షణలో నాసిన రమణయ్య (60) అనే గవళ్ళ కులస్తుడు చనిపోయాడట; ఇరువక్షాలలో ఆర్గురికి దెబ్బలుకూడానట.

o o o

ఈ హత్యలతోపాటు ఒక ఘోర ప్రమాదవార్తకూడావుంది, వినండి.

18 తేది ఉదయం కనుపర్తిపాడు రైల్వేలెవల్ క్రాసింగ్ వద్ద ఒక మోటారు సైకిలును, జి. టి. ఎక్స్‌ప్రెస్‌గుద్ది ఇద్దరు చనిపోయారట. ఆ ప్రమాదంకూడా భయానకంగా వుందిందని, మోటార్ సైకిల్ రైలుకంటే ఎత్తుగాఎగిరి దూరంగా విసిరి వేయబడిందని, మనుషులు తునకలు తునకలుగా కత్తిరించినట్లు అయ్యారని చూసినవారు చెబుతున్నారు. ఒళ్ళు జలదరింపచేసే దృశ్యమట అది.

ఈ ప్రమాదంలో రిటైర్డ్ ఫారెస్టు రేంజరు చీకోలు వెంకటకృష్ణయ్య, ఒక ఫారెస్టుగార్డు చనిపోయారు.

o o o

ఇవీ హత్యలు. ఇక దోపిడీలు.

నెల్లూరుతాలూకా సర్వేపల్లిలో మొన్న 18 తేది రాత్రి పెద్ద దోపిడీ యత్నం జరిగింది. అదృష్టవశాత్తు ఆస్తినష్టం అంతగా లేదు.

సర్వేపల్లికి చెందిన మంగలి కాంతమ్మ ఇంటిమీద రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఆరుగురు దండెత్తారట. తలుపుల చిలుకు పొడిచి తెరవబోయి విఫలమైనట్లున్నారు- కిటికీకమ్మిలు వంచి లోపల దూరారట. కొందరు లోపల, ఇంకొందరు వాకిట కావలానట.

లోపలకు పోయినవారు కాంతమ్మను తాళాలివ్వమన్నారట - ఆమె ఇవ్వలేదట. ఆమె అరవబోయిందట .నోరు మూస్తే చేయి కొరికిందట. ఈ గొడవకు చుట్టుపక్కలవారు లేచి గుమిగూడడంతో నాలుగు వేలరూపాయలు పెట్టి కొనబోయిన దొంగలు కనిపించి తోడుకొనిపోయారట. కాంతమ్మ మెడలోని మూడున్నర తులాల బంగారుదండ ఒకటి ఊడబెరుక్కొని పోయారట. అంతకు మించి నష్టమేమీలేదు ★

రిజర్వేషన్లు (6వ పేజీ తరువాయి)

హరిజనులకు, 77 గ్రామ పంచాయితీలు గిరిజనులకు రిజర్వ్‌చేశారు. అన్ని పంచాయితీలకు వార్డుల విభజన ఈరోజు (1తేది) పూర్తయింది. ఇక ఎన్నికలు జరగడమే తరువాయి.

ఎన్నికలకు మే 7 తేది నోటిఫికేషన్ జారీచేస్తారు. నామినేషన్లకు తుదిగడువు 15 తేది, 16 తేది నామినేషన్ల పరిశీలన. ఉపసంహరణకు మే 18తేది మధ్యాహ్నం 3 గంటలవరకు గడువు. 22 తేది లోపల అర్హులైన అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తారు.

పోలింగు మే 27 తేది ప్రారంభమవుతుంది. సమితుల వారీగా 29 31. జూన్ 2, 4 తేదులలో పోలింగు జరుగుతుంది. ఇదీ ఎన్నికల కార్యక్రమం. ఇక రిజర్వేషన్లమాటకొస్తే సమితులవారీగా రిజర్వు చేయబడిన గ్రామాలివి.

గిరిజనులకు

ఇందుకూరుపేట:

రాముడుపాలెం, పున్నూరు, నెల్లూరు బిట్ I మల్లికార్జునపురం, నవలాకుల తోట.

వెంకటాచలం:

కొండ్లపూడి, లక్ష్మీనరసింహపురం, సర్వేపల్లి బిట్ I, అనికేపల్లి, బుజబుజనెల్లూరు, ఈదగాలి.

పొదలకూరు:

నేదురుపల్లె, జాలాతీరావుపేట, ఎనమదల, పులికొల్లు, గొల్లపల్లి.

రాపూరు:

కొమ్మిపాడు, రాజుపాలెం, సంతురాత్రి, తోగిపల్లె, పంగ్లూరు, లింగసముద్రం.

ఆత్మకూరు :

చింతలపుత్రి, కంద్రిగ, లింగంగుంట, ఆత్మకూరు, చౌటభీమవరం.

గూడూరు :

పోటుపాలెం, దివిపాలెం, ఎగువరాజుపాలెం.

కోట :

అక్కంవారిపల్లె, సిద్ధవరం, పూడి రాజు దొరువు, వెళ్ళకూరు, వల్లిపేడు, విదిగుర్తి.

వెంకటగిరి :

కోటపాడు, కుర్జిగుంట, వీరకుమారయాచసముద్రం, కొట్రగుంట, వెల్లంపల్లి, సిద్దగుంట, పెరిమిడి.

సూళ్ళూరుపేట :

శ్రీదనమల్లె, మంగా నెల్లూరు, కొత్తపల్లె, పోలిరెడ్డిపాలెం, ఉగ్గుమూడి.

నాయుడుపేట :

అనకపోలు, ఆనెపూడి, చింపత్తూరు, మేకలపూడి, జాష్వంపాలెం, పిసురుపాడు.

కోవూరు :

నాయుడుపాలెం, దామేగుంట, గంగవరం, చౌకచర్ల.

బుచ్చిరెడ్డిపాలెం :

గాంధీజనసంఘం, పవ్వేరు, అల్లూరు, పురిడి.

కావలి :

సిరిపురం, ఉమామహేశ్వరపురం, అల్లిమడుగు, మునునూరు.

వింజమూరు:

కేసవరం, లక్ష్మీపురం, దూబగుంట, తూర్పురొంపిదొడ్ల, రావులకొల్లు.

ఉదయగిరి :

గనినేనిపల్లె, పబ్బులేటిపల్లె, నెమళ్ళదిన్నె, దాసోలు, గుండుపల్లె, భైరవరం.

మొత్తం 77 స్థానాలు.

హరిజనుల స్థానాలు

ఇందుకూర్పేట:

జంగంవారిదొరువు, ఇస్కపాలెం, తోటపల్లి, చింతారెడ్డిపాలెం, పింతోపు, విలుకానిపల్లె, చిన్నచెరుకూరు, సిదిముసలి.

వెంకటాచలం:

తిరుమనవ్వపాలెం, చెరుకుమూడి, పైనాపురం, కంచేపల్లి, సర్వేపల్లి బిట్ IV, పల్లూరు, కట్టువపల్లె, దొంతలి, వెంకనపాలెం.

పొదలకూరు :

బ్రాహ్మణపల్లె, ప్రభగిరిపట్నం, బద్దెవోలు, పారిచర్లపాడు, కోటతీర్థం, నందివాయ, తోడిగాడు, రావళ్ళ ఎర్రగుంటపాలెం.

రాపూరు :

తూమాయ, తిప్పిరెడ్డిపల్లె, పొక్కందల, చీకవోలు, వాగణం, ఏపూరు, తోరేపల్లె, తోరేగుంట, గులించెర్ల.

ఆత్మకూరు :

నారంపేట, బట్టేరుపల్లె, సంగుపల్లె, బట్టేపాడు, వరికుంటపాడు, కొండమీద కొండూరు, సుబ్బారావుపాడు, బెకుముపల్లె, కోలగట్ల.

గూడూరు:

బూదరగాలి, కొత్తపాలెం, వెదిచర్ల, తదిమేడు, కందలి, కొండగుంట.

కోట.

రెడ్డిపాలెం బిట్ II, వాంపేరు, కొండూరు, కర్లపూడి, వల్లంపల్లె, బాలిరెడ్డిపాలెం, వరగాటిపల్లె, పంజివాక, నెల్లపూడి, పొన్నపోలు.

వెంకటగిరి:

చిన్నన్నపేట, శ్రీపురం, పారవోలు, ఉప్పరపల్లె (దంరపోలు). హస్తకావేరి, పెరిమిటవరం, ఇనుగుంట, భైరవరం.

సూళ్ళూరుపేట:

కాదలూరు, వర్లూరుపాడు, గోపాలరెడ్డిపాలెం, చేవిగుంట, ఇకుపూరు, మిజారు, మన్నెముత్తేరి.

నాయుడుపేట:

ముమ్మారెడ్డిగుంట, పెన్నేపల్లి, విన్నమాల, పెళ్ళకూరు, పూనుబాక, వెంకటరెడ్డిపాలెం, అగ్రహారం, అరవ పెరిమిడి, మనవాలి.

కోవూరు :

దక్షిణహరిజనవాడ, వేగూరు, వెంకటపురం, అన్నారెడ్డిపాలెం, మానేగుంటపాడు, చెర్లోపాలెం.

బుచ్చిరెడ్డిపాలెం :

వెలిచెర్ల, శీరంగుంట, చెల్లాయపాలెం, సిద్దీపురం, పందేరు, కాకయగొల్ల, తరుణవాయ.

కావలి :

కోవూరుపల్లె, బొమ్మలపాలెం, లక్ష్మీపురం, కమ్మవారిపాలెం, మద్దూరుపాడు, గౌరవరం.

వింజమూరు :

మరిగుంట, ఎరుకలరెడ్డిపాలెం, గుడ్లదొన, సూర్యారు, రంగసముద్రం, ఊటుకూరు, జనార్దనపురం, గానుగపెంట, దుండిగం, గట్టుపల్లె.

ఉదయగిరి :

పుల్లాయపల్లె, నెల్లటూరు, వాగినేనిగుంట, చినవాగంపల్లె, పడమటినాయుడుపల్లె, ఏపిలగుంట, బ్రాహ్మణపల్లె, కంపసముద్రం, ఖావర్‌పూర్, గుర్విడి.

మొత్తం 122 గ్రామ పంచాయితీలు.

సమితులలో కోవూరు గిరిజనులకు, వెంకటాచలం, వెంకటగిరి హరిజనులకు రిజర్వు చేశారు. ★





చదలవాడ సోదరులచే వారి తండ్రిగారి జ్ఞాపకార్థం నిర్మించబడిన చదలవాడ వెంకటసుబ్బయ్య ప్రాథమిక పాఠశాలను ఏప్రెల్ 22 తేది గూడూరు తాలూకా చెన్నూరులో ప్రారంభించిన సందర్భంలో గజరాజుచే ఆహ్వానించబడి వూరేగింపబడిన మనమంత్రి జనార్దనరెడ్డి చదలవాడ వెంకటేశ్వర్లు.

ఉత్తమ తరగతి టైలరింగుకు
అన్నిరకముల రెడీమేడ్ దుస్తులకు
విచ్చేయండి!

భరణీస్

18/14 మేదపీద
ట్రంకురోడ్డు-నెల్లూరు
షరా: టెరీన్ ప్యాంట్ బిట్లు
పాలిస్టర్ షర్టింగ్ లభించును
ఫోన్: 414

కృతజ్ఞతలు

నెల్లూరు, పత్తేఖాన్‌పేట, పూసల పాళెంలో 20 మందికి మాజీ కౌన్సిలర్ శ్రీ గారం కోటయ్యగారి సహకారంతో పత్తేఖాన్‌పేట స్టేట్ బ్యాంకి మేనేజరు ద్వారా ప్రతిసభ్యునికి రు. 300 లు చొ॥ పూసం గాజాల వ్యాపారంకుగాను అప్పుగా ఇప్పించినందులకు వారికి మా కృతజ్ఞతలు తెలుపుచేయుచున్నాము.

నెల్లూరుజిల్లా పూసల సంఘం.

నెల్లూరు డి. ము. కోర్టులో
O. S. No. 152/81

టొబాకో బోర్డు ఇండియా, గుంటూరు, వారి సెక్రెటరీ -వాది
కంకణాల రామమోహనరావు వగైరా.-
-ప్రతివాదులు

3. కంకణాల సాంబశివరావు (సన్ ఆఫ్ మల్లయ్య) అనువారికి.-

ఈ నెంబరున వాది మీమీద 3885-19 రూపాయలు రాబట్టుకొనుటకు దావా వేసి యుండిన మీకుగాను అక్షేపణలను 6-6-81 తేదీ ఉదయం 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకొనేది. లేనియెడల మీ పరోక్షమున డిక్రీచేయుదురని తెలుపడమైనది.

—జె. సి. ఎస్. అమర్‌నాథ్
వాది అడ్వకేటు

నెల్లూరు డి. ము. కోర్టులో
O S. No. 156/81


టొబాకో బోర్డు ఇండియా, గుంటూరు, వారి సెక్రెటరీ -వాది
మద్దిపూరి రాఘవులు వగైరా
-ప్రతివాదులు

1. మద్దిపూరి రాఘవులు (సన్ ఆఫ్ కోటయ్య), 3. కోదారి కోటలింగం (సన్ ఆఫ్ నాగయ్య) అనువారికి.

ఈ నెంబరున వాది మీమీద 5812-80 రూపాయలు రాబట్టుకొనుటకు దావా వేసి యుండిన మీకుగాను అక్షేపణలను 4-5-81 తేదీ ఉదయం 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకునేది. లేనియెడల మీ పరోక్షమున డిక్రీచేయుదురని తెలుపడమైనది

—జె. సి. ఎస్. అమర్‌నాథ్
వాది అడ్వకేటు

No. 1 Bestseller in just 2 years
JOHNSON
MIXER-GRINDER



JOHNSON
Dealers
Phone: 9428
STEREO SOUNDS

అందమైన అచ్చు పనులకు
సారథి ప్రింటర్స్
ఉడ్డవారిపేది - నెల్లూరు.1

పవర్ టిల్లర్ అమ్మకం

మిట్సుబిషి 8-0 హెచ్. పి. ట్రాక్టర్ రోటరీతోసహా మంచి రన్నింగ్ కండిషన్‌లో నున్న పవర్ టిల్లర్ అమ్మబడును.

- వివరములకు -
కొండూరు సుబ్బారావు
(పొట్టి ఇన్నుపల్లి గ్రామం)
నెల్లూరు జిల్లా

ముఖ్య గమనిక

నెల్లూరు టౌను ఏరియాలలో గంటు కట్టుబడి బిల్డింగులు, ఇండ్లకు, ఫ్యాక్టరీలకు ఉపయోగపడు స్థలములు మరియు మెట్ట, మాగాణి భూములు అమ్మదలచినవారు, కొనదలచినవారు మరియు వ్యాపారమునకు సంబంధించిన షాపులు గుడ్‌విల్స్ పద్ధతిలో గాని విక్రయ పద్ధతిలోగాని మాతో ఫోన్ల ద్వారాగాని స్వయముగాగాని మా అత్రను సంప్రదించండి.

వి. రామయ్య
C/o. V. R. Tailors
16/448, అత్తితోట అగ్రహారం
నెల్లూరు - 1

ప్రకటన

ఈద కంద్రిగలో సర్వే నెం. 126 లో ఎ. 1-38 ట్లు భూమిన్ని అందులోవున్న మిత్తి ఇండ్లన్నూ, పెంకుటిల్లు బావిన్నీ, చెట్లు వగైరా పెద్దాయి పురంధరరెడ్డిగారు 15-3-80 తేదిన నాపేరటకి 46000/- లకు ఖరారుచేసి స్టాంపుమీద విక్రయ అగ్రిమెంటు వ్రాసి యిచ్చిరు. 5,000/-లు అడ్వాన్సు తీసుకొని దరిమిలన సహా 16-6-80 తేదిన రు. 2000/- లున్నూ తే 19-6-80 దిన రు. 1000-/లన్నూ తే 27-7-80 దిన రు. 5000/- లున్నూ క్రయ ధనములోకి తీసుకొనియున్నారు. కొరవ క్రయ ధనం రు. 33000-/లు మాత్రాం యివ్వవలసియున్నది. సదరు ఆస్తి ఆయన Fisheres Depat. [మత్స్యశాఖ] కు బాకీగకుయిచ్చియున్నందున నాకు వారిచేత ఖాళీచేయించి స్వాధీనము ఇప్పించుటకు అతనికి యింతవరకు స్వాధీనము కానందున మరిన్ని అతను కొరవ క్రయ ధనంమీద 18% వడ్డీ అక్రమంగా అడుగుతున్నందున ఇంతవరకు అవిక్రయం పూర్తికాకపున్నది. పురంధర రెడ్డి నాకు ఇప్పుడు అక్రమంగా నన్ను తప్పించి ఇతరులకు విక్రయం చేయవలెనని దురుద్దేశముతోను పెద్దుతర రావచ్చునని దురాశతోను కరపత్రములువేయించి పంచిపెట్టించి యున్నారు. అందులో నాపేరు పరిహరించక తాను నావద్ద తీసుకొనియున్న మొత్తము పరిహరించక మళాబావముగా తనలోపము లేనట్లుగా అగ్రిమెంటు తాను రద్దు పరచినట్లుగా ప్రకటించుకొనియున్నారు.

ఆప్రకటన సంగతులు వాస్తవములు కావు. నా అగ్రిమెంటు రద్దుకాలేదు. నేను కొరవ క్రయధనం చెల్లించి విక్రయించుకొనుటకు సిద్ధముగాయున్నాను. పురంధరరెడ్డి దుష్ప్రచారములకు లోనై ఎవరైనను అతనితో బేరసారములు సాగించిన యెడల అట్టివారు నష్టపోవలసినదే గాని నా విక్రయ అగ్రిమెంటుకు ఎంత మాత్రం భంగం కలుగనేరదని యిందు మూలంగా అందరికీ తెలియచేయుచున్నాను.

ఇట్లు
పాలా లక్ష్మమ్మ
ఈద కంద్రిగ



స్వర్ణోత్సవ వేడుకలను తిలకిస్తున్న "జమీన్ రైతు" సిబ్బంది.

ప్రసంగాలు

[4వ పేజి కొరవ]

ప్రీతి, అందులో యుగంధరునివంటి వారంటే. దేశభక్తులు, దేశసేవకులు, సంఘసంస్కర్తలమీద ఆయనకు అపారమైన గౌరవం.

"దేశంలోని జమీందారీలన్నీ రద్దుకావడానికి రామానాయుడే మూలకారకుడు. అనాడు జమీందారీ ఉద్యమానికి ఒక ఆయుధంగా 'జమీన్ రైతు' పత్రికను ప్రారంభించాము. అనాటినుంచి సాగుతూవుంది. తర్వాత శ్రీరామమూర్తి పత్రికకు నవరసాలనింపి నడుపుతున్నాడు. నాకు చాలా మంది కుమారులున్నారు. వారిలో శ్రీరామమూర్తి ఒకడు. నేను "వాహిని" పత్రిక పెట్టినా, "జమీన్ రైతు"కూడా నాదే. రామమూర్తిని ఎం. ఎల్. సి చేసినందుకు నేనుసంతోషించినా, తనను ఎం. ఎల్. సి ని చేసినవారినికూడా రామమూర్తి విమర్శించాడు.

"శివారెడ్డి పద్యాలు చదువుతాము. మా రామానాయుడు 'మాకొద్దీ జమీందారీ బొందు' అని పాడినాడు. ఆయనలో భాగమే శివారెడ్డి."

నియంతృత్వంతో పోరాడాలి!

'జమీన్ రైతు' స్వర్ణోత్సవ సంచికను ఆవిష్కరించిన శ్రీ బెద్దెపూడి వెంకట నారాయణరెడ్డి.

"ఈ జిల్లాలో జమీన్ రైతుల కష్టాలు తీర్చడానికి స్థాపించబడిన పత్రిక 'జమీన్ రైతు'. అనాడు జమీన్ రైతుల కోసం పత్రిక ప్రారంభమై, దేశస్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకొని నడిచింది. రామానాయుడుగారికి అండగావుండి, పత్రిక నిర్వహించడంలో జీవితాంతం కృషిచేసిన సారధిగారు యిప్పుడు లేకపోయారే అని నాకు బాధగావుంది.

"జమీన్ రైతుకు నా మనవి ఒక్కటే. నియంతృత్వంతో పోరాడిన పత్రికయిది. ఇప్పుడు మళ్ళీ దేశం నియంతృత్వం వైపు పోకుండా కృషిచెయ్యాల్సినబాధ్యత ఈ పత్రికమీద వుంది."

ప్రజల పత్రిక

చేనేతమంత్రి శ్రీ గోగినేని నాగేశ్వరరావు. "అనాడు 'జమీన్ రైతు' జమీందారీ రైతుఉద్యమంలో, స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖపాత్ర వహించింది." ప్రగతిశీల శక్తుల తరఫున పోరాటం సాగించింది. జమీందారీలు రద్దయిన తర్వాత, దేశ స్వాతంత్ర్యం సిద్ధించినతర్వాత, ఆర్థిక స్వాతంత్ర్యంకోసంకూడా పత్రిక కృషి చేస్తుంది. ఈ పత్రికను ప్రజల పత్రికగా తీర్చిదిద్దారు, తొలుత రామానాయుడుగారు, ఇప్పుడు శ్రీరామమూర్తిగారు."

జిల్లాకు గర్వకారణం

కోస్తాంధ్ర అభివృద్ధిమండలి అధ్యక్షుడు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి.

"జమీన్ రైతు పత్రిక ఈ జిల్లాకే గర్వకారణం. రామానాయుడుగారు ప్రారంభించిన ఈ పత్రిక యాభయ్యేళ్ళపాటు నిర్విఘ్నంగా కొనసాగడం చాలా ముదావహం. ఈ యాభయ్యేళ్ళలో కొన్నికోట్ల మందిని ఈ పత్రిక ప్రభావితం చేసింది. 'జమీన్ రైతు' ఇంకా శక్తివంతంగా, వంద సంవత్సరాలు జీవించి, శతజయంతి జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" ★

గవర్నరు ఆశీస్సులు

(4వ పేజి కొరవ)

విషయమైనా, లేక స్థానికవార్తే అయినా, పాఠకుల నిష్పాక్షికమైన అభిప్రాయాలకు అవకాశంకల్గించే చర్చావేదికగా వారపత్రికలు పని చేయాల్సివుంది। అట్లా పాఠకులమీద అవి ప్రగాఢ ప్రభావం కల్గించగల్గాలి.

ప్రజాస్వామ్య పటిష్టతకు, స్థానిక ప్రజా విజయసాధనకు దోహదంచేసేందుకు ప్రజాభిప్రాయాన్ని రూపొందించటంలో వారపత్రికలు అమూల్యమైన సేవచేసే అవకాశంవుంది. చక్కగా తీర్చిదిద్దిన వారపత్రిక ప్రజాభిప్రాయాన్ని మలచడంలో సఫలం కాగలదు. వారపత్రికలకు వార్తాంశాలైన స్థానిక సంఘటనలు, పరిస్థితులు, స్థానికసంస్థలు వ్యక్తుల కార్యకలాపాలమీద ప్రజాభిప్రాయాన్ని రూపొందించడంలో సమగ్రమైనకృషి జరపవచ్చు. వారపత్రికలు చాలామటుకు తమ పాఠకులకు, ప్రజలకు పరిమితమై వుంటాయిగనుక, ప్రజలను విజ్ఞానవంతులను చేయాలనేషుద్దేశంతో నిర్వహించబడాలి. అభివృద్ధిచెందుతున్న "అభివృద్ధిపరమైన పత్రికారచన" (Development Journalisam), అనే కొత్తప్రక్రియతో. వారపత్రికలు వైజ్ఞానిక సాంకేతిక భావాలను అనువదించ చేస్తూ, సాంఘిక ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తూ, ప్రాంతీయాభివృద్ధిని వేగిరపరచవచ్చు. అదేరంగా ప్రభుత్వమూ, ప్రజల అభిప్రాయాలకు ప్రచారం యివ్వవచ్చు. అంటే, పత్రికలు ఎవరికో ఒకరికి బాకా పూదాలనికాదు నాపుద్దేశం. ప్రభుత్వ విధానాలను అవి స్వేచ్ఛగా విమర్శించవచ్చు; ఐతే అవి సర్వ హుందాగాను, నిర్మాణాత్మకంగాను, స్వయంవిధిత కర్తవ్యనిష్ఠా యుతంగాను వుండాలి.

ఈనాడు రకరకాలపత్రికలు- లెక్కకు మించినవి- వెలువడుతున్నా, పాఠకులు తమకు ఏమికావాలో అది అందించే పత్రికలనే కోరుకొంటున్నారు. ఐనా, పత్రికల స్థాయి, అవి అందించే వార్తలస్థాయి, ఆ వార్తల ఔచిత్యావసరాలు- పేటి ని బట్టి పత్రికల ప్రాచుర్యం ఆధారపడి వుంటక తప్పదు. నేడు మనకు కావలసింది. సామాజిక సాంస్కృతిక రాజకీయ ఆర్థిక విలువలకు కట్టుబడి, వాస్తవికమైన నిష్పాక్షికమైన వస్తుగతమైన వార్తానివేదనతో పాఠకుల బుద్ధివికసనానికి దోహదం చేయగల్గే వారపత్రికలు.

ఆటువంటి సత్సంప్రదాయానికి 'జమీన్ రైతు' వారితీయగలదని ఈ స్వర్ణోత్సవం సందర్భంగా నేను ఆశిస్తున్నాను. వారపత్రికలు మరింత ప్రయోజనకరమైన, శక్తివంతమైన,సృజనాత్మకమైన ఒక కొత్తవిధానంలో నడిచేందుకు, లక్షలాది గ్రామీణ ప్రజలకు గ్రామీణ వార్తలను లోకానికి అందచేసే ప్రయత్నం మరింత ఎక్కువగా జరగగలదని ఆశిస్తాము.

చివరగా, మరొకసారి స్వర్ణోత్సవ సందర్భంగా 'జమీన్ రైతు'కు నా హార్దిక అభినందనలు తెలియచేస్తూ, ఈ పత్రికకు ఉజ్జ్వలభవిష్యత్తుకలగాలని ఆశిస్తున్నాను". ★

కృష్ణా క్లినిక్

మద్రాను బస్టాండు ఎదురుగా (మత్స్యాన్ కొట్ల ప్రక్కన) నెల్లూరు.

మద్రాసుకు చెందిన అనుభవజ్ఞులైన చర్మవ్యాధి నిపుణులు ప్రతి శనివారం సాయంత్రం 6 గంటలనుంచి రాత్రి 9 వరకు మా క్లినిక్‌లో చర్మరోగులను పరీక్షించెదరు.

రోగులు క్లినిక్‌లో ముందుగా అపాయింట్‌మెంటు తీసుకోవలెను.

డాక్టర్ ఎం. శ్రీధరరావు. ఫోన్: 2233.

రైతాంగానికి తోడునీడవై మండలానికి అండదండవై...

ఎల్లై దాటిన పిన్ను
వలబై దాటిన నేను
ఏమని ఆశీర్వదింతును!
ఎలా అభినందింతును!
ఆశీర్వదించే వయోవృద్ధత లేకున్నా
అభినందించే జ్ఞానవృద్ధత లేకున్నా
ఆత్మీయతను పురస్కరించుకొని
ఆకాంక్షిస్తున్నాను నీ శ్రేయస్సును
ఆకాంక్షిస్తున్నాను నీకు దీర్ఘాయుష్షును.
జమీందారీ విరంకుశత్వంపాలిటి
ధూమకేతూ!
జనావంద సంధాయకమైన
జమీన్‌రైతూ!
సహృదయులైన చదువరులపాలిటి
కల్పవల్లీ!
సింహపురీమతల్లి వ్యాత్మకంఠాభరణ
జాబిల్లీ!
వర్ధిల్లు వర్ధిల్లు!
రైతాంగానికి తోడునీడవై
మండలాని కండదండవై
రాజకీయాల రసవద్వ్యాఖ్యాతవై
కవికోకిలకు వట్టుకొమ్మవై
వర్ధిల్లు, వర్ధిల్లు!

—రసిక్

పెన్నాతరంగిణీ ప్రేమతరంగాల
కరములందేలెడు పురమదేది!
రమణీయ కవికలాలంకార కుసుమాల
కమియింపు రమ్యనందనమదేది!
సంగీత సాహిత్య సౌరభగరిమ
గుబాళించి పర్వెడు ప్రాంతమేది!

స్వర్ణోత్సవంలో కవి సమయాలు

ధైర్యశౌర్య పరాక్రమోద్ధరణమేది!
అట్టి సింహపురంబున బుట్టినట్టి
ఈ "జమీన్‌రైతు" పత్రికకీదినంబు
ఉల్లమలరగ జరిగె స్వర్ణోత్సవంబు!
భారత దాస్యశృంఖలములబావగ,
రైతుజనాలకుం జమీం
దారుల బాధమాప్పగ సుధారగుణాఢ్యుల
ధైర్యశౌర్య సం
దారుల వారపత్రికయె శస్త్రమునుగ
"జమీన్‌రైతు" నా
పేర దశాబ్దపంచకము విజ్ఞతబోరిరి
మార్గదర్శులై

రాళ రామయ్య దివ్యాత్మ తనియుచుండ
తండ్రి శ్రీరామమూర్తి ముద మందె ద
గోప విశతండ్రి దీవింప కోటిగతుల
ఒప్పరిని జమీన్‌రైతు స్వర్ణోత్సవాన.

బలమదిలేనివారల కపారబలంబుగాస్వ
శక్తివై
ఇలగల స్వార్థశక్తినెదిరించి హరించు
మహోజ్జ్వలాకరవై
బలిసిన దుష్టశక్తి విరుపంగల తీక్ష్ణ
చంద్రహాసవై
తెలుగు జమీను రైతుకు విజేతకు నేతకు
మా నమస్కృతుల్.

పత్రి పథదర్శకుండున
పత్రియుధమగు జనవర్గముపాలిట
పత్రిగ మారుత! జరుగుత!
పత్రోత్సవతతుల లెక్కవద్దపేలగా!

కె. జయరాం
సంపాదకుడు
"తొలకరి"

శివారెడ్డి పద్యాలు

జమీన్‌రైతు స్వర్ణోత్సవం
నిండెనేబది యేళ్ళు నెల్లూరు పట్నంలో
అవతరించినపుడు ఆ పత్రి మోపి
తెలుగు పాఠకులకు సేవకు నీకు స్వ
ర్ణోత్సవమ్ము యిది శుభోదయమ్ము!

రామానాయుడు త్యాగము,
ఆ మహనీయుని తనయుని ఆయన దీక్ష
సామర్థ్యానికి చిహ్నము
యీ మా జమీను రైతు యిది ప్రతిఫలమూ!

అనతిప్పారు ఆచార్యరంగన్న
ఎంతగానో యీ జమీను రైతు
పాత్రికాన్నిగూర్చి పాత్రస్థంల దిర్యాని
విందు కవికి, సెవితెవిన్న అంతె!

ఏను నేర్చుకోల యింగ్లీషు; చదివాను
వీధిబళ్ళో, పెద్ద బాధగుంది,
అబ్రహాము లెక్చరాంగ్లంలో నా బుర్ర
కెక్కలేగ, అదిగ వ్రక్కవార్ని!

కోవూరు పట్టాలు
వదుల, నూర్లు వేలు పట్టాలు దయచేసి
సత్కరించె పేదసాదనెల్ల
ఎక్సలెంటు మంత్రి ఎల జనార్ధనరెడ్డి
అందరీదికాయ్యు అన్నా తమ్ముడు!

ఆత్రిముందినారు హైకోర్టు పూర్వారు
చెరువులన్ని పెద్ద దొరువులన్ని
ఆత లెక్కవైంది ఆరిపేదవర్గలా
దాహమెక్కువైంది ధరణిలందు

శివారెడ్డి కామేశ్వరమ్మ
కన్నతల్లి వదిన కదతేరిపొయ్యింది
చిరికిచిరికి చివరి చేరుకుంది,
ఆంధ్ర మహిళలకును ఆదర్శమాయమ్మ
జీవితమ్ము పరమపావనము!

దుప్పూరు బలరాంరెడ్డి
మంచివారు పీరి మర్యాదగలవ్యక్తి
కల్సెడున్న శుద్ధ కాంగ్రెసోడు
మిదిఇక్లాను రైతు మితభాషి దుప్పూరు
కన్నుమూసె పూరు పన్నెమూసె!

శ్రీనివాసులు రెడ్డి
పవ్వరుంచెవాలు పదవుల్తొపల్లెను
కొద్దిదైన కొట్వ పెద్దదైన,
శ్రీనివాసులురెడ్డి! రాణించగలపీవు
అన్నిటిల్లొ, కాదు కొన్నిటిల్లొ!

ఈశ్వర రెడ్డి
డిప్యూటీ స్పీకరైతివి
ఆప్యాయత కవికి ఎంతొ ఆనందము, దే
దీప్యమునగా నీ పాలన
ప్రాస్యము తేహర్స
తెలుగు ప్రాంగణమునకున్!

మాస్వమిత్రమా!
మా హితైషి 'జమీన్‌రైతు'
మాటాడిన 'కుర్రం భీము'
బంగారం పండించే రైతుకు
బానిసగా బ్రతికే రైతు!
చదువుల తల్లికి
చదివెడు చెల్లికి
నెయ్యం నెరపెడు
నేర్పరి, కూర్పరి
దాడ విరాజరి
పేకొంది చదువరుల మ
జమీన్‌రైతు కుటుంబమున
ఆదరించే పరున పేరి
పత్రికాస్వేచ్ఛకు పునాదివి!
మానవతకు మచ్చుదెబ్బె
మనిషి నేతల రచ్చకీడ్చి
మర్యాదగ మందలించే
మాన్యమిత్రమ వర్ధిల్లుము!

—చిత్రకవి ఆత్రేయ

ఆశీస్సు
ముద్దుగా, నెల్లూరి ముచ్చటలచును,
పత్రికాముఖమున లెక్కనెవరు
ఎన్నికలందు నెన్నెన్నియో గేయముల్,
రహిమట్టగా నాడు వ్రాసెనెవరు
రైతు చుట్టము "జమీన్‌రైతు పత్రిక
ఇదియు, కల్యాణులందున ఘనుడెవండు
... బులన్ని విరూపించు యొక,
బహు విమర్శించిన వ్యక్తి యెవరు
ఆతడు వెంకటరామయ్య యనెడు
మరియు నాయుడుపని పేర్వొంచు నాడు
నాడు జగతి, అట్టినాయుడు పెట్ట మా జ
మీను రైతుపత్రిక వర్ధిల్లి ప్రబలగాత!

—పైడిపాటి మల్లనకవి

తొలకరి
పుష్పాంజలి
శ్రీదేవి సౌభ్యసంజీవని గజ్జెల
గంగరాజ్కుల వెలుగునెరల

ఆంధ్రప్రదేశ్‌లో ముమ్మరంగా దుర్భిక్ష నివారణకు సహాయ కార్యక్రమాలు అమలు


ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి


ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య

తీవ్ర దుర్భిక్షానికి గురైన వారిని ఆదుకునేందుకు పెద్ద ఎత్తున ఉపాధి ప్రాతిపదిక గల పథకాలు అమలు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 14 జిల్లలలోని 161 తాలూకాలలో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. దీని ఫలితంగా అనేకమంది తమ మామూలు జీవనాధారాలు కోల్పోయారు. త్రాగేందుకు నీరు, పశువులకు గ్రాసం తీవ్ర సమస్యలుగా తయారయ్యాయి.

- ఈ దుర్భిక్షానికి గురైన వారికి తక్షణ సహాయం అందజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృఢనిశ్చయంతో కృషి చేస్తోంది.
- ఉపాధి కల్పన పనులు, మంచినీటి సరఫరా పథకాలు, పశువుల మేత సరఫరాకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.
- మధ్యతరహా, చిన్నతరహా నీటి పారుదల పథకాలను త్వరితగతిని అమలు చేస్తున్నారు.
- శాశ్వత దుర్భిక్ష నివారణ చర్యలుగా దిగువ పేర్కొన్న భారీ నీటిపారుదల పనులు చేపట్టారు.
  1. అనంతపురం జిల్లాలో పెన్నా, అహోబిలం బేలన్సింగు రిజర్వాయరు.
  2. కడప జిల్లాలో చిత్రావతి (బేలన్సింగు రిజర్వాయరు) పులివెందుల కాల్వ.
  3. మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల నీటిపారుదల పథకం.
- నీటిని శుభ్రపరిచి నిలువచేసే జలాశయాల నిర్మాణం భూగర్భజలాల నిల్వలు మెరుగుపరిచే చిన్న నీటివనరుల పునరుద్ధరణ పథకాలు అమలు జరుగుతున్నాయి.
- జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన పథకం క్రింద దుర్భిక్ష పీడిత ప్రాంతాలకు 42,000 టన్నుల ఆహారధాన్యాలు కేటాయించారు.

మంచినీటి సరఫరా

- గొట్టపుబావులు బావులు త్రవ్వేందుకు, ఉన్న బావులను లోతుచేసేందుకు సుమారు 11,000 పనులను మంజూరు చేశారు అవసరమున్న ప్రాంతాలకు టాంకర్లద్వారా మంచినీటిని రవాణాచేసేందుకు ఏర్పాట్లు చేశారు.

పశుగ్రాసం

- రైతులకు 60 శాతం ఖరీదుకు పశుగ్రాసం సరఫరా చేస్తున్నారు. ○ ఇంతవరకు 22,000 టన్నుల పశుగ్రాసం సరఫరా చేశారు. ○ పశుగ్రాసం సరఫరాకోసం 31 ప్రత్యేక రైళ్ళు నడిచాయి. ○ ప్రకృతి వైపరీత్యమైన ఈ దుర్భిక్షంవల్ల ఏర్పడిన సమస్యలను ప్రజల క్రియాశీల సహకారంతో పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢనిశ్చయంతో కృషి చేస్తోంది

ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌరసంబంధశాఖ డైరెక్టరు Lr. No. 15436/Advt/C1/81 Date 22-4-1981

టెండరు ప్రకటన

నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేట తాలూకా, సూళ్ళూరుపేటలో వేంచేసియున్న శ్రీ చెంగాళమ్మ దేవస్థానమునకు కళ్యాణ మండపము రిపేర్లు మరియు రంగులు వేయుటకు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. ఎర్నెస్టుమని డిపాజిటు రూ 360 లు దేవస్థానం ఆఫీసులో చెల్లించి పొందిన రశీదును సదరు టెండరుకు జతపర్చి 12-6-81 తేది సాయంత్రం 4 గంటల లోగా చేరునట్లు పంపవలయును. టెండర్లు పోటీయిన టెండరుదార్ల సమక్షమున తే 13-6-81 ది ఉదయం 11 గంటలకు నెల్లూరుజిల్లా ఎండోమెంట్సు అసిస్టెంటు కమీషనరుగారి కార్యాలయమునందు తెరువబడును మిగిలిన వివరములు దేవస్థానము ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

పని విలువ రూ 13000 లు.

ఆర్. మల్యాలరావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
శ్రీ చెంగాళమ్మ దేవస్థానము,
సూళ్ళూరుపేట.

నెల్లూరు ప్రి. డి. ము. కోర్టులో
ఓ. ఎస్. నెం. 41/1981

మల్యూరు రాజగోపాలరెడ్డి — వాది.

తన్నీరు వెంకటసుబ్రహ్మణ్యం S/o రాఘవులుశెట్టి, పొదలకూరు రాపూరు తాలూకా — ప్రతివాది.

ప్రతివాదికి దావా నోటీసు:-

పైనెంబరువ వాది మీమీద దావా సొమ్ము వసూలు నిమిత్తం దావా దాఖలు చేసినందుకు, మీకు దావా నోటీసు నిమిత్తం (ఎస్. ఎస్. ద్వారా) తే 6-5-1981 దికి వాయిదా వేసినారు, గాన మీకు ఆక్షేపణలున్నయెడల సదరు రోజున పగలు 10 గంటలకు పైకోర్టు వారియెదుట హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకోవేది.

— టి. వి. సుబ్రహ్మణ్యం, అడ్వకేటు.

కృతజ్ఞత

గ్రామోద్యోగియులనవస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తూ యీ వ్యవస్థయొక్క యోగక్షేమములకు జమీన్‌రైతు పత్రికారాజముద్వారా ప్రాధాన్యతనిస్తూ మావ్యవస్థకు అండగాయుంటూ యున్న జమీన్‌రైతుపత్రికయొక్క స్వర్ణోత్సవ పండుగ శుభసమయమున నా హృదయపూర్వక కృతజ్ఞతలు అందచేస్తూ యీ సంతోష సమయమున జమీన్‌రైతు పత్రికారాజముకు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించవలసినదిగా భగవంతుని ప్రార్థించుచున్నాను.

- ఈదూరు శ్రీహరినాయుడు
కరణం

టెండరు నోటీసు

ఇందుకూరుపేట తాలూకా, కోడూరు పాడు గ్రామపంచాయతీకి వీధులలో ఏర్పాటుచేయుటకు క్రాంప్టన్ కంపెనీ 4 అడుగుల ట్యూబులైట్లు, ఫిట్టింగ్సు 20 నెంబర్లు సరఫరాచేయుటకు రూ 60 లు డిపాజిట్టుగా చెల్లించి పై కంపెనీవారి యొక్క అథరైజేషను టెండర్లుతో 12-5-1981 తేది మధ్యాహ్నం 3 గంటల లోపల పంచాయతీ విస్తరణాధికారి ఇందుకూరుపేట పంచాయతీసమితి ఆఫీసులో అందచేయవలయును. ఇతర వివరములు ఆఫీసు పనివేయువేళలలో తెలుసుకొనవచ్చును.

పి. సుబ్బారెడ్డి,
స్పెషల్ ఆఫీసరు
కోడూరుపాడు గ్రామపంచాయతి

సందేశాలు

[2వ పేజి కొరవ]

వారపత్రిక కాదు-వార్తాసంస్థ

జమీన్‌రైతు కేవలం ఒక వారపత్రిక కాదు; ఇదొక వార్తాసంస్థ. రైతుశ్రేయస్సు కోసం ఆదినుంచి జమీన్‌రైతు సల్పిన పోరాటం అంతింతకాదు. మరీ ముఖ్యంగా జమీందారీ రద్దువిషయం చెప్పుకోవాలి. స్వాతంత్ర్య సమరంలోకూడా ఈ పత్రిక పాత్ర చిన్నదికాదు ఎంతోమంది యువకవులను, రచయితలను పత్రిక ప్రోత్సహించింది. జిల్లాలోని ఏముఖ్య సంఘటన కూడా జమీన్‌రైతు సున్నిత హాస్యాన్ని, సునిశిత విమర్శను తప్పించుకొనిపోలేదు.

ఇదే మూసలో ఇకనుంచికూడా జమీన్‌రైతు సమాజాన్ని ప్రభావితం చేస్తున్న రాజకీయ, ఆర్థిక, సాంఘిక దుర్గతులను నిర్మొగమాటంగా వెలుగుకు తేవాలని, ప్రజాశ్రేయస్సుకు పునరంకితం కావాలని నేను ఆశిస్తున్నాను. ఇప్పుడు పత్రికకున్న సమర్థ నాయకత్వం అండతో, జమీన్‌రైతు ఇంకా వెలుగుతుందని. ప్రజలకు స్నేహితురాలిగా, దీక్షవరురాలిగా మను గడ సాగిస్తుందని నా నమ్మకం.

— జస్టిస్ ఆవుంచర్ల గంగాధరరావు.
హైకోర్టు జడ్జి.

హుందాగల పత్రిక

జమీందారీలనే పీడవుర గులను ఏరివేసే మహాదాశయంతో, మహోన్నత ఆదర్శంతో ప్రారంభించిన జమీన్‌రైతు తనంత్వంనెరవేర్చుకొని స్థాయి, హుందాగల, గౌరవప్రదమైన రాజకీయపత్రికగా నిలదొక్కుకోవడం ముదావహం. జమీన్‌రైతుకు ప్రజల విశ్వాసం దండిగావుంది. రాజకీయవిషయాల్లోకూడా అవిశ్వాసం కల్గించారి. వారపత్రికలు కోకొల్లలుగా వున్న నెల్లూరులో, వాటన్నింటికిజమీన్‌రైతుమార్గదర్శి. రాజకీయంగా, ఇతరత్రా తాత్కాలికంగా కొన్నిమార్పులు వచ్చినప్పటికీ జమీన్‌రైతు తనస్థాయిని, స్థానాన్ని నిలబెట్టుకోవాలని నా ఆకాంక్ష.

—రేబాల లక్ష్మీనరసారెడ్డి.

★

ఏ తెలుగు ఎద పులకించదు

(2వ పేజి కొరవ)

సంతోషం

'జమీన్‌రైతు' స్వర్ణోత్సవం జరుపుకొంటున్నదని తెలిసి సంతోషించాను. సభ దిగ్విజయంకావాలని ఆకాంక్షిస్తున్నాను.

—నాదెండ్ల భాస్కరరావు
వ్యవసాయశాఖ మంత్రి

నా మాతృసంస్థ

ఆదరంతో తమరందించిన ఆహ్వానం- నాలో ఎన్నో మధురస్మృతులను మేలుకొలిపింది. నాకు జర్నలిజంలో అక్షరాభ్యాసం 'జమీన్‌రైతు' పత్రికా కార్యాలయంలో నే జరిగింది. నన్నా ఉద్యోగంలో నియమించడానికి కారణభూతులైన శ్రీ రంగాగారు, నా శ్రేయోభిలాషులు.

నన్ను తీర్చిదిద్దిన ఆ మాతృసంస్థ స్వర్ణోత్సవాలనేకాదు- వజ్రోత్సవాలను, శతవార్షికోత్సవాలను జరుపుకొంటూ నావంటివారికి కల్పతరువుగా భాసించాలని మనసారా కోరుకుంటున్నాను.

—'కళాప్రపూర్ణ' రావూరి భరద్వాజ

కొత్తజ్వాల

"జమీన్‌రైతు" స్థాపక సంపాదకుడు శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడ్ని నేను స్వన్నిహితంగా ఎరుగుదును. 'జమీన్‌రైతు' ఒక కొత్త జ్వాలను రేపి, తెలుగు పత్రికారంగంలో యువతరానికి గొప్ప స్ఫూర్తినిచ్చింది. వార్తలందించడంలో అది ఎప్పుడూ తన ప్రత్యేకతను విడువకొంటూనేవుంది. దాని రచనలు ఎంత చైతన్యవంతమైనవో, అంత విషయపూర్ణమైనవి.

స్వర్ణోత్సవ సందర్భంలో రామానాయుడు స్మృతికి నా నివాళి.

— ఇంటూరి వెంకటేశ్వరరావు
సినీ జర్నలిస్టు

ప్రత్యేకత సంపాదించుకున్నది

"జమీన్‌రైతు" పత్రికనుచూసి నేను గర్వపడుతున్నాను. చిన్నతరహా పత్రికలకు అది ఆదర్శంగా నిల్చింది. అటు ప్రజాపీకానికి, ఇటు ప్రభుత్వానికి వారధిగా అందరి మన్ననలు పొందింది. మీ పత్రిక గురించి పలుచోట్ల ప్రశంసలే విన్నాను.

అంతంతమాత్రంగానే పాఠకులసంఖ్య వున్న తెలుగుదేశంలో ఒక పత్రిక ప్రతికి బట్టకట్టడమంటే సామాన్యమైన విషయం కాదు.

ఉన్నతాశయాలతో 'జమీన్‌రైతు' ఒక ప్రత్యేకతను సంపాదించుకున్న తీరు మీకూ, మీ వ్యవస్థాపకులకు, మీ అభిమానులకు నిజంగా ఒక గర్వకారణమే.

రామానాయుడుగారి జయంతి పురస్కరించుకొని ప్రసిద్ధులను సత్కరించేసంప్రదాయం కూడా ఎంతో ప్రశంసనీయంగా వున్నది.

—పి. వి. రత్నం
సంపాదకుడు, 'రత్నగర్భ'

పత్రికా ప్రపంచానికే పండుగ!

పత్రికను నడపడం అన్నది ప్రతిక్షణమూ ఒకయుగం అయిపోయిన యీ రోజుల్లో "జమీన్‌రైతు" స్వర్ణోత్సవం జరుపుకోవటం, ఒక్క "జమీన్‌రైతు"కే గాదు, యావత్ పత్రికా ప్రపంచానికే పండుగ, గర్వకారణం।

ముఖ్యంగా ఒక మహత్తర సంకల్పంతో, దేశభక్తితో స్థాపించబడి నెల్లూరు జిల్లా దైనందిన జీవితంతో పెనవేసుకుపోయిన "జమీన్‌రైతు" చరిత్ర సువర్ణాక్షరాలతో లిఖించదగినది. తెలుగు దేశానికి సంబంధించినంతవరకు, యిలాంటి మరో వుదాహరణలేదేమో।

ఇక మీరంటారా?- మిమ్మల్ని గురించి వ్రాసేంత పెద్దవాణ్ణికాను। అయినా, చంద్రునికి ఒక నూలుపోగులా, మీ కృషికి, మీ సవ్యసాచితకు చిందుమనస్సుతో నా సమస్సుమాంజలి ఘటిస్తూ, మరో స్వర్ణోత్సవం 'జమీన్‌రైతు' కు జరిగేవరకు భగవంతుడు మీకు ఆయురారోగ్యాలను యివ్వాలని నా చిన్న కోరిక।

—వాహిరాజా ప్రకాశం
చిత్రనిర్మాత

ఇంద్రధనస్సు మీరు

ఒక పత్రిక-అందునా స్థానిక పత్రిక- స్వర్ణోత్సవదశకు చేరడం గొప్పవిషయం. దానివెనుక ఎంతటి ప్రతిభ, కృషి, దీక్ష, పట్టుదల, ఆరాటం, ఆవేదన, అంకితం వుంటాయో ఎవరైనా ఊహించగలరు. ఇన్ని గుణాలను యిముడ్చుకొని ఏకవర్ణాన్ని పైకి చిమ్ముతున్న ఇంద్రధనస్సు మీరు. మీకివే నా శుభాకాంక్షలు.

—నాగభైరవ కోటేశ్వరరావు

★



12 తేది కావేరి థియేటర్‌లో జరిగిన శ్రీవారిముచ్చట్లు శతదినోత్సవ సంబరం. థియేటర్ అధినేత గూడూరు మధుకరరెడ్డినుంచి రెండుచేతులా షీల్డు మెమెంటో స్వీకరిస్తున్న అక్కినేని నాగేశ్వరరావు, మధ్యలో శివాజీగణేశన్.

త్యాగయ్య

(15 పేజి కొరవ)

శ్యామసుధ

నితం ఆయువున్న పదికీ పామరులకోరకు, ఈనాడు త్యాగరాజ కృతులు పాడే వద్ధతుల మార్చవలసిన అవసరం లేనప్పుడు, కేవలం వ్యాపారదృష్టితో మాత్రమే మార్పుచేయాలనిపిస్తున్నది. కాకపోతే ప్రజాగ్రహణశక్తిని తక్కువగా అంచనా కట్టారేమోననిపిస్తుంది.

దాదాపు మూడు శతాబ్దాలనుండి కర్ణాటక సంగీతం ఉచ్చదశలో వుందని చెప్పవచ్చును. పాశ్చాత్యులు సైతం మన సంగీతాన్ని శాస్త్రయుక్తంగా ఆదరిస్తున్న ఈ శతాబ్దంలో "త్యాగయ్య" చిత్రంలో చొప్పించిన సంగీతపు తీరు ఆశాజనకంగా లేదు, సినిమాయాజమాన్యానుకూలంగా ప్రయోగం చెయ్యబోయి విఫలమైనట్లున్నది. ప్రేక్షకులు బాపురమణ ఊహించినంత వెనుకబడిలేరు. కర్ణాటక సంగీతపు అసలైన రూపురేఖలు వదిలేసి క్రొత్త పోకడలతో తీసిన 'శంకరాభరణం' చిత్రాన్ని దృష్టిలో పెట్టుకుని, దాని నాధారంగా ప్రజాగ్రహణశక్తిని అంచనావేసి, 'త్యాగయ్య' తీశారా అనిపిస్తుంది. అంతేకాని శాస్త్రీయ సంగీతం త్యాగయ్యలో పరిపూర్ణత చెందిందని నిరూపించలేకపోయారు.

చిత్రంలో ఏ సంఘటనా పరిపూర్ణంగా లేదు. సంగీతపరంగానేకాక, నటీనటుల ఎంపికకూడా పాత్రోచితంగాలేదు. త్యాగయ్యపాత్రకు సోమయాజులు సరిపోలేదనిపిస్తున్నది. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం గొంతు సోమయాజులు కంఠం నుండి వెలువడినట్లుగాలేదు.

చిత్రంలో ఎక్కువక్కతులు చొప్పించవలసికాకపోయినప్పటికీ, ఈ వాగ్గేయకారుని బాల్యజీవితం గురించి, వారి తరువాతి తరంగురించి క్లుప్తంగా చిత్రప్రారంభసమయంలోగాని, చివరిభాగంలోకాని మాటలరూపంలో చెప్పివుంటే ప్రేక్షకులకుకానికి 'త్యాగయ్య' చరిత్ర పూర్తిగా అందించినట్లుండేది. త్యాగరాజ విరచితమైన చిట్టచివరి కృతి "శ్యామసుదరాంగ - సకల శక్తియు నీవేరా" (ధన్యాసి) చిత్రం చివర వినిపించి వుండవచ్చు.

త్యాగరాజస్వామి కుమార్తె ఒకే కుమారుడు కల్గటం, అతను సంతతి లేకుండా మరణించటం వల్ల త్యాగయ్య తరం అంతటితో అంతరించిపోయిందని పాఠకులు గమనించదగిన విషయం.

★

గ్రి గో రా

గడ్డంతో దిగులుగా బయలుదేరుతాడు త్యాగయ్య. అప్రయత్నంలో తీర్థయాత్రలు సాగిస్తున్నప్పుడు, బుర్రగడ్డము నున్నగా గొరిగించి ఏ చీకూచింతా లేనివానిగా చూపడమేమిటి? త్యాగయ్య భార్య కమల తన కుమార్తె సందేహాం నివారణకోసం, ఎక్కడో చెట్టుక్రింద కూర్చొని కీర్తనలు ఆలాపిస్తున్న త్యాగయ్య దగ్గరకు వెళ్ళటమేమిటి? త్యాగయ్యను ఆ విషయం యింటికిరాగానే అడగవచ్చుగా? పిదినవలడమేమిటి? చిత్రం చివరన త్యాగయ్య భార్య కమల చివరిక్షణంలో ముత్తయిదువులకు మూసవాయినం వంచడం చాలాసేపుచూపి విసుగెత్తించారు.దర్శకుడు. ప్రతి పదినిమిషాలకొక కీర్తన పారవశ్యత కలిగించటంకంటే పాట్రి్లాలు తీస్తుంది.

త్యాగయ్య పాత్రను మెప్పించాలని సోమయాజులు గట్టి ప్రయత్నమేచేశారు. కాని ఫలితం శూన్యం. ఇతని ముఖంలో పాత్రౌచిత్యం కనుపించలేదు భక్తి పారవశ్యత, తన్మయత్వం కీర్తనల ఆలాపనలో లోపించాయి. భావప్రకటనకంటే యితని వళ్ళు ప్రదర్శన కొట్టొచ్చినట్టు కనిపిస్తూవుంది.

బాలసుబ్రహ్మణ్యం లేత కంఠానికి, సోమయాజుల ముదురుతనానికి సమన్వయం కుదరలేదు. నేపథ్యం పాటకు సోమయాజుల పెదాల కదలికకు పొందిక పొసగలేదు.

స్థూలకాయాన్ని సన్నబరచుకొన్న కె ఆర్. విజయ త్యాగయ్య భార్యగా చక్కగా నటించింది. త్యాగయ్య అన్నగా రావుగోపాలరావు నటన అతని మామూలు ధోరణిలో సేవుంది.

ముళ్ళపూడి వెంకటరమణ రచన మళ్ళ కందెరాగే వుంది. ఒక్కమాటా చెప్పుకో తగ్గదిగాలేదు. ప్రతిమాటా చప్పగావుంది. బాబా ఆజ్మీ కెమెరా పనితనం అక్కడక్కడా బాగుంది.

చిత్రం మొదట్లో నాగయ్య చిత్రపటాన్నిచూపి తల ఓటమిని ఆగిరించినట్లు దాసోహం అనేశారావు!

నాగయ్య నటనాశక్తితో శాస్త్రీయ సంగీత పరిజ్ఞానంతో పోషించి అద్భుతంగా అమరంగా ప్రతి ప్రేక్షకుని హృదయంలో నిల్చిన త్యాగయ్య సోమయాజులతో బాపు దర్శకత్వంలో హత్యగావించబడ్డాడు.

మొత్తంమీద పదహారు ఏండ్లకు ముందునాడు నిర్మించిన త్యాగయ్య చిత్రం యీ చిత్రంలో ఎవ్వరికీ పేరుతెచ్చిపెట్టలేకపోయినా, కీర్తిశేషులైన నాగయ్య కీర్తిని మరొకసారి శిఖరాగ్రానికి చేర్చింది.

★

త్యాగయ్య జీవితచిత్రణ సమగ్రంగా లేదు- మంచి సన్నివేశాలను వదలి పిట్టకథలను ప్రవేశపెట్టారు! సంగీతం శాస్త్రీయంగా లేదు- 'శంకరాభరణం' మూసలో జనరంజకంగా తయారు చేయబోయి విఫలమయ్యారు!

త్యాగయ్యంలేనాగయ్యా-సోమయాజులలో భక్తి పారవశ్యతే కనబడలేదు! ఏ సన్నివేశమూ పతాక స్థాయిసందుకోలేదు- బాపు ప్రత్యేకత ఎక్కడాలేదు! కీర్తనలు పరవశింపచేయకపోగా ప్రాణాలు తీసేశాయి!

బాపు 'త్యాగయ్య'

డి. శ్యామసుధ

'త్యాగయ్య' చిత్రం వందితులకొరకు శిక్షకో, పామరులకొరకు శిక్షకో అర్థం కావిధంగా వుంది. త్యాగయ్య జీవిత చరిత్రలోని విశేషాలూ, అందరి ముఖ్యాంశాలు, ఈ చిత్రంలో చూపించిన తీరులోనే అనేక లోపాలున్నట్లనిపిస్తుంది.

త్యాగయ్య వైష్ణవులు, మహాభక్తుడు, సంగీతకళాకోవిదుడు. వీరి కృతులలో అనేకం వున్నాయి. అందులో కొన్ని కృతులయినా చిత్రంలో పూర్తిగా వినిపించి వుండే బాగుండేది. ఉదాహరణకు- శ్రీరాగంలో "ఎందరో మహానుభావులు"- ఈ కృతికి మహదేవన్ తీరని అన్యాయం చేశాడు. ఈ కృతిలో ప్రతిచరణం, సాహిత్యం అందించేముందు స్వరాలు వరుసగా వరుసగా పాడి, వారివారి సంగీతజ్ఞానాన్ని వెల్లడించుకొనేవారు. త్యాగయ్య భజనానంతరం వారి పాండిత్యాన్ని ప్రశంసించడమేకాక, ప్రోత్సహించేవారుకూడావట. పుడుప్రదేశాలనుండి అనేకులు శిష్యులుగావచ్చి. త్యాగయ్య యింట ఆతిథ్యం స్వీకరించి వెళ్ళడం వరిపాటిగా జరుగుతుండేది. అట్లాంటి సన్నివేశాన్ని వదలి, చిత్రంలో పిచ్చుక కథని ప్రవేశపెట్టడం హాస్యాస్పదంగావుంది.

ఇకపోతే, త్యాగయ్యగారి ముఖ్యశిష్యులు ముగ్గురిలో ఒకరిని మాత్రమే చూపించారు. 'గణపతి' అని ఏదువందే వేళని కనుగుణంగావుంది. 'జగదానంద కారక' (నాట) పాడినతీరు అసక్తిదాయకంగా వుంది.

త్యాగయ్య దినచర్యలో ఉంఛవృత్తి ఒక భాగం మాత్రమే! సాయంసమయాన శిష్యబృందంతో భజనచెయ్యడం ఆయన నిత్యకృత్యం. భజన పూర్వభాగంలో త్యాగరాజస్వామి, వారి శిష్యులు కలిసి పాడుతుండేవారు. భజన పూర్వభాగానంతరం ఆతిథులు వరుసగాపాడి, వారివారి సంగీతజ్ఞానాన్ని వెల్లడించుకొనేవారు. త్యాగయ్య భజనానంతరం వారి పాండిత్యాన్ని ప్రశంసించడమేకాక, ప్రోత్సహించేవారుకూడావట. పుడుప్రదేశాలనుండి అనేకులు శిష్యులుగావచ్చి. త్యాగయ్య యింట ఆతిథ్యం స్వీకరించి వెళ్ళడం వరిపాటిగా జరుగుతుండేది. అట్లాంటి సన్నివేశాన్ని వదలి, చిత్రంలో పిచ్చుక కథని ప్రవేశపెట్టడం హాస్యాస్పదంగావుంది.

ఇకపోతే, త్యాగయ్యగారి ముఖ్యశిష్యులు ముగ్గురిలో ఒకరిని మాత్రమే చూపించారు. 'గణపతి' అని ఏదువందే వేళని కనుగుణంగావుంది. 'జగదానంద కారక' (నాట) పాడినతీరు అసక్తిదాయకంగా వుంది.

త్యాగయ్య దినచర్యలో ఉంఛవృత్తి ఒక భాగం మాత్రమే! సాయంసమయాన శిష్యబృందంతో భజనచెయ్యడం ఆయన నిత్యకృత్యం. భజన పూర్వభాగంలో త్యాగరాజస్వామి, వారి శిష్యులు కలిసి పాడుతుండేవారు. భజన పూర్వభాగానంతరం ఆతిథులు వరుసగాపాడి, వారివారి సంగీతజ్ఞానాన్ని వెల్లడించుకొనేవారు. త్యాగయ్య భజనానంతరం వారి పాండిత్యాన్ని ప్రశంసించడమేకాక, ప్రోత్సహించేవారుకూడావట. పుడుప్రదేశాలనుండి అనేకులు శిష్యులుగావచ్చి. త్యాగయ్య యింట ఆతిథ్యం స్వీకరించి వెళ్ళడం వరిపాటిగా జరుగుతుండేది. అట్లాంటి సన్నివేశాన్ని వదలి, చిత్రంలో పిచ్చుక కథని ప్రవేశపెట్టడం హాస్యాస్పదంగావుంది.

ఇకపోతే, త్యాగయ్యగారి ముఖ్యశిష్యులు ముగ్గురిలో ఒకరిని మాత్రమే చూపించారు. 'గణపతి' అని ఏదువందే వేళని కనుగుణంగావుంది. 'జగదానంద కారక' (నాట) పాడినతీరు అసక్తిదాయకంగా వుంది.

త్యాగయ్య దినచర్యలో ఉంఛవృత్తి ఒక భాగం మాత్రమే! సాయంసమయాన శిష్యబృందంతో భజనచెయ్యడం ఆయన నిత్యకృత్యం. భజన పూర్వభాగంలో త్యాగరాజస్వామి, వారి శిష్యులు కలిసి పాడుతుండేవారు. భజన పూర్వభాగానంతరం ఆతిథులు వరుసగాపాడి, వారివారి సంగీతజ్ఞానాన్ని వెల్లడించుకొనేవారు. త్యాగయ్య భజనానంతరం వారి పాండిత్యాన్ని ప్రశంసించడమేకాక, ప్రోత్సహించేవారుకూడావట. పుడుప్రదేశాలనుండి అనేకులు శిష్యులుగావచ్చి. త్యాగయ్య యింట ఆతిథ్యం స్వీకరించి వెళ్ళడం వరిపాటిగా జరుగుతుండేది. అట్లాంటి సన్నివేశాన్ని వదలి, చిత్రంలో పిచ్చుక కథని ప్రవేశపెట్టడం హాస్యాస్పదంగావుంది.

ఇకపోతే, త్యాగయ్యగారి ముఖ్యశిష్యులు ముగ్గురిలో ఒకరిని మాత్రమే చూపించారు. 'గణపతి' అని ఏదువందే

దిక్కాం ఉంఛవృత్తి నమయావ ఆంపించే "ఎందరో మహానుభావులు" పాడి వినించి వట్లు తెడస్తూన్నది.

"నగుమోము" (ఆరేరి) అనే కృతి పల్లవి వదలి తిరిగి చరణం మాత్రం వినిపించడం వంగీతప్రియులను నిరాశపరిచి వట్లే! 'వనుపాలింప' (మోహన) సన్ని వేశాన్ని కనుగుణంగావుంది. 'జగదానంద కారక' (నాట) పాడినతీరు అసక్తిదాయకంగా వుంది.

త్యాగయ్య దినచర్యలో ఉంఛవృత్తి ఒక భాగం మాత్రమే! సాయంసమయాన శిష్యబృందంతో భజనచెయ్యడం ఆయన నిత్యకృత్యం. భజన పూర్వభాగంలో త్యాగరాజస్వామి, వారి శిష్యులు కలిసి పాడుతుండేవారు. భజన పూర్వభాగానంతరం ఆతిథులు వరుసగాపాడి, వారివారి సంగీతజ్ఞానాన్ని వెల్లడించుకొనేవారు. త్యాగయ్య భజనానంతరం వారి పాండిత్యాన్ని ప్రశంసించడమేకాక, ప్రోత్సహించేవారుకూడావట. పుడుప్రదేశాలనుండి అనేకులు శిష్యులుగావచ్చి. త్యాగయ్య యింట ఆతిథ్యం స్వీకరించి వెళ్ళడం వరిపాటిగా జరుగుతుండేది. అట్లాంటి సన్నివేశాన్ని వదలి, చిత్రంలో పిచ్చుక కథని ప్రవేశపెట్టడం హాస్యాస్పదంగావుంది.

ఇకపోతే, త్యాగయ్యగారి ముఖ్యశిష్యులు ముగ్గురిలో ఒకరిని మాత్రమే చూపించారు. 'గణపతి' అని ఏదువందే

శిష్యుని పేరు చిత్రంలో చెప్పలేదు. వారి అసలుపేరు వాలాజాపేట వెంకటస్వామి భాగవతార్. వారు దాదాపు మువ్వయి సంవత్సరాల త్యాగయ్యగారివద్ద శిష్యరికం చేస్తూ, వారితోగలిసి, వారి రచనలు వ్రాతపూర్వక గ్రంథాలుగా ఏర్పరచి, వారి బాణిలను (భాగధారాలను) శిష్యులకు నేర్పుతూ, త్యాగయ్య సిద్ధిపొందిన తర్వాత వారి గ్రంథాలను భద్రవరిచారు. వారికు మారుడు కృష్ణస్వామి భాగవతార్, త్యాగయ్యకు మరొక శిష్యుడేకాక, వారు సిద్ధిపొందేవరకూ వెంటనే వుండినవారు. కృష్ణస్వామి భాగవతార్ సంహాలనుసరించి ఎ. ఎం. చిన్నస్వామి మొదలియార్ 1893 లో త్యాగరాజకృతులను "Oriental Music in Europeon Notation" అనే పుస్తకంలో రచించారు. వీరి రచనావద్ధతుడు, రాగభావాలు త్యాగయ్య పాడిన సంగతుల ననుసరించి (ఒరిజినల్) వున్నాయి.

శాస్త్రీయ పద్ధతులను విడనాడకుండా ఆనాటినుండి, ఈనాటి ప్రముఖ సంగీత కళాకారులైన ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, బాలమురళీకృష్ణ తదితరులు అనుసరిస్తూనే వున్నారు. అటువంటి రాగాలను, వాటి సాహిత్య భావాలను సక్రమంగా అర్థం చేసుకునే శక్తి నేటి ప్రజలకు వుంది. పాశ్చాత్య కర్ణాటక సంగీతం చేత ప్రభా

—కొరవ 14 వ పేజీలో

మారు దశాబ్దాలక్రితం చిత్తూరు నాగయ్యచే త్యాగయ్యపాత్రని పోషింపబడి దిగ్విజయయాత్ర సాగించిన త్యాగయ్య చిత్రం కాలాపు గొప్పతనం యింకాపూ ప్రేక్షకుల హృదయాల్లో చెరగనిముద్రగా నిలిచిపోయింది. త్యాగయ్యగా నాగయ్య తనతోటికాదు ఏనాటికైనా సజీవుడే. భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మికతన్మయత్వంతో నాగయ్య మధురకంఠం ఆలపించిన 'ఏలా దయరాదు", "నన్ను విడిచి", "మేలుకోవయ్యా", "ఎందరో మహానుభావులు" - మొదలగు కీర్తనలు యీనాటికీ భక్తిపారవశ్యంతో ముంచి తేలుస్తున్నాయి.

నాగయ్యగారి త్యాగయ్యను మించిన యింకా ఏత్యాగయ్యనూ చూడబడదని, త్యాగయ్యగా నాగయ్యగారు వినిపించిన శాస్త్రీయ సంగీత మాధుర్యం యింకా ఏకంఠమూ వినిపించలేదు "నవనీత హృదయ"-వారు బాపు దర్శకత్వంలో త్యాగయ్య చిత్రం నిర్మించి రుణాపేక్ష చేశారు.

గిరిధర

ఈ చిత్రంలో బాపు ప్రత్యేకత ఎక్కడా కనుపించదు. ఇతరులకన్నా నైపుణ్యం యిందులో న్యూనత్వమైంది. చిత్రంలో ఏ సన్నివేశమూ నశాస్థాయిని అందుకోలేకపోయింది. పూజా విగ్రహాలు కనుపించనవ్వరు త్యాగయ్యలో అపేరవ బాలా వెలితిగా కనిపించింది. పూజా విగ్రహాన్ని వెతుక్కుంటూ ఎదిగవ

—కొరవ 12వ పేజీలో

YUSUFF DRESSES

యూసుఫ్ డ్రెస్సెస్

19, జలగం వెంగళరావు బిల్డింగ్స్,

ట్రంక్‌రోడ్ – నెల్లూరు.

ఫోన్ : 1886.

మావద్ద అన్నిరకములైన రెడీమేడ్ దుస్తులు, గౌన్లు, మాక్సీలు మిడీ ఫ్రాక్స్, ప్యాంట్‌లాన్, బాబా సూట్స్, లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు సరికొత్త రకములు, అధునాతన డిజైనులలో వివిధ వయస్సులలోని వారికి అందుబాటులో లభించును.

హోల్‌సేల్ ధరలకుకూడా మావద్ద లభించును.

కిడ్స్ లుంగీలు, ప్లైలేడీ బ్రాసియర్స్ నాయుడు హాలు బ్రాసరీలు, ఫ్లక్స్ బఫాయ్ బ్రాసరీలు మా ప్రత్యేకత.

దయచేసి ఒకసారి విచ్చేయ ప్రార్థన.

జాండీస్ (పసిరికలు), లివర్ మరియు స్ప్లీను వ్యాధులకు-

జమ్మివారి లివర్‌కూర్



శ్రీ విగువ వేర్కొనబడిన పట్టణములలో జమ్మివారి డాక్టరు ప్రతినెలా ప్రత్యేక శేదీలలో మకాంచేసి, పై వ్యాధులకు తగు సంహాలను, ఔషధములను యిచ్చెదరు. వారిని సంప్రదించి, వ్యాధి నివారణ పొందగలరు.

(1) నెల్లూరు 4 వ తేది — ఆదివారం పోలీసు ట్రంక్‌రోడ్డు హోటల్ విమల్ అనెక్స్, రవంపేట — వగడా 9 గం. నుండి 12 గం. వ.

(2) తిరువతి 5 వ తేది — వగడా 9 గం. నుండి 12 గం. వ. సా. 2 గం. నుండి 4 గం. వరకు

— హెడ్ ఆఫీసు —

జమ్మి ఫార్మస్యూటికల్స్

—మాన్యుఫాక్చరింగ్ డివిజను—

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

"జమ్మి బిల్డింగ్స్"

63, రాయపేట హైరోడ్, మదరాసు-600 004. ఫోన్ 8728.





"ఆర్మీరైతు" స్మారక సంపాదకుడు శ్రీ. శే. నెల్లూరు వెంకటరామారావయ్యగారు రూపవతాన్ని ఆవిష్కరించిన ఆచార్య రంగా పరిశీలించి రెవిన్యూమంత్రి ఆర్వపరెడ్డి, ఆధివర శాసనసభ్యులు శ్రీరామమూర్తి, సహాయసంపాదకులు గోపాలకృష్ణ

సందరానికి 'స్వర్ణోత్సవం' అనే చక్కని పేరు ఎందుకొచ్చిందో, ఎట్లావచ్చిందో, ఆందులోని ఆర్థవిత్యమేమిటో తెలియదు గానీ, "ఆర్మీరైతు" స్వర్ణోత్సవం మాత్రం నిజంగా "వసిదివందుగే"వసివించింది. ఈరకే 'వసిదివందుగ'ంపే సరిపోదు; కనులకు విందుజేసిన పేరిమిందగారు వేసుకనాలి; మనసుకు వసందైన కావి అలముకున్న వసిదివందుగనాలి.

ఈమాట మాదైతే తప్పక స్వాగతిమ్తు మనిపించుకుంటుంది. కానీ ఇది మామాట కాదు; మీమాటే- స్వర్ణోత్సవాహ్వానితుల వర్ణికంసావాక్యం: ''సాధారణంగా స్వర్ణోత్సవాలు రజతోత్సవాది వర్గాలలో అసు అంతులేని ఆడంబరమో, ఇటు అర్థం రంగా దిన్నతంగానేకాక విరాడంబరంగాను ఆలోచనా ప్రేరకంగాను ఆహ్లాదకరంగానూ కూడా జరిగింది" _ఇది మెరమెచ్చులో మోహమాటానికో అన్నమాటకాదు.

24 తేది_ సాతుంకాలం ఐదయింది. ముందుగా మంచి జల్లువది, నేల చల్లబది, వాతావరణం హాయి అయింది. అప్పటికే కళ్యాణకోళాహలతో వెంకటేశ్వర కళ్యాణ మంటపం కళకళలాడుతూంది. 'అటకు నిరుసంజెని రంగులవాకిళ్ల' అన్న కవి కోకిల వర్ణన గుర్తొచ్చింది. ఇరు పైపు అలంకరణలు చూస్తుంటే: ఒక పైపు 'రైతుసూర్యుని' తో, రైతు వనితలతో

—కొరవ 10వ పేజీకో



సదస్థలికి విచ్చేసిన గవర్నరు ఆదరహోంగారికి శ్రీరామమూర్తి స్వాగతం. వెనుక సహాయ సంపాదకులు దోసేంద్రప్రసాద్.



సమితి సిరి

శ్రీ కోడూరు శ్రీరంగారెడ్డి

కోవూరు పంచాయతీ సమితి సలహా సంఘ అధ్యక్షులుగా
నియమితులైన సందర్భంలో
వారికి
నా హార్దికాభివందనలు.

పి. కోదండరామయ్య
పురిణి

మురళీకృష్ణ పిలుపు

*

మే 6 తేది ఉదయం 7 గంటలకు

మురళీకృష్ణ ఏ. సి.

వెజిటేరియన్ మిల్స్, కాఫీ రెస్టారెంట్
మద్రాస్ బస్టాండ్ - నెల్లూరు

శుభ ప్రారంభం

★

మీరు రావాలి
మమ్ము ఆశీర్వదించాలి
మా ఆతిథ్యం స్వీకరించాలి!

★



''సుందర భవనంలో
శీతలమయం''

భవదీయుడు,
జి. గోపాలయ్య